


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

శుక్రవారం | 26 ఏప్రిల్ 2024 | విజయవాడ

సంపుటి 17 | సంచిక 181

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi




అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు, చైత్ర మాసం బహుళ విదియ ఉ.6.23 అనూరాధ రా.2.25 వర్జ్యం ఉ. 7.13 వరకు
రాహుకాలం ఉ 10.30 నుంచి 12.00 వరకు, దుర్ముహూర్తం మ.12.24 నుంచి 1.14 వరకు


జరుగు జగన్ జరుగు జగన్
ఖాళీ చెయ్యి కుర్చీ..జన రాజ్యం వస్తుంది జూన్ 4 నుంచి
Issued by Telugu Desam Party

## ఏపీలో ముగిసిన నామినేషన్ల
# స్వీకరణ ప్రక్రియ

● అన్ని పార్టీలలో కనిపించిన కోలాహలం ● పలు చోట్ల కూటమి వైసీపీ వర్గాల మధ్య కొట్లాటలు ● పరస్పర దూషణలకు దిగిన కార్యకర్తలు, నాయకులు ● దాదాపు అన్ని నియోజకవర్గాలలో ప్రధాన పార్టీల అభ్యర్థుల నామినేషన్‌లు వేసిన వైనం ● మరికొన్ని చోట్ల డమ్మీలు నామినేషన్ సెట్ల దాఖలు ● నామినేషన్ వేసిన ప్రముఖులలో ఏపీ సీఎం జగన్

అమరావతి: ఆంధ్రప్రదేశ్లో సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ముగిసింది. గురువారం మధ్యాహ్నం 3గంటలతో లోక్సభ, శాసనసభ నియోజకవర్గాల కు నామినేషన్ల గడువు ముగిసిందని అధికారులు ప్రకటించారు. ప్రధాన పార్టీలకు చెందిన కీలక నేతలతోపాటు డమ్మీ, ఇండిపెండెంట్ అభ్యర్థులు భారీగానే నామినేషన్లు వేశారు రాష్ట్రంలోని 25 లోక్సభ స్థానాలకు 731 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. 175 శాసనసభ నియోజకవర్గాలకు 4,210 మంది నామినేషన్లు వేశారు. శుక్రవారం నామినేషన్ల పరిశీలన జరగనుంది. ఈనెల 29 నామినేషన్ల ఉపసంహరణకు తుదిగడువు. కొన్ని చోట్ల చెదురు మదురు ఘటనలు మినహా నామినేషన్ల స్వీకరణ ప్రశాంతంగా జరిగిందని ఎన్నికల సంఘం అధికారులు తెలిపారు. మే 13న పోలింగ్ జరగనుంది. జూన్ 4న ఫలితాలు వెల్లడిస్తారు.

కాగా ఏపీ అసెంబ్లీ, లోక్సభ ఎన్నికలతోపాటు తెలంగాణలో 17 లోక్సభ స్థానాలకు, కంటోన్మెంట్ అసెంబ్లీ సెగ్మెంట్కు(ఉప) మే 13న ఎన్నికలు జరగనున్నాయి. జూన్ 4న ఫలితాలు వెల్లడికానున్నాయి. తెలంగాణలో 17 లోక్సభ స్థానాలకు 547 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. ఖమ్మం జిల్లాలో మొత్తం 29 నామినేషన్లు దాఖలయ్యాయి. ఇక ఏపీలో ఏపీలో 175 అసెంబ్లీ స్థానాలకు 4210 నామినేషన్లు దాఖలయ్యాయి. 25 లోక్సభ స్థానాలకు 731 నామినేషన్లు దాఖలు అయ్యాయి.



## బిఆర్ఎస్, కాంగ్రెస్‌వి
# బుజ్జగింపు రాజకీయాలు


6 లో

● ఓబీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తాం ● బిఆర్ఎస్, కాంగ్రెస్‌లు ఇచ్చిన ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేస్తాం ● ఎస్సీ-ఎస్టీ, ఓబీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తాం ● అవినీతిని కప్పిపుచ్చుకునేందుకు టీఆర్ఎస్‌తో కాంగ్రెస్ దోస్తీ చేసింది ● తెలంగాణను కాంగ్రెస్ పార్టీ తన ఏటీఎంగా మార్చుకుంది ● మజ్లిస్‌కు భయపడి టీఆర్ఎస్, కాంగ్రెస్‌లు తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పాటించడం లేదు ● కేంద్ర హెూం మంత్రి అమిత్ షా

## లాభాల్లో
# స్టాక్ మార్కెట్లు

● మధ్యాహ్నం తర్వాత కోలుకున్న సూచీలు ● 486 పాయింట్లు లాభపడ్డ సెన్సెక్స్ ● 168 పాయింట్లు పెరిగిన నిఫ్టీ


5 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## జగన్ అధికారంలోకి వస్తే
# మీ ఆస్తులను దోచేస్తాడు


2 లో

● అన్నమయ్య ప్రాజెక్టును ముంచిన వ్యక్తి పాపాల పెద్దిరెడ్డి ● డ్రామా కంపెనీ వైసీపీని మూసివేసి జగన్ రెడ్డి ఇంటికి పోవడం ఖాయం ● వైసీపీని చిత్తుచిత్తుగా ఓడించి గులకరాయి గాయానికి మీరే చికిత్స చేయాలి ● ఆత్మహత్య చేసుకున్న సుబ్బారావు కుమార్తెను చదివించి, ఉద్యోగం ఇస్తాం ● రాజంపేటలో మెడికల్ కాలేజీ కట్టిస్తాం ● గాలేరు-నగరి పూర్తి చేసి రాజంపేటకు కృష్ణా జలాలు తెస్తాం ● రాజంపేట ప్రజాగళం సభలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు

## రిజర్వేషన్లు ఎత్తివేసేందుకు
# బీజేపీ కుట్ర

● కాంగ్రెస్‌పై దుష్ప్రచారం చేసి ఎలాగైనా గెలవాలని బీజేపీ చూస్తోంది ● కార్పొరేట్ శక్తులకు మోడీ సర్కార్ లొంగి పనిచేస్తుంది ● మోడీ పాలనపై నిప్పులు చెరిగిన సీఎం రేవంత్ రెడ్డి ● పదేళ్ల ఎన్డీయే పాలనపై గాంధీభవన్‌లో చార్జ్ షీట్ విడుదల చేసిన కాంగ్రెస్


6 లో

## వీళ్లా వైఎస్సార్
# వారసులు?

● పులివెందులలో షర్మిల, సునీతలపై సీఎం జగన్ ఫైర్ ● టీడీపీ మాఫియాను ఎదురించింది పులివెందుల బిడ్డలే ● అవినాష్ ఏ తప్పూ చేయలేదు.. అది బలంగా నమ్మాను కాబట్టే సీటు ఇచ్చా ● మళ్లీ ఆశీర్వదించాలని పులివెందుల ప్రజల్ని కోరుతున్నా.. జగన్


2 లో

## అంతా ఇంతే!




ప్రాజెక్టు కట్టింది మనం కాదు ఇంజనీర్లు అని చెప్పేస్తే పోలా

## భాజపాకు ఓటు అడిగే
# నైతిక హక్కు లేదు


3 లో

● పదేళ్ల భాజపా పాలనలో తెలంగాణకు తీరని అన్యాయం ● మేం ఏనాడూ ఆలయాన్ని రాజకీయాలకు వాడుకోలేదు ● రెప్పపాటు కరెంటు పోకుండా చూసుకున్నా ● భారాస అధినేత కేసీఆర్ ఆరోపణలు

# నేడే రెండో దశ పోలింగ్

● బరిలో దిగిన హేమాహేమీలు ● 72 స్థానాలలో అదృష్టం పరిశీలించుకోబోతున్న ప్రముఖులు


6 లో

*లోక్సభ రెండో విడత ఎన్నికల పోలింగ్ ఏప్రిల్ 26న జరగనున్న వేళ.. ఈ విడతలో వివిధ పార్టీలకు చెందిన హేమాహేమీలు బరిలో దిగబోతున్నారు. రాహుల్ గాంధీ, శశి థరూర్, అరుణ్ గోవిల్లు వంటి అనేక మంది కాంగ్రెస్ నుంచి బరిలో ఉన్నారు. బీజేపీ నుంచి హేమమాలిని, ఓం బిర్లా, గజేంద్ర సింగ్ షెకావత్ హ్యాట్రిక్ పోటీలో ఉన్నారు. మార్చి 19న దేశంలోని 102 స్థానాలకు తొలి దశ ఎన్నికలు జరగ్గా.. 65.5 శాతం పోలింగ్ నమోదైంది. శుక్రవారం రెండో విడత లోక్సభ ఎన్నికల్లో కేరళలోని మొత్తం 20 స్థానాలకు, కర్ణాటకలోని14, రాజస్థాన్లో 13, మహారాష్ట్ర, ఉత్తర్రపదేశ్లలో 8 స్థానాల చొప్పున, మధ్యప్రదేశ్లో 7, అస్సాం, బీహార్లో 5, ఛత్తీస్గఢ్, పశ్చిమ బెంగాల్లలో 3, త్రిపుర, జమ్మూకశ్మీర్లలో ఒక్కో స్థానానికి పోలింగ్ జరగనుంది.*

## దేశంలో ఏపీ తప్ప రాజధాని లేని
# రాష్ట్రం ఉందా?


2 లో

● ప్రత్యేక హెూదా ఎక్కడికి పోయింది? ● పోలవరం పూర్తి అయ్యేది ఎన్నటికి? ● ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రాష్ట్రానికి ప్రత్యేక హోదా వస్తుందని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. పోలవరం పూర్తి, రాజధాని నిర్మాణం సహా అన్ని సమస్యలకూ కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పరిష్కారం లభిస్తుందని చెప్పారు. కులమతాలకు అతీతంగా అందరినీ అక్కునే చేర్చుకునే పార్టీ తమదన్నారు.



## అవినాశ్ రెడ్డి చిన్నపిల్లవాడా...?: సీఎం జగన్ వ్యాఖ్యలకు సునీత కౌంటర్

కడప సూర్య ప్రత్యేక ప్రతినిధి : తన చిన్నాన్న వివేకా అంశంపై సీఎం జగన్ ఇవాళ పులివెందుల సభలో వ్యాఖ్యానించడం తెలిసిందే. సీఎం జగన్ వ్యాఖ్యలపై వివేకా కుమార్తె డాక్టర్ సునీతారెడ్డి స్పందించారు. పులివెందుల నియోజకవర్గం ఒకప్పుడు కాంగ్రెస్ కు కంచుకోట అని, దాని వెనుక వైఎస్ రాజశేఖర్ రెడ్డి, వైఎస్ వివేకానందరెడ్డిల శ్రమ ఉందని సునీతారెడ్డి వివరించారు. పులివెందుల నియోజకవర్గంలో ప్రతి ఒక్కరికీ వివేకా అందుబాటులో ఉండేవారని, పగలు రాత్రి అనే తేడా లేకుండా నియోజకవర్గ ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేశారని సునీత వెల్లడించారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి, వివేకా మధ్య ఎంతో అనుబంధం ఉండేదని, వారిద్దరూ గొప్ప సమన్వయంతో పనిచేశారని వివరించారు. వివేకా పులివెందులలో సమితి ప్రెసిడెంట్ గా, లయన్స్ క్లబ్ గవర్నర్ గా, ఎమ్మెల్యేగా, ఎంపీగా, మంత్రిగా వివిధ స్థాయిల్లో పనిచేశారని సునీత తెలిపారు. వివేకానందరెడ్డి గారు ఒకప్పుడు రాజశేఖర్ రెడ్డి కోసం తన ఎమ్మెల్యే పదవిని త్యాగం చేశారు. ఆ తర్వాత జగన్ మోహన్ రెడ్డి కోసం ఎంపీ పదవిని కూడా త్యాగం చేశారు. ఇంత చేశాక కూడా మీకు వివేకా అంటే ఎందుకంత అసూయ, ద్వేషం? ఆయనను చంపేంత వరకు పరిస్థితులు ఎందుకు వచ్చాయన్నది అర్థం కావడంలేదు. అనునిత్యం పులివెందుల ప్రజల కోసం పాటుపడిన వ్యక్తి వివేకా... అందుకేనా ఆయనపై ఈర్ష్య...? ఇవాళ కూడా తన ప్రసంగంలో వివేకాపై నెగెటివ్ గానే మాట్లాడారు. ఆ రాత్రి చనిపోయేవరకు కూడా మీ కోసమే కృషి చేసిన వ్యక్తి గురించి మాట్లాడ్డానికి ఒక్క మంచి మాట కూడా గుర్తు రాలేదా మీకు? వివేకానందరెడ్డి బతికున్నప్పుడు కూడా ఆయన మనుషులను పక్కనబెట్టారు. వివేకా చనిపోయాక కూడా ఆయన మనుషులను పక్కనబెడుతున్నారు.

# జగన్ అధికారంలోకి వస్తే మీ ఆస్తులను దోచేస్తాడు



- అన్నమయ్య ప్రాజెక్టును ముంచిన వ్యక్తి పాపాల పెద్దిరెడ్డి ● డ్రామా కంపెనీ వైసీపీని మూసివేసి జగన్ రెడ్డి ఇంటికి పోవడం ఖాయం.
- వైసీపీని చిత్తుచిత్తుగా ఓడించి గులకరాయి గాయానికి మీరే చికిత్స చేయాలి ● ఆత్మహత్య చేసుకున్న సుబ్బారావు కుమార్తెను చదివించి, ఉద్యోగం ఇస్తాం ● రాజంపేటలో మెడికల్ కాలేజీ కట్టిస్తాం ● గాలేరు-నగరి పూర్తి చేసి రాజంపేటకు కృష్ణా జలాలు తెస్తాం
- కొట్టుకుపోయిన అన్నమయ్య ప్రాజెక్టు నిర్మించి బాధితులను ఆదుకుంటాం ● బీజేపీతో పొత్తుపై వైకాపా తప్పుడు ప్రచారం-ముస్లింలకు న్యాయం చేసింది..చేసేది మేమే ● రాజంపేట ప్రజాగళం సభలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు

రాజంపేట నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : రాజంపేట ప్రజల ఉత్సాహం చూస్తుంటే పోలింగ్ స్టేషన్లు దద్దరిల్లిపోయేలా ఉన్నాయి. రాష్ట్రంలో తిరుగుబాటు ప్రారంభమైంది. ఈ తిరుగుబాటులో జగన్ రెడ్డి కొట్టకుపోతాడు. మీ ఉత్సాహం చూస్తుంటే జగన్ రెడ్డిని ఇంటికి పంపడం ఖాయం. రాజకీయాల్లో నేను కిరణ్ కుమార్ రెడ్డిలు చాలా కాలం నుంచి ఉన్నాం. కిరణ్ కుమార్ రెడ్డి చాలా అనుభవజ్ఞుడు. బాలసుబ్రమణ్యం మీ అభిమాన నాయకుడు పాలకొండ రాయుడి కుమారుడు ఇద్దరిని మంచి మెజారిటీతో గెలిపించాలి. పాపాల పెద్దిరెడ్డి దోపిడీదారుడు. పవన కళ్యాణ్ గుండెల్లోంచి మాట్లా డాడు. ఈ అరాచక శక్తులను అధికార పీఠం నుంచి దించడానికి మీరందరూ సిద్దంగా ఉండాలి.

**జగన్ రెడ్డి అధికారంలోకి వస్తే మీ ఆస్తులను దోచేస్తాడు :** లక్ష్మీ ప్రసన్న అనే ఈ అమ్మాయి... ఒంటిమిట్టకు చెందిన చేనేత కార్మికుడు పాల సుబ్బారావు కుమార్తె. ఆయనకున్న పొలం అమ్మి అప్పులు కట్టి పిల్లలను బాగా చదివించాలనుకున్నాడు. వైకాపా నాయకులు సుబ్బారావు పొలాన్ని ఆక్రమించుకుని కబ్జా చేశారు. ఆన్ లైన్ లో సుబ్బారావు పేరు తొలగించి వారి పేర్లు ఎక్కించుకున్నారు. ఎమ్మార్వో దగ్గరి వెళ్లినా న్యాయం జరగలేదు. అందుకే ఒకే కుటుంబంలో తల్లి, తండ్రి, కుమార్తె ముగ్గురు ఆత్మహత్య చేసుకున్నారు. లక్ష్మీ ప్రసన్న హైదరాబాద్ లో ఉండటంతో ఆమె బ్రతికిపోయింది. జగన్ రెడ్డి దుర్మార్గాలకు అంతులేకుండా పోయింది.సుబ్బారావు కటుంబం ఆత్మహత్య చేసుకుందని తెలుసుకున్న వెంటనే తెలుగుదేశం పార్టీ రూ.5 లక్షలు ఆర్థిక సహాయం చేశాం. కుటుంబాన్ని ఓదార్చాం. లక్ష్మీ ప్రసన్నను ఆదుకుంటాం. ఆమెను చదివించి జీవితంలో స్థిరపడేలా తోడ్పాటు అందిస్తాం. పెద్దరెడ్డి పాపాలు సమాజాన్ని సర్వనాశం చేసే స్థాయికి చేరాయి. వైకాపాకు ఓటేస్తే...విధ్వంసమే. వైకాపా భూదందాలతో అన్యాయానికి గురైన కోవూరి లక్ష్మీ ఢిల్లీకి వెళ్లి ఇండియా గేటు వద్ద తన బొటన వ్రేలు కోసుకుంది. మీ జీవితాలు బాగుపడాలంటే మిథున్ రెడ్డిని చిత్తుచిత్తుగా ఓడించాలి.

**అన్నమయ్య ప్రాజెక్టు పూర్తి చేసి రైతులను ఆదుకుంటాం :** అన్నమయ్య డ్యాం కొట్టుకుపోతే జగన్ రెడ్డి న్యాయం చేశాడా? 40 మంది చనిపోయాయా లేదా? జగన్ రెడ్డి న్యాయం చేయకపోతే.. 40 మందికి ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్టు ద్వారా ఒక్కొక్కరికి లక్ష ఆర్థిక సహాయం చేశాం. జగన్ రెడ్డి కనీసం ఇల్లు కట్టించలేదు. అన్నమయ్య ప్రాజెక్టుకు దిక్కులేదు కానీ.. జగన్ రెడ్డి మూడు రాజధానులు కడుతానంటున్నాడు. కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో నేను ప్రతిపక్ష నాయకుడిగా పనిచేశాను. నేను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కిరణ్ కుమార్ రెడ్డి ప్రతిపక్ష నాయకుడిగా చేశారు. కానీ, మేం ఎన్నడూ జగన్ లాంటి దుర్మార్గమైన సి.ఎం ను చూడలేదు.అన్నమయ్య డ్యాం కోట్టుకుపోవడానికి కారకులైన అమర్నాథ్ రెడ్డి. పెద్దిరెడ్డిలను ఓడించాలి. ప్రత్యర్థులకు డిపాజిట్లు కూడా రాకూడదు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఇక్కడే విజయోత్సవ సభ పెడుతాం. పనవ్కళ్యాణ్ ను ఓడిస్తామని చెబుతున్నారు. మీ పౌరుషం లేదా. పవన్ కళ్యాణ్ ను ఓడిస్తామని కుట్రలు చేస్తున్న వారికి మీ సత్తా చూపించాలి. రైతుల కోసం అన్నమయ్య ప్రాజెక్టును పూర్తి చేస్తాం. బాధితులకు నష్టపరిహారం ఇస్తాం. పునరావాసం కల్పించి వారిని ఆదుకుంటాం. రైతును రాజును చేస్తాం. ప్రతీ రైతుకు అన్నదాత కింద ఏడాదికి రూ.20 వేలు ఇస్తాం.

**పాపాల పెద్దిరెడ్డి ద్వారా మద్యం డబ్బులు తాడేపల్లి ప్యాలెస్ చేరాయి :** తెలుగుదేశం పార్టీ హయాంలో క్వార్టర్ బాటిల్ రూ.60 రూపాయలు. నేడు అది కాస్తా రూ.200 అయ్యింది. పెరిగిన డబ్బులు ఎవరి జోబుల్లోకి వెళ్లాయి. పాపాల పెద్దిరెడ్డి ద్వారా ఆ డబ్బులు జగన్ రెడ్డి ప్యాలెస్ కు చేరాయి. రాష్ట్రంలో ధరలు, కరెంటు ఛార్జీలు, ఆర్టీసీ ఛార్జీలు విపరీతంగా పెరిగిపోయాయి. మా వద్ద అనుభవం ఉంది. చేయాలనే పట్టుదల ఉంది. రాష్ట్రం బాగుపడాలి. అందుకే అందరూ కలిశాం. పవన్ కళ్యాణ్ ఈ రాష్ట్ర బాగు కోసం ఆలోచించే వ్యక్తి. 2014 లో ఎన్నికల్లో పోటీ చేయకుండా ఎన్డీయేకు సహకరించిన వ్యక్తి పవన్ కళ్యాణ్. నేను జైల్లో ఉన్నప్పుడు పవన్ కళ్యాణ్ స్వచ్ఛందంగా వచ్చి ఒక మాట చెప్పారు. పొత్తులు వల్ల లాభాలు,నష్టాలు భేరీజు వేసుకోకుండా రాష్ట్రంలో ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా చేయాలని చెప్పాడు. కూటమి పొత్తుకు అదే నాంది. బీజేపి, టిడిపి, జనసేనలు కలిసింది మా కోసం కాదు. రాష్ట్రం కోసం. కిరణ్ కుమార్ రెడ్డి సి.ఎంగా ఉన్నప్పుడు ఏ ముస్లిం సోదరుడికైనా అన్యాయం జరిగిందా? టిడిపి హయాంలో మైనారిటీలకు అన్యాయం జరిగిందా? ముస్లింలలో అపోహలు సృష్టించి మిమ్మల్ని ఇబ్బందులకు గురిచేయాలని చూస్తున్న పార్టీ వైసీపీ.

**డ్రామా కంపెనీ వైసీపీని మూసివేసి జగన్ రెడ్డి ఇంటికి పోవడం ఖాయం :** జగన్ రెడ్డి హడావిడి జిల్లాల పునర్వ్యభజనతో మీకు అన్యాయం జరిగిందా.. లేదా? జరగడానికి పాపాల పెద్దిరెడ్డి కారణం కాదా? మీకు న్యాయం కావాలా లేదా? ఈ జిల్లావాసులు కిరణ్ కుమార్ రెడ్డి, బాలసుబ్రమణ్యం లను గెలిపించండి. మీకు నాయ్యం చేసే బాధ్యత మాది. ప్రజాభిప్రాయం ప్రకారం పాలన చేయాలి. అధికారం ఉంది కదాని ఇష్టానుసారం చేస్తే ఇలానే సమస్యలు వస్తాయి. ప్రజల నుంచి తిరుగుబాటు వస్తుంది. జగన్ రెడ్డిపై తిరుగుబాటు రాజంపేటలో చూస్తున్నా. రాయలసీమలో తిరుగుబాటు మొదలైంది. అన్ని సీట్లు మనమే గెలుస్తున్నాం. డ్రామా కంపెనీ వైసీపీని మూసివేసి జగన్ రెడ్డి ఇంటికి పోవడం ఖాయం.

**వైసీపీని చిత్తుచిత్తుగా ఓడించి గులకరాయి గాయానికి మీరే చికిత్స చేయాలి :** 2019 లో బాబాయిని గొడ్డలితో చంపి రాజకీయం చేశాడు జగన్ రెడ్డి. హు కిల్డ్ బాబాయి? బాబాయిని ఎవరు చంపారో మీకు తెలిస్తే చేతులెత్తండి. బాబాయిని ఎవరు చంపారో మీకు తెలుసు..కానీ, జగన్ రడ్డికి తెలియదంట. గత ఎన్నికల్లో కోడికత్తి డ్రామా వేశాడు. ఇప్పుడు గులకరాయి డ్రామా వేస్తున్నాడు. గులకరాయి గాయం రోజురోజుకు పెద్దదవుతోంది. రేపు రాబోయే ఎన్నికల్లో వైసీపీని చిత్తుచిత్తుగా ఓడించి ఆ గాయానికి చికిత్స మీరు చేయాలి.

**రాజంపేటలో మెడికల్ కాలేజీ కట్టిస్తాం :** రాజంపేట జిల్లా కేంద్రం అయితే మెడికల్ కాలేజీ వస్తుంది. ఇక్కడ ఇంజనీరింగ్ కాలేజీలు ఉన్నాయి. రాజంపేటను ఒక మంచి నగరంగా తీర్చిదిద్దే బాధ్యత మాది. అన్నమయ్య, పింఛా ప్రాజెక్టులను పూర్తిచేస్తాం. మాచుపల్లి బ్రిడ్జి పూర్తిచేస్తాం, ఓబిలి-టంగుటూరు హైలెవల్ బ్రిడ్జి ఏర్పాటు చేస్తాం. జర్రికోన ప్రాజెక్టు పూర్తి చేసి సుండుపల్లి మండలానికి త్రాగునీరు, సాగునీరు ఇస్తాం, గాలేరు-నగరి కాలువలు పూర్తిచేసి కృష్ణా జలాలను తీసుకొస్తాం. విభజన తర్వాత ఒంటిమిట్టను బ్రహ్మాండంగా అభివృద్ధి చేశాం. బ్రహ్మాండమైన రామాలయాన్ని కట్టాం.

**మహాశక్తితో మహిళలను ఆదుకుంటాం :** మేం సూపర్ సిక్స్ తో ముందుకొస్తున్నాం. ఆడబిడ్డలకు మహాశక్తితో ఆడబిడ్డ నిధి కింది నెలకు రూ.1500 ఇస్తాం. తల్లికి వందనం కింద ప్రతీ బిడ్డకు ఏడాదికి రూ.15 వేలు ఇస్తాం. ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమందికి ఇస్తాం. ఆర్టీసీ బస్సులో ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తాం. ధరలు పెరిగిపోయాయి. ప్రతీ ఇంటికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇచ్చి ఆదుకుంటాం. డ్వాక్రా సంఘాలకు రూ.10 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు ఇస్తాం.

**యువగళంతో యువతకు న్యాయం చేస్తాం :** యువతకు ఉద్యోగాలు వచ్చాయా? వస్తాయని నమ్మకం ఉందా? మేం వస్తానే మెగా డీఎస్సీ పైనే మొదటి సంతకం పెడుతాం. 20 లక్షల ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత మాది. ఏడాదికి 4 లక్షల ఉద్యోగాలు ఇస్తాం. ఉద్యోగం వచ్చే వరకు రూ.3 వేలు నిరుద్యోగ భృతి ఇస్తాం.

**జగన్ కట్టింది ఊళ్లు కాదు..గూళ్లు :** జగన్ కట్టింది ఊళ్లు కాదు..గూళ్లు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మూడు సెంట్లు స్థలం ఇచ్చి ఇళ్లు కట్టిస్తాం. నెలకు రూ.4 వేల ఫింఛన్ ఇస్తాం. జూలై నుంచే అమలు చేసి 4 నెలలు బకాయిలు ఇస్తాం. మొదటి తారీఖునే ఇంటివద్దకే తెచ్చిస్తాం. తెలుగుదేశం పై నిందలు వేయడానికి వృద్ధులను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ప్రజలకు మేలు జరిగేలా కూటమి సభ్యులు చర్చించుకుని మేం చేయగలిగిందంతా చేస్తాం. ఏపీ...బాయ్ బాయ్ జగన్ అన్నారు.

## ఏపీ డీజీపీని బదిలీ చేయండి



### ఎన్నికల సంఘానికి బీజేపీ ఫిర్యాదు

అమరావతి, సూర్య బ్యూరో ప్రతినిధి : ఏపీ డీజీపీ రాజేంద్రనాథడ్డిని బదిలీ చేయాలంటూ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి కార్యాలయంలో బీజేపీ నేతలు మరోమారు ఫిర్యాదు చేశారు. రాష్ట్రంలో కొందరు ఐఏఎస్, ఐపీఎస్లు పొలిటికల్ సర్వీసు అధికారులుగా మారిపోయారని బీజేపీ సీనియర్ నేత భానుప్రకాశ్రెడ్డి ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా రాజకీయ పార్టీల నేతలపై దాడులు జరుగుతున్నా, శాంతిభద్రతల్లో వైఫల్యం ఉన్నా డీజీపీ పట్టించుకోవటం లేదన్నారు. డీజీపీ రాజేంద్రనాథడ్డిని తప్పించాలని ఇప్పటికే రెండు సార్లు ఈసీకి ఫిర్యాదు చేశామన్నారు. పోస్టల్ బ్యాలెట్ల జారీలో ఎన్నికల అధికారులు నిబంధనలు పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్రంలో ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు, అత్యవసర సర్వీసుల్లో ఉన్న 10లక్షల మందికి పోస్టల్ ఓట్లు ఉన్నా కొందరు అధికారులు ఉద్దేశపూర్వకంగా ఈ సదుపాయాన్ని వినియోగించుకోనివ్వకుండా చేస్తున్నారని ఆరోపించారు. దీనిపై విచారణ చేపట్టి పోస్టల్ బ్యాలెట్ల నమోదుకు సమయం పెంచాలని విజ్ఞప్తి చేశారు.

# రాయలసీమలో వైసీపీని నేలకూల్చండి

- జగన్‌ను ఓటు ఆయుధంతో అధః పాతాళానికి తొక్కేయండి ● నిర్భయంగా ఓటేయండి.. మీ వెనుక నేనుంటాను
- పెద్దిరెడ్డి ఈ ప్రాంతాన్ని సామంతరాజులా రౌడీయిజంతో పాలిస్తున్నాడు ● సంపద అంతా పెద్దిరెడ్డి కుటుంబం దగ్గరే ఉంది
- పెద్దిరెడ్డి ప్రాంతంలోకి ఎవరూ వెళ్లినా, ప్రశ్నించినా ప్రాణాలు తీస్తున్నారు ● కూటమి ప్రభుత్వంలో శాంతి భద్రతలకు తగిన ప్రాధాన్యం
- కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ' ప్రసాద్ ' స్కీం ద్వారా ఆధ్యాత్మిక ప్రాంతాల అభివృద్ధి
- రాజంపేట ప్రజాగళం సభలో ప్రసంగించిన పవన్ కళ్యాణ్



రాజంపేట నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : రాయలసీమలోని ఓ ప్రాంతంలో ప్రజలంతా ఉపాధి కోసం బయట ప్రాంతాలకు, గల్ఫ్ దేశాలకు వలసలు వెళ్తుంటే, ఇక్కడి డబ్బంతా ముగ్గురు దగ్గరే ఉండి పోయింది. పెద్దిరెడ్డి రామచంద్రరెడ్డి, పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, పెద్దిరెడ్డి తమ్ముడు వద్దనే అది ఉండిపోయింది. వాళ్లు ఈ ప్రాంతాన్ని సామంతుల్లా పాలిస్తూ దోపిడీలకు, దౌర్జాన్యాలకు, రౌడీయిజానికి కేరాఫ్ చేశారు. వీళ్లను ఎవరూ ఏమీ అనకూడదు. కనీసం ఈ ప్రాంతంలోకి వచ్చినా దాడులు చేయిస్తార'ని జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అన్నారు. స్థానికంగా ఉండే డ్యాంలు కొట్టుకుపోతుంటే, పెద్దిరెడ్డి రామచంద్రరెడ్డి, మిథున్ రెడ్డిలు లిక్కర్ మాఫియా నడిపిస్తున్నారు. రౌడీయిజం పెంచి పోషిస్తున్నారు. సామాన్యులు వీళ్లను ప్రశ్నిస్తే కొట్టడాలు, చంపడాలు వరకు వెళ్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం రాజంపేటలో నిర్వహించిన ప్రజాగళం సభలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు , మాజీ ముఖ్యమంత్రి, రాజంపేట బీజేపీ ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి, రాజంపేట ఎమ్మెల్యే అభ్యర్థి ఎస్.బాల సుబ్రహ్మణ్యం తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ 2022 నవంబరులో స్థానికంగా పడిన భారీ వర్షాలకు అన్నమయ్య డ్యాం నిండిపోతోందని ముందుగానే తెలిసినా, పై నుంచి హెచ్చరికలు ఉన్నా డ్యాంలోని నీరు కిందకు వదల్లేదు. దీనికి ప్రధాన కారణం వైసీపీ నాయకుల ఇసుక దోపిడీ. ఇసుకను వాహనాల్లో ఎత్తిపోసుకోవడానికి డ్యాం నుంచి సకాలంలో గేట్లు తెరవలేదు. ఫలితంగా 39 మంది ప్రాణాలు పోయాయి. 9 గ్రామాలు నీటిలో మునిగిపోయాయి. 3 వేల మూగజీవాలు మృత్యువాత పడ్డాయి. వందలాది ఎకరాలు నాశనం అయ్యాయి. డ్యాం తెగిపడే విషయం అర్థమై డ్యాం లష్కర్ రామయ్య తాను చేయాల్సిన సాయం చేసి, అందరికీ ఫోన్లు చేసి చెప్పడంతో ఎన్నో ప్రాణాలను ఆయన కాపాడగలిగారు. అలాంటి గొప్ప పని చేసిన రామయ్య ని జనసేన పార్టీ తరపున తగిన సాయం చేసి, గౌరవించుకున్నాం. అయితే నాయకుల ఇసుక దోపిడీని మాత్రం మరిచిపోలేం. అంతమందిని పొట్టపెట్టుకున్న వీరి ఇసుక దాహానికి ఓటుతోనే బుద్ధి చెప్పాలి. పెద్దిరెడ్డి ఈ ప్రాంతాన్ని రౌడీయిజానికి అడ్డా చేశారు. పెద్దిరెడ్డి ఇక్కడ స్థానిక యువతకు ఉపాధిని దూరం చేశాడు. ఒక్క పరిశ్రమ తీసుకొచ్చింది లేదు. పైగా అమర్ రాజా లాంటి పరిశ్రమను వెళ్లగొట్టారు. ఈ ప్రాంతం ఆయన జాగీరులాగా వ్యవహరిస్తున్నారు. సభ పెట్టుకోవడానికి అంగళ్లు వచ్చిన చంద్రబాబు మీద దాడి చేయించి, తిరిగి 5 కేసులు పెట్టించాడు. పుంగనూరులో అడ్డగోలుగా మూడు పంచాయతీలను భయపెట్టి ఏకగ్రీవం చేసుకున్నారు. ఇసుక టిప్పర్ల మీద వీళ్ల పేరుంటే ఎవరూ ఆపడానికి లేదు. పులిచర్లలో ఓ సగటు మనిషి ప్రశ్నిస్తే అతడి రెండు చేతులు విరగ్గొట్టారు. మరో చోట దందా ఏంటని అడిగితే రెండు కాళ్ల నరికేశారు. ఏంటి వీళ్ల అరాచకం.. అసలు ఎందుకీ రౌడీయిజం. ఇలాంటి నాయకులను ఇంటికి పంపాలా లేదా..? మనం భయపడుతూ ఎంత కాలం బతకాలి..? వీళ్లకు ప్రజాస్వామ్య పద్ధతిలో బుద్ధిచెప్పే సమయం వచ్చేసింది. కూటమి ప్రభుత్వం వస్తేనే శాంతి భద్రతలు చాలా బలంగా ఉంటాయి. సగటు మనిషికి రక్షణ కల్పించే బాధ్యత తీసుకుంటాం. ఇక్కడి యువత కోపం, కసి మనల్ని ఎవడైతే బాధ పెడుతున్నాడో వాళ్లమీద చూపించాలి.

ఆయన ప్రాంతానికి అమూల్ రాదు.. శ్రీజ డెయిరీని నాశనం చేశారు రూ.10 వేల కోట్ల జీఎస్టీని ప్రభుత్వానికి ఎగ్గొట్టిన వ్యక్తి పెద్దిరెడ్డి.. అతడి గుంపు. ఈ ప్రాంతానికి పెద్దిరెడ్డి రామచంద్రరెడ్డి ఫ్యాక్షనిజం, రౌడీయిజం తీసుకొచ్చారు. ఈ రౌడీయిజం పోవాలి అంటే కూటమి రావాలి. ఇలాంటి వారికి తగిన బుద్ధి చెప్పాలి. ఎన్నో వేల మందికి ఉపాధి చూపించే హెరిటేజ్ ను తీసేస్తానని చెప్పిన జగన్ అమూల్ ను తీసుకొచ్చాడు. రాష్ట్రమంతా అమలయ్యే అమూల్ పాలు పెద్దరెడ్డి ఇలాకాలో కనిపించవు. తన శివశక్తి డెయిరీ కోసం అమూల్ ఉండదు. గతంలో ఈ ప్రాంతంలో మహిళలతో నడిచే శ్రీజ డెయిరీ 5 వేల లీటర్ల పాలు సేకరించేది. దాన్ని రాకుండా చేశారు. శ్రీజ డెయిరీను ఈ ప్రాంతంలో నాశనం చేశారు. వీళ్ల జోలికి ఎవరు వచ్చినా వాళ్లని నాశనం చేసే ఆలోచన వీళ్లది. ఎంతకాలం వీరి దాష్టికాలను భరిస్తాం. అసలు ఈ ముఖ్యమంత్రికి క్లాస్ వార్ గురించి మాట్లాడే నైతిక హక్కు లేదు.

ప్రసాద్ స్కీంలో ఈ ప్రాంత అభివృద్ధిప్రజలకు ఏ సమస్య వచ్చినా మీ గొంతునవుతా. అన్నమాచార్య, కన్నప్ప వంటి మహానుభావులు తిరిగిన నేల ఇది. పర్యాటకంగా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయవచ్చు. సోమశిల బ్యాక్ వాటర్ ను పర్యాటక ప్రాంతంగా, బౌద్ధరామాలు, సిద్ధవటం కోట, ఒంటిమిట్ట క్షేత్రం, నందలూరు సోమనాథ ఆలయం వంటి అన్ని ప్రాంతాలను ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దవచ్చు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రసాద్ స్కీం ద్వారా ఈ ప్రాంతాలను కలిపే అద్భుత ప్రాంతాలకు చేయవచ్చు. దీన్ని ఈ ప్రాంతానికి తీసుకు రావాలంటే కూటమి ప్రభుత్వం రావాలి. ప్రజల భవిష్యత్తు కోసం దశాబ్దంగా పోరాటం చేస్తున్నా. నాకు ఇదేమీ సులభంగా రాలేదు. కష్టపడ్డాను.రాయలసీమలో కూడా వైసీపీని నేలకొరిగేలా చేస్తాం. మీరు ఎవరికీ, దేనికి భయపడకండి. మీరు నిర్భయంగా ఓటేయండి. మీ ప్రాణానికి నా ప్రాణం అడ్డుపెట్టి కాపాడుకుంటా. జగన్ ను మీరు వేసే ఓటు ద్వారా అధ:పాతాళానికి తొక్కిపడేయండి. కూటమి ప్రభుత్వాన్ని నిండు మనసుతో ఆశీర్వదించండి. రాజంపేట ఎంపీగా కిరణ్ కుమార్ రెడ్డికి, ఎమ్మెల్యే అభ్యర్థిగా బాల సుబ్రమణ్యంకి ఓటు వేయండి అని కోరారు. ఈ సభలో జనసేన పార్టీ నాయకులు సుంకర శ్రీనివాస్, అతికారి దినేష్, శ్రీనివాస రాజు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో రూ.165.91 కోట్ల విలువకు పైబడి నగదు,లిక్కర్, డ్రగ్స్ స్వాధీనం

- గత 24 గంటల్లోనే రూ.8.65 కోట్ల విలువైన అక్రమ రవాణా ఆస్తులు స్వాధీనం ● అత్యధికంగా అనంతపూర్ పిసిలో, అత్యల్పంగా నర్సాపురం పిసిలో స్వాధీనం ● రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేశ్ కుమార్ మీనా




అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : ఎన్నికల షెడ్యూలు ప్రకటించినప్పటి నుండి నేటి వరకూ రాష్ట్రవ్యాప్తంగా రూ. 165.91 కోట్ల విలువకు పైబడి నగదు, లిక్కర్, డ్రగ్స్, ప్రెషస్ మెటల్స్, ఫ్రీ బీస్, ఇతర వస్తువులను స్వాధీనం చేసుకోవడం జరిగిందని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా తెలిపారు. రాష్ట్రంలో వచ్చేనెల 13 న జరుగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఓటర్లను ప్రలోభపర్చే నగదు, లిక్కర్, డ్రగ్స్, ప్రెషస్ మెటల్స్, ఇతర వస్తువుల అక్రమ రవాణాపై పటిష్టమైన నిఘాను ఉంచడం జరిగిందన్నారు. అంతర్ రాష్ట్ర చెక్ పోస్టులతో పాటు రాష్ట్రంలోని పలు చెక్ పోస్టుల ద్వారా, పోలీస్, ఎక్సైజ్, ఇన్కమ్ ట్యాక్సు, ఫారెస్టు, ఇడి, ఎన్సీబి, ఆర్పిఎఫ్, కస్టమ్స్ తదితర 20 ఎన్ఫోర్సుమెంట్ ఏజన్సీలకు పైబడి ఓటర్లను ప్రభావితం చేసే వస్తువుల అక్రమ రవాణాపై నిరంతరం నిఘా కాస్తున్నట్లు ఆయన తెలిపారు. ఫలితంగా ఎన్నికల షెడ్యూలు ప్రకటించినప్పటి నుండి నేటి వరకూ రాష్ట్రవ్యాప్తంగా రూ. 165.91 కోట్ల విలువకు పైబడి నగదు, లిక్కర్, డ్రగ్స్, ప్రెషస్ మెటల్స్, ఫ్రీ బీస్, ఇతర వస్తువులను స్వాదీనం చేసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. ఇందులో కేవలం గత 24 గంటల్లోనే రూ.8.65 కోట్ల విలువైన అక్రమ రవాణా ఆస్తులను స్వాదీనం చేసుకోవడం జరిగిందన్నారు. నేటి వరకూ స్వాదీనం చేసుకున్న మొత్తం రూ. 165.91 కోట్లలో అత్యధిక మొత్తం రూ.30.66 కోట్లు అనంతపూర్ పార్లమెంటరీ నియోజక వర్గంలోనూ అత్యల్పంగా రూ.1.15 కోట్లు నర్సాపురం పార్లమెంటరీ నియోజక వర్గంలోను స్వాదీనం చేసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. నేటి వరకూ స్వాదీనం చేసుకున్న మొత్తం సొమ్ములో రూ.36.89 కోట్లు నగదు, రూ.20.32 కోట్ల విలువైన 6,62,402.65 లీటర్ల లిక్కరు, రూ.2.78 కోట్ల విలువైన 52,28,218.94 గ్రాముల డ్రగ్స్, రూ.91.26 కోట్ల విలువైన 14,73,734.46 గ్రాముల ప్రెషస్ మెటల్, రూ.2.90 కోట్ల విలువైన 4,88,557 ఫ్రీ బీస్ (ఉచితాలు) మరియు రూ.11.74 కోట్ల విలువైన 11,27,451.07 ఇతర వస్తువులను స్వాదీనం చేసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు.

పార్లమెంటరీ నియోజక వర్గాల వారీగా స్వాదీనం చేసుకున్న ఆస్తుల విలువ అత్యధిక మొత్తం రూ.30.66 కోట్లు అనంతవురం పి.సి.లోను, అత్యల్పంగా రూ.1.15 కోట్ల విలువైన అక్రమ ఆస్తులను నర్సాపురం పి.సి.లోను స్వాదీనం చేసుకోవడం జరిగింది. పార్లమెంటరీ నియోజక వర్గాల వారీగా అత్యధికం నుండి అల్యల్పంగా స్వాదీనం చేసుకున్న పార్లమెంటరీ నియోజక వర్గాలు ఈ విధంగా ఉన్నాయి. అనంతవురంలో రూ.30.66 కోట్లు, తిరుపతి (ఎస్సీ) లో రూ.19.37 కోట్లు, కాకినాడలో రూ.18.18 కోట్లు, ఏలూరులో రూ.13.77 కోట్లు, విశాఖపట్నంలో రూ.12.50 కోట్లు, రాజంపేటలో రూ.6.96 కోట్లు, విజయవాడలో రూ.6.75 కోట్లు, నంద్యాలలో రూ.5.63 కోట్లు, కడపలో రూ.5.62 కోట్లు, నర్సరావుపేటలో రూ.4.61 కోట్లు, విజయనగరంలో రూ.4.18 కోట్లు, బాపట్ల (ఎస్సీ)లో రూ.3.99 కోట్లు, అనకాపల్లి లో రూ.3.72 కోట్లు, రాజమండ్రిలో రూ.3.62 కోట్లు, శ్రీకాకుళంలో రూ.3.61 కోట్లు, అరకు (ఎస్టీ)లో రూ.3.37 కోట్లు, నెల్లూరులో రూ.3.00 కోట్లు, మచిలీపట్నంలో రూ.2.87 కోట్లు, గుంటూరులో రూ.2.75 కోట్లు, కర్నూలులో రూ.2.45 కోట్లు, చిత్తూరు (ఎస్సీ)లో రూ.1.94 కోట్లు, ఒంగోలులో రూ.1.93 కోట్లు, హిందూపూర్ లో రూ.1.63 కోట్లు, అమలాపురం (ఎస్సీ) లో రూ.1.52 మరియు నర్సాపురం పి.సి.లో రూ.1.15 కోట్ల విలువైన అక్రమ ఆస్తులను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు.

## పులివెందుల ఎమ్మెల్యే అభ్యర్థిగా జగన్ నామినేషన్



కడప నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : పులివెందుల వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. ఈరోజు ఉదయం ఆర్వో కార్యాలయానికి చేరుకున్న జగన్.. రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను అందజేశారు. అంతకుముందు గన్నవరం నుంచి కడప విమానాశ్రయానికి చేరుకున్న జగన్కు ఎంపీ అవినాష్ రెడ్డి, స్థానిక వైసీపీ నేతలు స్వాగతం పలికారు. అక్కడి నుంచి పులివెందులకు చేరుకున్న సీఎం.. సీఎస్ఐ గ్రౌండ్లో సభకు హాజరయ్యారు. అక్కడ బహిరంగలో ప్రసంగం అనంతరం ఆర్వో ఆఫీసుకు బయలుదేరిన జగన్.. పులివెందుల అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. సీఎం నామినేషన్కు భారీగా ప్రజలు తరలివచ్చారు.

## దేశంలో ఏపీ తప్ప రాజధాని లేని రాష్ట్రం ఉందా?: షర్మిల



విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రాష్ట్రానికి ప్రత్యేక హోదా వస్తుందని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. పోలవరం పూర్తి, రాజధాని నిర్మాణం సహా అన్ని సమస్యలకూ కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పరిష్కారం లభిస్తుందని చెప్పారు. కులమతాలకు అతీతంగా అందరినీ అక్కునే చేర్చుకునే పార్టీ తమదన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా విజయవాడలోని కృష్ణలంక రాణిగారితోటలో నిర్వహించిన బహిరంగ సభలో ఆమె మాట్లాడారు. దేశంలో ఏపీ తప్ప రాజధాని లేని రాష్ట్రం ఉందా? అని ప్రశ్నించారు. వాషింగ్టన్ డీసీని మించిన రాజధానిని కడతానని చెప్పిన జగన్.. కట్టారా? అని నిలదీశారు. వైకాపా పాలనతో రాష్ట్రంలో అభివృద్ధి జరగలేదని.. పరిశ్రమలు రాలేదన్నారు. ఈ పరిస్థితులతో యువతకు ఉద్యోగాలు ఎలా వస్తాయని ప్రశ్నించారు. అభివృద్ధి విషయంలో ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా ఉందన్నారు. మాయమాటలతో కాకుండా మంచి చేసేవాళ్లకు ప్రజలు ఓట్లేయాలని షర్మిల పిలుపునిచ్చారు.

## ఏపీ కోసం సుజనా సైనికుడిలా పని చేశారు

- విజయవాడ పశ్చిమలో సుజనాకు రికార్డు మెజారిటీ ఖాయం
- సుజనాపై పీయూష్ గోయల్ ప్రశంసలు



విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : విజయవాడ పశ్చిమ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి సుజనా చౌదరి రికార్డు మెజారిటీతో గెలవడం ఖాయమని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ జోస్యం చెప్పారు. సుజనా చౌదరి తనకు మంచి మిత్రులని, తామిద్దరం 2010లో ఒకేసారి పార్లమెంట్ లో అడుగుపెట్టామని గుర్తు చేసుకున్నారు. మోదీ ప్రభుత్వంలో కేంద్ర మంత్రిగా ఏపీ ప్రజల కోసం సుజనా చౌదరి సైనికుడిలా పని చేశారని, ఏపీ భవిష్యత్తు కోసం నిరంతరం శ్రమించారని ప్రశంసించారు. సుజనా తెలివైన, సున్నితమైన నేత అని జాతీయ ప్రయోజనాలే కాకుండా ఏపీ కోసం నిరంతరం శ్రమించిన నేత అని కొనియాడారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో సుజనాకు రికార్డు స్థాయి మెజారిటీ ఖాయమని జోస్యం చెప్పారు. ఏపీలో ఎన్డీఏ కూటమి అధికారం చేపట్టబోతోందని, సుజనా ప్రజలకు మరింత సేవ చేస్తారని అన్నారు. కళ తప్పిన ఏపీకి చంద్రబాబు-పవన్-బీజేపీ నేతలు తిరిగి వెలుగులు తెస్తారని ధీమాగా చెప్పారు.

## బీజేపీలో చేరిన వైసీపీ నాయకులు



విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి: విజయవాడ పశ్చిమ నియోజకవర్గానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువత పెద్ద ఎత్తున భారతీయ జనతా పార్టీలో చేరటం ఎన్డీఏ కూటమికి నియోజకవర్గం లో మరింత ఉత్సాహం తీసుకొచ్చే విధంగా ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు పశ్చిమ నియోజకవర్గంలో ఇటీవల దళితులు మైనార్టీలు బలహీన వర్గాన్ని చెందిన వారితోపాటు కావు సామాజిక వర్గానికి చెందిన యువత పెద్ద ఎత్తున భాజపా నేతలు సుజనా చౌదరి, మర్రి శశిధర్ రెడ్డి సమక్షంలో చేరటం పట్ల పి. కోటేశ్వరరావు (నాని) తన సంతోషాన్ని వ్యక్తం చేశారు ప్రధాన నరేంద్ర మోడీ దేశం కోసం భారతీయ ధర్మం కోసం చేస్తున్న కృషి యువతకు ఎంతో స్ఫూర్తిదాయకమని స్వామి వివేకానంద ఆశయ సాధన కోసం తామంతా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పి కోటేశ్వరావు (నాని)తో పాటు యువత పెద్ద ఎత్తున భారతీయ జనతా పార్టీలో చేరడం పశ్చిమ నియోజకవర్గంలో ఎన్డీఏ కూటమి గెలిచేందుకు మరింత దోహదపడుతుందని ఈ ప్రాంత వాసులు పేర్కొంటున్నారు.

## సుజనా కోసం నరేంద్ర మోడీ

### విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో త్వరలో మోడీ రోడ్ షో



విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : విజయవాడ పశ్చిమ నియోజక వర్గంలో త్వరలో ప్రధాని నరేంద్ర మోడీ రోడ్ షో జరగనుంది. ఈ విషయాన్ని విజయవాడ పశ్చిమ బీజేపీ అభ్యర్థి సుజనా చౌదరి ప్రకటించారు. కేంద్ర మాజీ మంత్రి అరుణ్ సింగ్, సీనియర్ నేత మర్రి శశిధర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పోతిన వెంకటేశ్వరరావు బీజేపీలో చేరారు. వెంకటేశ్వరరావు తో పాటు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, నాయకులు బీజేపీలో చేరారు. పశ్చిమ నియోజక వర్గం లో ప్రధాని మోదీ రోడ్ షో ఖరారైందని సుజనా చౌదరి తెలిపారు. అరాచక పాలన పోయి మంచి పాలన రావాలని ప్రజలు కోరుకుంటున్నారని, ప్రధాని వద్దకు నియోజక వర్గ సమస్యలు తీసుకు వెళ్లి పరిష్కారం చేస్తానని సుజనా అన్నారు. ఏపీలో చంద్రబాబు సీఎం కావడం ఖాయమని, సుజనా చౌదరి భారీ మెజారిటీతో గెలుస్తారని ఇదంతా జరిగాక అందరినీ అయోధ్యకు తీసుకు వెళ్తానని అరుణ్ సింగ్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, సీనియర్ నేతలు పైలా సోమినాయుడు, భోగవల్లి శ్రీధర్, బాడిత శంకర్ తదితరులు పాల్గొన్నారు.

‘‘పుస్తకం హస్త భూషణం’ అని చిరిగిపోయిన చొక్కా తొడుక్కున్నా ఫర్వాలేదు కానీ, ఒక పుస్తకాన్ని కొనుక్కుని చదవమని పెద్దలు చెప్పిన మాటలు విజ్ఞాన పుస్తక భాండాగారాల్లో అందమ్కైన అక్షరాలు పొదివినంత నిజం. నేడు స్మార్ట్ ఫోన్లు చేతికొచ్చాక గ్రంధాలయాలకు ఆదరణలేక అనేకంగా మూతపడ్డాయి. తాళపత్ర గ్రంథాలు మొదలు ఏ ప్రాచీన విజ్ఞాన పుస్తకం చదివే ఆసక్తి,, ఆదరణ తగ్గింది. జ్ఞానం సంపాదించడం, దాని ద్వార విజ్ఞానాన్ని పొందడం, దాంతో విలువగా బ్రతికే పరిజ్ఞానాన్ని కలిగియుండడం మనిషికి నిత్యావసరం. ఈత రాని వ్యక్తి నీటిలో పడితే మునిగిపోతాడని తెలుసుకునేది మామూలు జ్ఞానం, కానీ ప్రజలకు ప్రాణాధారమ్కైన నీటిలోంచి బయటపడడం, నీటిపుట్టుక ఎలా? సముద్రాలు, జీవనదులు, వీటన్నిటి ఉనికి ఏమిటి? ఈ నీటిని వృధాకాకుండా కాపాడడమెలా? తెలుసుకునేది పరిజ్ఞానం. తినే పదార్థం నాలికకి రుచితగిలితే చాలనుకుంటే జ్ఞానం. అది తయారైన విధానం, కడుపులోకి వెళ్ళి మన శరీరానికి అందించే పోషకాల గురించి తెలుసుకునేది విజ్ఞానం. ఈ సృష్టిలో జీవరాశుల ఉనికి, ప్రకృతితో మనిషి సహచర్యం, ప్రకృతిని కాపాడుకోవలసిన ఆవశ్యకతగురించి ముందు తరాల తత్త్వవేత్తలు, శాస్త్రవేత్తలు, పండితులు వివిధ భాషల్లో గ్రంథస్థం

## పుస్తకంతో సమాజంలో విలువగా బ్రతకండి

చేసిన అనేక విషయాలు నిండిన ఈ పుస్తకాలు మన నిజమ్కైన జ్ఞాన సంపద. సాంప్రదాయ వృష్టికి జ్ఞానం, సంపద సృష్టికి లోకజ్ఞానం మూలకారణం, బాల్యం నుండి వెంటనున్న బంధాలన్నీ వెళ్ళిపోయినా ఒంటరిగా బ్రతకగలిగే ధ్కెర్యాన్ని కలిగించి ఒంటరితనాన్ని పారద్రోలే నిజమ్కైన నికార్సయిన నేస్తం పుస్తకం. పెద్దలు గురువులు, తల్లిదండ్రులు బోధించేది ఒక ఎత్కైతే, విజ్ఞానాన్ని నింపుకున్న పుస్తకాన్ని ఏ పేజీలో ఏముందో గుర్తుపెట్టుకునేంతగా చదివితే సరస్వతే మన నేస్తమవుతుంది. ఈ ప్రపంచంలో బిల్‌గేట్స్, అంబానీ మొదలు అనేకమంది ధనికులుగాని, ప్రముఖ తర్క, తత్త్వ పండితులుగాని, శాస్త్రవేత్తలుగానీ తమ విజయరహస్యం పుస్తకపఠనమనే విషయాన్ని బయటికే వెల్లడించారు. టెక్నాలజీ అభివృద్ధిచెందిన ఈ కాలంలో ఏ భాషన్కైనా సులభంగా మనకు తెలిసిన భాషలోకి అనువదించుకోవచ్చు. రామాయణ, భారత, భాగవతాలను చదివి వాటి సారాంశాన్ని గ్రహించిన ప్రతి మనిషి ఈ భూగోళంలో మరో చిన్న గ్రహం కలిగిన శక్తితో సమానం. ప్రపంచవ్యాప్తంగా అనేక మంది రచయితలు వివిధ భాషల్లో తమద్కెన శ్కెలిలో రచించిన ప్రాంతీయ జీవన విధానాలు, మాండలికాలు, వాటి అనుసరణలు, అనుకరణలు, విమర్శలు, విశదీకరణలు పఠించినప్పుడు బాధ్యతగా బ్రతకడంతోపాటు ద్కెవాన్ని, ప్రకృతిని, ప్రతి మనిషిని ప్రేమించడం అలవాటవుతుంది. ధనము సముపార్జనకోసం విజ్ఞానం, మనిషిగా బ్రతకడం కోసం లోకజ్ఞానం అవసరం. అయితే చరిత్ర వక్రీకరణలు, సాంప్రదాయల విధ్వంస రచనలతో అప్రమత్తంగా ఉండాలి. మంచి చెడు తెలుసుకోకుండా పుస్తకాల పురుగైతే మాత్రం ఆ రాతలు సరైనవి కాకపోతే మన తలరాతనే మార్చవచ్చు. అనేక మానసిక వత్తిడులను పోగొట్టి నిత్య ఆరోగ్యంతో ఉత్సాహాన్ని, ఉల్లాసాన్ని పెంపొందించే పుస్తక పఠనం జీవితంలో భాగమ్కె ఉండాలి. ప్రేమ-పగ, కష్టం-సుఖం, కలిమి-లేములు, ఉచ్చం- నీచం, మంచి-చెడు, పగ-ప్రతీకారం, దుష్ట శిక్షణ-శిష్ట రక్షణ, ఆరోగ్యం- అనారోగ్యం ఇలా ఎన్నో విషయాల మధ్య ఉన్న వ్యత్యాసాన్ని అలవోకగా గ్రహించాలంటే పుస్తక పఠనం తప్పనిసరి. చిన్న చిన్న కథలనుంచి పెద్ద విశిష్ట గ్రంథాల వరకు, పుట్టుక నుంచి మరణం వరకు మనిషి ప్రయాణం గురించి, దేశాలు, రాష్ట్రాలు, ప్రాంతాలు, భాషలు, సంస్కృతులు, సహజీవనాలు, భాషలు, భాషాభిమానాలు, ఆక్రమణలు, యుద్ధాలు వీటనిటి గురించిన థాబ్దాల చరిత్ర నేడు ల్కెవ్‌లో ఉన్నట్లుగా పుస్తకాల ద్వారా తెల్సుకోవచ్చు. మన జీవనశ్కెలిని మార్చుకోవచ్చు. ముఖ్యంగా పిల్లలకు పాఠ్య పుస్తకాలతోపాటు, జనరల్ నాలెడ్జి పెంపొందించే పుస్తకాలు చిన్నప్పటినుండే చదవటం అలవాటు చేస్తే ఈ సమాజంలో వారు మంచి మేధావులుగా, వక్తలుగా ఎదుగుతారు. వాహనం పరుగెత్తాలంటే ఇంధనం ఎంత అవసరమో మెదడు చురుకుగా ఉండాలంటే విజ్ఞానమనే ఇంధనం అంతే అవసరం. చదువుతున్న పుస్తకాలు మనల్ని గైడ్‌చేసే అంతరాత్మలుగా భావించాలి. పఠనమే ప్రపంచమ్కైతే ప్రపంచమే మనదౌతుంది. కథలుగా, వ్యాసాలుగా, పద్యాలుగా, పాటలుగా, కవితలుగా, అన్నీ కలగలిపిన సంకలనాల పుస్తకాలు ప్రపంచంలోని విజ్ఞానంతా మన గడపలోకి మోసుకొస్తుంటే బరువనుకోకుండా, బ్రతుకుదెరువనుకుంటే ఈ ప్రపంచ నడవడికను సరైన దారిలో పెట్టడానికి మరో శక్తేదో దిగిరానవసరం లేదు. ’’

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# సిద్ధాంతాలు బుట్టదాఖలు.. వ్యక్తి పూజకే ప్రాధాన్యత

- అజెండాలు పక్కకు పోయాయి
- జెండాలకు ప్రాధాన్యత పెరిగింది
- జగన్ VS చంద్రబాబు అన్నట్లుగా ఎన్నికలు
- రాష్ట్రంలో కొనసాగుతున్న వాలంటీర్ల వార్
- తొలి సంతకం ప్రకటనపై ఎవరి ఆశలు వారివి

టి.వి. రమణమూర్తి
9441567516

దేశంలో మరీ ముఖ్యంగా మన రాష్ట్రం (ఆంధ్రప్రదేశ్) లో రాజకీయ సిద్ధాంతాలను చూసి ఓటు వేయడం అన్నది పోయి దశాబ్దాల కాలం అయింది. సిద్ధాంతాలు బుట్ట దాఖలై, వ్యక్తి పూజకు ప్రాధాన్యత పెరిగింది. అజెండాలు పక్కకు పోయి జెండాలకు ప్రాధాన్యత పెరిగింది. ఆంధ్రప్రదేశ్ లో జగన్ వర్సెస్ చంద్రబాబు అన్నట్లుగా ఎన్నికల వార్ కొనసాగుతోంది. తెలుగు రాష్ట్రాల విభజన అనంతరం ఏపీ ప్రజలు చంద్రబాబు పాలన ఒక అయిదేళ్ళు చూశారు. జగన్ పాలన ఇంకో అయిదేళ్ళు చూశారు. ఈ ఇద్దరిలో ఎవరు మేలు చేశారు .. ఎవరి వల్ల ఎక్కువ ప్రయోజనం ఉంటుంది.. రాష్ట్రాన్ని ఎవరు ముందుకు తీసుకుని వెళ్లగలరు అనే దానిపైనే ఈసారి జనాలు తీర్పు ఇవ్వనున్నారనడంలో సందేహించాల్సిన అవసరం లేదు. కూటములు, పార్టీలు పక్కన పెడితే, చంద్రబాబునే ముఖ్యమంత్రిగా చూడాలని అనుకుంటే కూటమి అసెంబ్లీ అభ్యర్థి ఎవరు అనేది ఆలోచించకుండా ఓట్లు వేస్తారు. అదే జగన్ పాలన మరోమారు కావాలి అనుకుంటే ఏకపక్షంగా ఆ వైపునకు వెళ్ళి ఓట్ల రూపంలో జనాలు జై కొడతారు. ఇక ఇలా విశ్లేషించుకుంటే ఇద్దరికీ విజయావకాశాలు ఉన్నాయి. అదేసమయంలో ఇద్దరికీ ప్లస్ లు, మైనస్ లు కూడా ఉన్నాయి. ఏపీ ముఖ్యమంత్రిగా జగన్ సంక్షేమాన్ని అగ్రభాగాన నిలిపారు. చంద్రబాబు అభివృద్ధి విషయంలో ముందుంటా రనేది నిర్వివాదాంశం. ఒక రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ఈ రెండూ కావాలి. బ్యాలెన్స్ చేసుకుంటూ పోవాలి. కానీ అది జరగకపోవడం చర్చనీయాంశమైంది. ఈ నేపథ్యంలో రాష్ట్రానికి ఇపుడు ఏది అవసరం అనేది జనాలు ఆలోచిస్తున్నారు.. ఆ దిశగా ఓటు వేసేందుకు సంసిద్ధం అవుతున్నారనేది సుస్పష్టంగా కనిపిస్తోంది. వేరొకవైపు జగన్, చంద్రబాబు .. వచ్చేది తమ ప్రభుత్వమే అని బలమైన నమ్మకంతో ఉన్నారు. ఇద్దరిలోనూ వంద శాతం కాన్ఫిడెన్స్ కనిపిస్తోంది. అందుకే ఇద్దరూ ఎన్నికలు ఇక లాంఛనమే అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. వారిద్దరు ఎంతవరకు వెళ్లారు అంటే ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన వెంటనే తొలి సంతకం పెట్టడంపై ప్రకటనలు గుప్పిస్తున్నారు. జగన్ అయితే వాలంటీర్ల వ్యవస్థను మరోసారి పునరుద్ధరిస్తాను అంటూ హామీ ఇచ్చారు. తాను రెండవ సారి సీఎం గా ప్రమాణం చేశాక పెట్టే తొలి సంతకం వాలంటీర్ల వ్యవస్థ పునరుద్ధరణ మీదనే అంటూ బహిరంగంగా ప్రకటించారు. ఏపీలో ఇపుడు వాలంటీర్ల వార్ సాగుతోంది. వారిని మూడు నెలల పాటు విధుల నుంచి దూరం పెట్టారు. తరువాత ఏమి జరుగుతుందో అన్న కంగారు అయితే వారిలో ఉంది. ఐదు వేల రూపాయలు గౌరవ వేతనం ఇస్తున్నారు. అలా ఎంతో కొంత వేతనం అనుకుంటూ ఏకంగా రెండు లక్షల అరవై వేల మంది దాకా ఈ చిరు ఉద్యోగం మీద ఆధారపడి ఉన్నారు. వారి సేవలు వద్దు అని టీడీపీ ఈసీకి ఫిర్యాదు చేయించింది అన్న దాని మీద వాలంటీర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదే అదనుగా వారిని పూర్తిగా తమ వారిగా చేసుకునే ప్రయత్నం వైసీపీ చేస్తోంది. దాంతో జగన్ మేమంతా సిద్ధం సభలలో వాలంటీర్లకు భారీ హామీ ఇచ్చేశారు. ఇందులో కూడా జగన్ వ్యూహం ఉంది. వాలంటీర్ల వ్యవస్థ మీద లక్షలాది కుటుంబాలు ఆధారపడి ఉన్నాయి. పెన్షనర్లు ఏకంగా 68 లక్షల కుటుంబాలు రాష్ట్రంలో ఉన్నాయి. దాంతో వారిని కూడా ఈ హామీ ద్వారా తమ వైపునకు తిప్పుకునే భారీ వ్యూహం దీని వెనక ఉందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. మొత్తానికి జగన్ తొలి సంతకం వెనక బ్రహ్మాస్త్రమే దాగి ఉందనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. చంద్రబాబు విషయానికి వస్తే .. ఆయన కూడా ముఖ్యమంత్రి అయితే తన తొలి సంతకం మెగా డీఎస్సీ పైనేనని సుస్పష్టం చేశారు. మెగా డీఎస్సీ దిశగా ఆదేశాలు ఇస్తూ తొలి సంతకం తాను పెడతానని బహిరంగ సభల్లో ఊదరగొడుతున్నారు. ఏపీలో నిరుద్యోగులు లక్షలలో ఉన్నారు. అందులో ఉపాధ్యాయ పోస్టుల కోసం ఆశగా చూసే వారు ఎక్కువగా ఉన్నారు. వారి వెనుక వేలాది కుటుంబాలు ఆధారపడి ఉన్నాయి. వారిని అందరినీ ఒకే మాటతో ఆకట్టుకోవడానికి చంద్రబాబు మెగా డీఎస్సీ అస్త్రాన్ని బయట పెట్టారని విశ్లేషకులు భావిస్తున్నారు. మొత్తానికి జగన్ లేదా బాబు తమ తొలి సంతకాలు ఏంటో చెప్పేశారు. తమ ప్రయారిటీ ఏంటో వెల్లడించారు. ఇక ఆచీతూచీ నిర్ణయాన్ని తీసుకోవాల్సింది ఏపీ ప్రజలేననేది సుస్పష్టం అవుతోంది. మరి వారి తీర్పు ఎలా ఉంటుందో.. వారు ఏ రకమైన నిర్ణయం తీసుకుంటారో.. ఎవరిని ముఖ్యమంత్రిగా తెచ్చుకుంటారో .. కొద్దిరోజులు వేచి చూడాల్సిందే. ఆ ఉద్విగ్న సమయం కోసం ఉత్కంఠగా ఎదురు చూడాల్సిందే

# ఆగమవ్వకు! ఆంధ్రుడా ఆలోచించు

- విధ్వంసకారక పాలనకు చరమగీతం పాడాలి
- అభివృద్ధి పునాదుల మీద రాష్ట్రప్రగతి సాగాలి
- తడారిన గొంతుల దప్పిక తీర్చిన నాయకుడు రావాలి
- యువతకు భవిత చూపే ప్రభుతకే స్వాగతం పలకాలి
- భూమిని స్వచ్ఛందంగా రాజధాని కోసం ఇచ్చిన వారికి జేజేలందాలి
- జాతి పునర్ నిర్మాణంలో కచ్చితంగా అమరావతి పాత్ర కీలకం కావాలి



నీరుకొండ ప్రసాద్
9849625610

ఆంధ్రుడా ఆలోచించు మరోసారి ఆగమవ్వకు. జగన్‌రెడ్డి కపటత్వాన్ని, విధ్వంసాన్ని,అవినీతిని,అబద్దాలను అర్థం చేసుకో. ఒక్క చాన్స్ అనగానే , నమ్మి అధికారం అప్పగించినందుకు తాము కోల్పోయింది ఏమిటో ఆంధ్రులు తెలుసుకోవాలి. ఒక్క చాన్సు ను నమ్మి ఆంధ్రులు.ఆగమయ్యారు.అబద్దాలు నమ్మి తమ భవిష్యత్, బిడ్డల భవిష్యత్ చేజెతులా నాశనం చేసుకొన్నారు.చంద్రబాబు రాష్ట్రాభివృద్ధికి వేసిన పునాదులు అన్నీ కూల్చివేశారు, తమకోసం అవిశ్రాంతంగా రెక్కలు ముక్కలు చేసుకొనే గొప్ప నాయకుడిని వదులుకొని ఆగమయ్యారు. పట్టిసీమ నిర్మించి గోదావరి గతి మార్చి కృష్ణా లో కలిపి,ఎండిన భూములకు నీళ్ళు ఇచ్చి పంటలకు ఊపిరి పోసి. తడారిన గొంతుల దప్పిక తీర్చిన నాయుడుని వదులు కొని ఆంధ్రులు ఆగమయ్యారు.గ్రామాల్లో బురద రోడ్లు కనుమరుగు చేసి.25 వేల కిలోమీటర్లు సిమెంట్ రోడ్లు వేసిన నాయకుడిని వదులు కొని ఆంధ్రులు ఆగమయ్యారు. పిల్లలున్నా అనాధలైన వృద్దులు,వితంతువులకు పదిరెట్లు పింఛను పెంచి పెద్దకొడుకులా ఆదుకొన్న నాయకుడిని, మహిళా సంఘాలను ఏర్పాటు చేసి మహిళా శక్తిని గుర్తించి ముందుకు నడిపిన నాయకుడిని, అన్నాక్యా టీన్లను ఏర్పాటు చేసి అయిదు రూపాయలకే అన్నార్తుల ఆకలి తీర్చి,పండుగలకు కానుకలు ఇచ్చిన నాయుడుని వదులు కొని ఆంధ్రులు ఆగమయ్యారు. ఇల్లు లేని పేద బతుకులకు గొప్ప టిడ్కొ ఇళ్లు కట్టించిన నాయుకుడుని, పరిశ్రమలు తెచ్చి ఆరు లక్షల మంది యువతకు ఉద్యోగాలు కల్పించి,నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి కల్పించి యువతకు భవిత చూపె నాయుకుడుని వదులు కొని ఆంధ్రులు ఆగమయ్యారు.రూ 16 వేలకోట్ల రుణమాఫీ చేసి,విపత్తుల సమయంలో రైతులకు అండగా నిలిచిన నాయకుడిని వదులు కొని ఆంధ్రులు ఆగమయ్యారు. అవినీతి మరక ఎరుగని, అంధ్రాభ్యుదయం కోరి.అందరి కోసం ఒక్కడై అహర్నిశలూ చెమటోడ్చేనాయకుడిని వదులు కొని ఆంధ్రులు ఆగమయ్యారు. అద్భుత రాజధానిని నిర్మించి ఆంధ్రుల తలరాతలు మారుస్తానని హామిఇచ్చిన,ఆంధ్రుల వరం అయిన పోలవరం నిర్మించి నవ్యాంధ్ర లో నల్లరాయిని నల్లరెగడి గా మార్చేందుకు సిద్ధమయిన నాయుకుడుని వదులు కొని ఆంధ్రులు ఆగ మయ్యారు. బలహీనతలతొ ఎవ్వరికి తలదించని, కాళ్ళ మీద పడి ఎవ్వరికి మొక్కని నాయుడుని, ఆత్మ గౌరవం కోసం ఎదురొడ్డి నిలిచిన నాయుడుని, పని పిచ్చి తప్ప డబ్బు పిచ్చి లేని, అను నిత్యం రాష్ట్రం కోసం.ప్రజల కోసం తపించే నాయకుడిని వదులు కొని ఆంధ్రులు ఆగమయ్యారు.

ఆర్థికాభివృద్ధిలో కీలక పాత్ర పోషించాల్సిన రాజధాని అమరావతి, పోలవరం ప్రాజెక్టులకు జగన్‌రెడ్డి ఏ గతి పట్టించారో తెలుసుకొండి. రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణ అభివృద్ధి చెందడానికి హైదరాబాద్ మహానగరమే కారణం.హైదరాబాద్ నుంచి వచ్చే ఆదాయం లేకపోయి ఉంటే తెలంగాణలోని మిగతా ప్రాంతాల పరిస్థితి ఏమిటి? కావునా అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేయగలుగుతున్నారంటే అందుకు హైదరాబాద్ నుంచి వచ్చే ఆదాయమే ప్రధాన కారణం.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడి పదేళ్లు దాటినా కనీసం రాజధాని కూడా లేని పరిస్థితి ఏర్పడిందంటే అందుకు జగన్ రెడ్డే ప్రధాన కారణం. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా పైసా ఖర్చు లేకుండా రైతులు వేలాది ఎకరాల భూమిని స్వచ్ఛందంగా రాజధాని కోసం ఇచ్చారు. అంతటి మహత్తర అవకాశాన్ని కాలదన్నే దుష్ట తలంపులతో జగన్ అమరావతిని పాడుబెట్టారు. పేదలను ముందుపెట్టి రాజకీయాలు చేయడానికి అలవాటు పడిన జగన్మోహన్ రెడ్డి.నిద్ర లేచింది మొదలు పేదల జపం చేసే జగన్మోహన్ రెడ్డి ఆచరణలో చేస్తున్నది ఏమిటి? సంక్షేమ పథకాల పేరిట ఈ ఐదేళ్లలో మహా అయితే ఒక్కో కుటుంబానికి లక్షన్నర రూపాయలు పంచిపెట్టి ఉంటారు. అందుకోసం రూ 10 లక్షల కోట్ల అప్పులు చేశారు. ఈ సోకాల్డ్ సంక్షేమ పథకాలకు ప్రచారం పేరిట తన సొంత మీడియా సంస్థలకు ఈ ఐదేళ్లలో దాదాపు రూ 1000 కోట్ల రూపాయలు కట్టబెట్టారు. అంటే, రాష్ట్రాన్ని అప్పులపాల్జేసి కూడా పేదలకు ఇచ్చింది లక్షన్నర రూపాయల వంతున మాత్రమే. కానీ సొంతానికి తీసుకున్నది మాత్రం రూ 1000 కోట్ల రూపాయలు. ఇంత కంటే దగా ఉంటుందా?అందుకే మేలుకో ఆంధ్రుడా ఆలోచించు. జగన్ రెడ్డి దగాను ఆంధ్రులు అర్థం చేసుకోవాలి. సలహా దారుల పేరుతొ కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని తమ అనుయాయులకు దోచి పెడుతున్నారు. ఒక్క చాన్స్ అని అడిగితే, నమ్మి అధికారం అప్పగించినందుకు తాము కోల్పోయింది ఏమిటో ఆంధ్రులు తెలుసుకోవాలి. సకల పన్నులు,చార్జీలు పెంచి 10 రూపాయలు తమ చేతిలో పెట్టి తమనుంచి 100 రూపాయలు గుంజు కొంటున్నారని ప్రజలు తెలుసుకోవాలి. ఒక చేత్తో సంక్షేమ పథకాలను ఇస్తున్నామని చెబుతున్న ప్రభుత్వం మద్యం విక్రయాల ద్వారామరో చేత్తో తిరిగి వసూలు చేస్తున్నారు. రాష్ట్రానికి వస్తున్న మొత్తం ఆదాయం సుమారు రూ.74వేల కోట్లు కాగా, అందులో మద్యం విక్రయాల ద్వారా రూ.25 వేల కోట్లు వ స్తోంది. .ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తం చేసి రాష్ట్ర అప్పులు రూ 13 లక్షల కోట్లకు పైగా చేర్చి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారు.రాష్ట్రంలో ప్రతి మనిషి తలపై రూ.2 లక్షల పైగా అప్పు లు తెచ్చారు.అప్పులు రాష్ట్ర జీడీపీతో సమానంగా ఉండటం ఆందోళన కలిగిస్తుంది.సాగునీటి ప్రాజెక్టులను నిర్వీర్యం చేసారు. రాష్ట్ర బడ్జెట్‌లో 2.5 శాతం మాత్రమే ప్రాజెక్టులకు ఖర్చు చేశారు. అక్షరాస్యతలో ఏపీ 30వ స్థానంలో ఉంది.2022 లెక్కల ప్రకారం మహిళలపై అకృత్యాల విషయంలో రాష్ట్రంలో 25వేల కేసులు నమోదవడం ఆందోళన కలిగిస్తుంది.రాష్ట్ర వ్యాప్తంగా జగన్ రెడ్డి ముఠా అధికారాన్ని అడ్డం పెట్టుకొని భూములు, ప్రజలకు చెందాల్సిన ఖనిజ సంపదని స్వాహా చేస్తున్నారు.

అట్లాగే జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి రావడానికి విశేషంగా కృషి చేసిన ప్రశాంత్ కిశోర్ కూడా ఆంధ్రప్రదేశ్‌లో పరిస్థితులను చూసి ఆవేదన చెందడం చూసాము. 2019 ఎన్నికలలో చంద్రబాబు ఓడిపోవాల్సింది కాదు. కానీ నేను నా వ్యూహంతో ఎన్నికల వాతావరణాన్ని జగన్‌కు అనుకూలంగా మలిచాను అన్నారు. ప్రభుత్వ వ్యతిరేక ప్రచారాన్ని విస్తృతంగా చేయడంతోపాటు చంద్రబాబు సామాజికవర్గంపై ఇతర వర్గాలలో ద్వేష భావాన్ని వ్యాపింపజేసి చంద్రబాబు ఓటమికి కారణం అయ్యానని స్వయంగా తాను చేసిన పనికి పశ్చాత్తాపం చెందారు. జగన్మోహన్‌రెడ్డి పాలన ఇంత రోతగా,దరిద్రంగా ఉంటుందని అనుకోలేదని, నేను చంద్రబాబుకే కాదు,ఆంధ్రప్రదేశ్‌కు,ప్రజలకు కూడా అన్యాయం చేశానని ఆయన ఆవేదన చెందారు. గతంలో పనిచేసిన వారిపై అవినీతిపరుడు, మూరు డు, మొండివాడు, అసమర్థుడు వంటి విమర్శలు ఉండేవి గానీ, ఇప్పుడు జగన్మోహన్‌రెడ్డి కి తుగ్లక్ అనే బిరుదును మాత్రం ఎవరూ సొంతం చేసుకోలేదు. మహ్మద్ బిన్ తుగ్లక్ మళ్లీ పుట్టాడని తుగ్లక్ గా జగన్ రెడ్డిని అభివర్ణించారు. ఆధునిక భారతంలో జగన్మోహన్‌రెడ్డి ప్రజలిచ్చిన అధికారంతో ఆప్రజల జీవితాలను నాశనం చేశారని, పేద ప్రజలకు మేళ్లు చేస్తున్నామని చెబుతూ రాష్ట్రాన్ని కోలుకోకుండా అధోగతి పాలు చేశారు అన్నారు.కావునా పూర్వకాలం రాక్షసులు ఘోర తపస్సు చేసి ఎవరు పొందలేని అపూర్వ వరాలు పొందారు.ఉదాహరణకి హిరణ్య కసివుడు బ్రమ్మ దేవుడిని ప్రసన్న చేసుకోవడం కోసం ఏండ్ల తరబడి తపస్సు చేసి ఎన్నో వరాలు పొందారు.బ్రమ్మ దేవుడు బుద్ధి మంతుడవై ఇతరులకు హాని తలపెట్టకు అని హెచ్చరించారు.కానీ వర గర్వ%శీ%తో హిరణ్య కసివుడు దేవతలను,మానవులను ఎన్నో ఇబ్బందులకు గురి చెయ్యడంతో అతణ్ణి అణచి వెయ్యడానికి మహా విష్ణువే నరసింహావతారం ఎత్తవలసి వచ్చిందని భాగవతం చెబుతుంది.ఆ విధంగానే జగన్మోహన్ రెడ్డి కూడా కాలికి బలపం కట్టుకొని వేల కిలోమీటర్లు పాదయాత్ర చేసి, ప్రజలకు అబద్దాలు చెప్పి,ఒక్క చాన్సు ఇవ్వండి,తూర్పున ఉదయించే సూర్యుడి ని పడమర ఉదయింప చేస్తానని వేడుకొని వందల కొద్దీ హామీలు ఇచ్చి151 సీట్లతో అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి అధికార గర్వంతో విధ్వంస పాలన మొదలు పెట్టారు.ప్రజలు ఇచ్చిన అధికారంతో జగన్ రెడ్డిలో అహంకారం హద్దులు దాటింది.అయిదేళ్లుగా ప్రజలకు నరకం చూపించాడు.రాష్ట్రాన్ని రావణ కాష్టం చేశాడు.ప్రతిపక్షాల పై ,మీడియా పై,ప్రజల పై అక్రమకేసులు పెట్టడం,చీకటి జీవో లు తెచ్చి నిర్బంధించడం,అణచి వెయ్యడం వంటి క్రూరమైన చర్యలతో అయిదేళ్లుగా రాష్ట్రంలో రాక్షస పాలన చేశారు.కావునా గర్వాంధులైన రావణ,శిశుపాలాదులకు ఎం జరిగిందో ధన, అధికార గర్వంతో,లెక్కలేని తనంతో తాను చేసిందే నీతి, తాను చేసేదే న్యాయం అంటూ ప్రజలను వేదించిన జగన్ రెడ్డి కి ఆంధ్రులు కూడా గుణపాఠం చెప్పాలి. సమాజ ద్రోహులు ఎప్పటికి ఆదర్శ ప్రాయులు కాలేరు. మంచిపని చేసి చరిత్రలో శాశ్వత కీర్తిని పొందాల్సిన జగన్మోహన్ రెడ్డి రాక్షస పాలన సాగించిన జగన్ రెడ్డిని రాజకీయంగా కనుమరుగు చెయ్యాలి. మరో సారి అదే పద్దతిలో అబద్దాలు,అడ్డదారుల్లో అందలం ఎక్కడానికి అర్రులు చాస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ ను అధోగతి పాలు చేసి కూడా తాను మాత్రమే జనోద్ధారకుడిని అని ,జనం కోసమే పుట్టినట్లుగా ప్రచారం చేసుకొంటూ ప్రజల కళు కప్పిమరోసారి అధికారంలోకి రావాలని చూస్తున్న జగన్ రెడ్డి పట్ల ఆంధ్రులు అప్రమత్తంగా ఉండాలి. కావునా దూరదృష్టి లేని అసమర్థ పాలకుల వల్ల ఎంత అనర్థమో ఆంధ్రప్రదేశ్‌లో విధ్వంస,అసమమర్ధ పాలనలో అదే జరిగింది. కాబట్టి ఆంధ్రుడా ఆలోచించు మరో సారి మోసపోయి ఆగమవ్వకు.

# రాజకీయపార్టీల వెంట తిరిగే ఉద్యోగుల్ని ఇంటికి పంపాల్సిందే

ప్రభుత్వఉద్యోగి రాజకీయ కార్యకలాపాలలో పాలు పంచుకున్నట్లు నిర్ధారణ జరిగితేరాష్ట్ర ప్రభుత్వం సదరు ఉద్యోగినివిధులనుండి బహిష్కరిస్తుంది, కారణం ప్రభుత్వం ద్వారా జీతం తీసుకోవడమ ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజా ప్రతి నిధులైన గ్రామ సర్పంచ్ మొదలుకొని, పార్లమెంట్ మెంబర్ వరకు వారు కూడా ప్రతి నెల జీతబత్యాలు అందుకుంటున్నారు. ప్రజా ప్రతినిధులు ఎన్నికల ప్రచారంలోప్రత్యక్షంగా పాల్గొనడం వల్ల వారి పదవి ప్రభావం ప్రజలపై పడే అవకాశం ఉంటుంది, తదుపరి వారు చెప్పిన అభ్యర్థికి ఓటు వేయని ప్రజలపై ప్రజా ప్రతినిధులు కక్షపూరితంగా వ్యవహరించే అవకాశం లేకపోలేదు.. ప్రభుత్వం ద్వారా అమలయ్యే పథకాలు అర్హులకు చేరకుండా, వారి అనుచరులకు, బంధువులకుపెద్ద పీట వేసే అవకాశం కూడా ఉంటుంది పదవి కాలం లో ప్రజాప్రతినిధులు రాజకీయ కార్య కలాపాలలో పాల్గొనకుండా చట్టం తేవాల్సిన అత్యవసరం ఎంతైనా ఉంది. ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు ఇరువురు, ప్రజా సంక్షేమం అభివృద్ధి కోసం పాటుపడాల్సిన బాధ్యతాహితమైన పదవులలో ఉన్నారు కాబట్టి ప్రభుత్వ ఉద్యోగికి వర్తించిన చట్టమే ప్రజా ప్రతినిధులకు కూడా వర్తిస్తే, బంధుప్రీతి, అవినీతి, దోపిడి,పీడన వివక్ష కు ప్రజలు గురయ్యే అవకాశం ఉండక పోగా సమ సమాజ నిర్మాణం, సత్వర అభివృద్ధికి, మార్గము సుగుమమవుతుంది మరో ముఖ్యమైన విషయం ఏంటంటే ప్రజల చేత ఎన్నుకోబడ్డ ప్రజాప్రతినిధులు ప్రజల ప్రక్షాన నిలబడి ప్రజా గళం వినిపించాల్సింది పోయి .తమ స్వార్ధ స్వప్రయోజనాలను కాపాడుకోవడంకోసం పార్టీ పి రాయింపులకు తెరలేపుతున్నారు.ఇంకో విచిత్రం ఏంటంటే విపక్ష పార్టీద్వారా ఎన్నికైన ప్రజాప్రతినిధి, భూకబ్జాలు చేసినా,ప్రజా సంపద ను దోచుకున్నా అధికార పార్టీ కండువా కప్పుకుంటేబహుశా పునీతులవుతారేమో, మెజార్టీ ప్రజలు ఎన్నికల సమయంలో ప్రజా వ్యతిరేక పాలకులను ఓడించి మార్పు కోరి మరో పార్టీకి అధికారం కట్టబె డితే గత ప్రభుత్వంలో మంత్రి పదవులు వెలగబెట్టిన ప్రజా ప్రతినిధులు అధికార పార్టీలో చేరి కొత్త ప్రభుత్వంలో మంత్రులుగా ఆసీనులై పాలించడం ద్వారా ప్రజల బతుకుల్లో మార్పు సంగతి దేవుడెరుగు మళ్ళీ నియంతల పాలలోనే ప్రజలు పాలి తులుగా ఉండాల్సిన పరిస్థిత పార్టీ ఫిరాయింపులను అరికట్టాలంటేపార్టీకి రాయింపుల చట్టం ద్వారా పార్టీ మారిన ప్రజా ప్రతినిధి, శాసనసభ్యుడుగాని లేదా పార్లమెంటు సభ్యుడు గాని తన పదవిని కోల్పోయేలా, ఎన్నికల సమయంలో రెండో స్థానంలో ఉన్న వ్యక్తిని ప్రజా ప్రతినిధిగా ప్రకటించేలా శాసనసభాపతి ( స్పీకర్) తక్షణమే చర్యలు తీసుకుంటే బాగుంటుంది. పార్టీ ఫిరాయింపుల చట్టం లేదా అంటే ఉంది 52వ రాజ్యాంగ సవరణ ద్వారాపార్టీ ఫిరాయింపుల నిషేధచట్టం బిల్లు ను ప్రధాని రాజీవ్ గాంధీ ఆయంలో 1985లో పార్లమెంటులో ఆమోదించారు..

పార్లమెంటు సభ్యుడు గాని, లేదా శాసనసభ్యుడుగాని, ఒక పార్టీ ద్వారా ఎన్నికై, మరో పార్టీలో చేరితే విపక్ష పార్టీ నేత సభాపతికి ఫిర్యాదు చేస్తే తక్షణమే విచారణ జరిపి చర్యలు తీసుకొని సదరు ప్రజా ప్రతినిధిని పదవిలోంచి తొలగించాలి, స్వతంత్రంగా వ్యవహరించాల్సిన సభాపతి,(అధికార పార్టీకి చెందిన ప్రజాప్రతినిదే సభాపతిగా ఎన్నుకోవడం వల్ల) సకాలంలో చర్యలు తీసుకోకపోవడం వల్ల పార్టీ ఫిరాయింపుల నిషేధ చట్టం ఉన్నా సకాలంలో అమలు కావడం లేదు.2003లో 91 వ రాజ్యాంగ సవరణ కూడా పార్టీకి పి రాయింపులకు సంబంధించినదే, విపక్ష పార్టీలోని మెజార్టీ ప్రజాప్రతినిధులు పార్టీ ఫిరాయింపు చేసినప్పుడు ఈ చట్టం వర్తించదు.ప్రతిపక్ష నేత హోదాలో పార్టీ మారిన వారిని రాళ్లతో కొట్టాలని పిలుపునిచ్చిన రేవంత్ రెడ్డి . ముఖ్యమంత్రి హోదాలో పార్టీ ఫిరాయింపులకు రెడ్ కార్పోరేట్ పరుస్తున్నారు ఇప్పుడు ఆయనను దేనితో కొట్టాలో ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నారు రాష్ట్ర ప్రజలు.

బూర్గుపల్లి కృష్ణ యాదవ్, 9866170384



# నామినేషన్ వేసిన బండి సంజయ్

## హాజరైన గుజరాత్ ముఖ్యమంత్రి

తెలంగాణ బ్యూరోప్రతినిధిః కరీంనగర్ లోక్ సభ నియోజకవర్గానికి బీజేపీ అభ్యర్థిగా బండి సంజయ్ నామినేషన్ దాఖలు చేశారు. రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పాల్గొన్నారు. నామినేషన్ వేసిన తర్వాత కరీంనగర్ లో బండి సంజయ్ భారీ ర్యాలీ నిర్వహించారు.
ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ... కరీంనగర్ లో తాను లోకల్ అని, బీఆర్ఎస్ అభ్యర్థి నాన్ లోకల్ అని, కాంగ్రెస్ అభ్యర్థి ఎవరో కూడా గుర్తు పట్టని పరిస్థితి ఉందని అన్నారు. తనను ఓడించేందుకు ఆ రెండు పార్టీలు ఒక్కటయ్యాయని చెప్పారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో రూ. 12 వేల కోట్లతో పలు అభివృద్ధి పనులు చేశామని... నియోజకవర్గ ప్రజల మద్దతు తనకే ఉందని అన్నారు.
కిషన్ రెడ్డి మాట్లాడుతూ... దేశం మొత్తం ప్రధాని మోదీ వైపు చూస్తోందని చెప్పారు. మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో దూసుకుపోతోందని అన్నారు. మరోసారి బీజేపీకి ఓటు వేసి, గెలిపించాలని కోరారు.

# రిజర్వేషన్లు ఎత్తివేసేందుకు బీజేపీ కుట్ర

**● కాంగ్రెస్‌పై దుష్ప్రచారం చేసి ఎలాగైనా గెలవాలని బీజేపీ చూస్తోంది ● కార్పొరేట్ శక్తులకు మోడీ సర్కార్ లొంగి పనిచేస్తుంది ● మోడీ పాలనపై నిప్పులు చెరిగిన సీఎం రేవంత్ రెడ్డి ● పదేళ్ల ఎన్డీయే పాలనపై గాంధీభవన్‌లో చార్జ్ షీట్ విడుదల చేసిన కాంగ్రెస్ ● హాజరైన ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్ చార్జ్ దీపాదాస్ మున్షీ, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్**

తెలంగాణ బ్యూరోప్రతినిధిః దేశంలో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్ల రద్దుకు భారతీయ జనతా పార్టీ (బీజేపీ) కుట్ర చేస్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్ పై దుష్ప్రచారం చేసి ఎలాగైనా గెలవాలని బీజేపీ చూస్తోందని అన్నారు. కేంద్రంలోని నరేంద్రమోదీ నేతృత్వంలోని ఎన్డీయే పాలనపై గురువారం గాంధీభవన్ లో చార్జ్ షీట్ విడుదల చేశారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... మోదీ సర్కార్ దేశంలోని కార్పొరేట్ సంస్థలకు లొంగిపోయి పనిచేస్తుందన్నారు. గత ప్రధానులందరూ కలిసి రూ.54 లక్షల కోట్ల అప్పులు చేస్తే ప్రధాని మోదీ మాత్రం రూ.113 లక్షల కోట్లు అప్పులు చేశారని చెప్పారు. ఆర్ఎస్ఎస్ అజెండాను బీజేపీ అమలు పరిచిందని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. డబుల్ ఇంజిన్ పేరిట దేశాన్ని బీజేపీ దోచుకుంటుందన్నారు. 60 లక్షల కోట్ల రూపాయల



ప్రభుత్వ రంగ ఆస్తులను కేవలం 6 లక్షల కోట్ల రూపాయలకు కార్పొరేట్ కంపెనీలకు బీజేపీ తెగనమ్మిందని రేవంత్ విమర్శించారు. అనంతరం డీప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ కొద్దిమంది తన స్నేహితులు, క్రోనీ క్యాపిటలిస్టులకు మోదీ ప్రభుత్వం దేశ సంపదను కట్టబెట్టే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. జనాభాను కులాలు, మతాలుగా విభజించి మతకల్లోలాలు సృష్టించేందుకు బీజేపీ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోందన్నారు. ఈస్ట్ ఇండియా కంపెనీ కాలంలో ఒక రాష్ట్రం మరొక రాష్ట్రంపై దాడి చేసి సంపదను దోచుకునేవని... ఇప్పుడు మోదీ హయాంలోనూ అదే ధోరణి కనిపిస్తోందన్నారు. పదేళ్లుగా ఈ దేశ ప్రజలను మోదీ ప్రభుత్వం ఏవిధంగా మోసం చేస్తుందో చూశామన్నారు.
లోక్ సభ ఎన్నికల్లో గెలుపొందేందుకు మోసపూరిత హామీలు ఇస్తోందని ఆరోపించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని మోదీ గతంలో హామీ ఇచ్చారని... కానీ పదేళ్లలో ఈ హామీని నెరవేర్చలేదన్నారు. ప్రపంచవ్యాప్తంగా పేరుకు పోయిన భారతీయుల నల్లధనాన్ని వెలికి తీసి దేశంలోని పేదవాళ్ల అకౌంట్లో 15 లక్షల చొప్పున జమ చేస్తానని హామీ ఇచ్చారని... కానీ ఇప్పటి వరకు దేశంలో ఏ ఒక్క పేదవాని ఖాతాలో ఆ డబ్బు పడలేదన్నారు. పెద్ద నోట్ల రద్దుతో నకిలీ కరెన్సీని అరికడతామని చెప్పారని... పదేళ్లయిన ఈ హామీకి సంబంధించిన సమాచారం కేంద్ర ప్రభుత్వం ఇవ్వడం లేదని విమర్శించారు. ప్రధాని మోదీ తన కొద్దిమంది క్రోనీ క్యాపిటలిస్ట్ స్నేహితుల కోసం విదేశీ సంపదను ఎలా దోచిపెడుతున్నారో... రాహుల్ గాంధీ కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు పాదయాత్ర నిర్వహించి దేశ ప్రజలకు వివరించారన్నారు. దేశ సంపదను కొద్దిమందికి కట్టబెట్టాలని చూసే మోదీ ఓ వైపు.. కుల గణన చేసి అధిక శాతం ఉన్న జనాభాకు ఈ దేశ సంపదను పెంచాలని రాహుల్ గాంధీ మరోవైపు ఈ ఎన్నికల్లో పోరాటం చేస్తున్నారన్నారు. రాజ్యాంగాన్ని, లౌకికవాదం, ఈ దేశ సంపదను కాపాడేందుకు రాహుల్ గాంధీ నిత్యం ప్రజల్లో తిరుగుతున్నారన్నారు. లౌకికవాదం ప్రజాస్వామ్యం ప్రభుత్వ ఆస్తులను కాపాడేందుకు మీడియా ముందుకు రావాలని భట్టివిక్రమార్క విజ్ఞప్తి చేశారు. చార్జ్షీట్‌లో పేర్కొన్న ప్రతి విషయాన్ని ప్రతి పౌరునికి ఇంటికి చేరే విధంగా కాంగ్రెస్ సైన్యం కృషి చేయాలన్నారు.



# మళ్లీ మొదలైన ఫ్లెక్సీ వార్

## మోడీ హామీలను టార్గెట్ చేసిన కాంగ్రెస్

**● పదేండ్ల మోసం - వందేళ్ల విధ్వంసం ● బీజేపీని టార్గెట్ చేస్తూ.. గాంధీభవన్ ఎదుట నయవంచన పేరుతో ఫ్లెక్సీలు దర్శనం**

తెలంగాణ బ్యూరోప్రతినిధిః దేశంలో సార్వత్రిక ఎన్నికలు (2024) జరుగుతున్న తరుణంలో.. తెలంగాణలో మళ్లీ ఫ్లెక్సీ వార్ మొదలైంది. బీజేపీని టార్గెట్ చేస్తూ.. గాంధీభవన్ ఎదుట నయవంచన పేరుతో ఫ్లెక్సీలు దర్శనమిచ్చాయి. పదేండ్ల మోసం – వందేళ్ల విధ్వంసం అంటూ.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. ఇచ్చిన హామీలకు విరుద్ధంగా మోదీ ప్రభుత్వం సాగిందని అందులో ఎత్తిచూపారు. 2014 ఎన్నికల సమయంలో సంవత్సరానికి రెండు కోట్లు చొప్పున ఉద్యోగాలు ఇస్తామని మోదీ హామీ ఇచ్చారని.. మరి మీ పదేళ్ల పాలనలో 20 కోట్లు ఉద్యోగాలు ఇచ్చారా? అని ఆ ఫ్లెక్సీలో ప్రశ్నించారు. తెలంగాణకు ఒక్క యూనివర్సిటీ కూడా ఇవ్వని బీజేపీ ప్రభుత్వం.. కృష్ణా జిల్లాలో ఆంధ్రాకే ఎక్కువ వాటా ఇచ్చారని పేర్కొన్నారు. గత పదేండ్లలో పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వలేదన్న అంశాన్ని కూడా హైలైట్ చేశారు. గతంలో తాము అధికారంలోకి వస్తే నిత్యావసరాలతో పాటు పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల్ని తగ్గిస్తామని మోదీ ఇచ్చారని.. కానీ అందుకు భిన్నంగా వాటి ధరలు ఆకాశాన్నంటాయని రాసుకొచ్చారు. ధరలు పెంచేసి, పేదలపై ఆర్థిక భారం మోపారంటూ ఆరోపించారు. అందరికీ ఇళ్లు నిర్మించి ఇస్తామని చెప్పి, ఆ హామీని తుంగలో తొక్కేశారన్నట్టుగా ఫ్లెక్సీని డిజైన్ చేశారు. అలాగే.. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని మోదీ మాటిచ్చారని, అవినీతిని కూడా రూపుమాపుతామని చెప్పారని, మరీ ఈ పదేళ్లలో అవి జరిగాయా? అని ప్రశ్నిస్తున్నట్టు ఫ్లెక్సీలో చిత్రాలను డిజైన్ చేశారు. విదేశాల్లో నల్లధనాన్ని వెనక్కు తీసుకొచ్చి, ఒక్కొక్కరి ఖాతాలో రూ.15 లక్షలు వేస్తామని మోదీ హామీని గుర్తు చేస్తూ.. మా రూ.15 లక్షలు ఎక్కడ అని నిలదీశారు. సరిహద్దులో చైనా భారత భూభాగాన్ని ఆక్రమిస్తుంటే.. చైనా ఒక్క అంగుళం కూడా ఆక్రమించలేదంటూ అబద్ధాలు చెప్తున్నారని పేర్కొన్నారు. తీవ్రవాదాన్ని నిర్మూలిస్తామన్న మాటని సైతం గాలికొదిలేశారన్న అర్థం వచ్చేలా ఫ్లెక్సీలో ఫోటోల్ని అమర్చారు. మరి.. దీనికి కౌంటర్‌గా బీజేపీ వాళ్లు ఎలాంటి ఫ్లెక్సీలని దింపుతారో చూడాలి.






# బిఆర్ఎస్, కాంగ్రెస్‌వి బుజ్జగింపు రాజకీయాలు

**● ఓబీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తాం ● బిఆర్ఎస్, కాంగ్రెస్‌లు ఇచ్చిన ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేస్తాం ● ఎస్సీ-ఎస్టీ, ఓబీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తాం ● అవినీతిని కప్పిపుచ్చుకునేందుకు టీఆర్ఎస్‌తో కాంగ్రెస్ దోస్తీ చేసిందన్నారు ● తెలంగాణను కాంగ్రెస్ పార్టీ తన ఏటీఎంగా మార్చుకుంది ● మజ్లిస్‌కు భయపడి టీఆర్ఎస్, కాంగ్రెస్‌లు తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పాటించడం లేదు ● కేంద్ర హోం మంత్రి అమిత్ షా**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి అవినీతికి పాల్పడ్డాయని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఆరోపించారు. దేశంలో మరోసారి మోదీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని పిలువునిచ్చారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి లోక్సభ అభ్యర్థి ఈటెల రాజేందర్, మెదక్ లోక్సభ అభ్యర్థి ఎం. రఘునందన్రవు లతోపాటు పలువురు భారతీయ జనతా పార్టీ నాయకులు వేదికపై ఉన్నారు. ఈ సందర్భంగా అమిత్ష మాట్లాడుతూ తెలుగులో మాట్లాడలేనని, ఇందుకు క్షమాపణలు చెబుతున్నానని అమిత్ షా అన్నారు. తెలంగాణలో బీజేపీకి 12 సీట్లు ఇవ్వడం ద్వారా ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ని బలపరచి 400 లోకసభ స్థానాలు దాటి ,గెలిపించి ఆయనను మరోసారి ప్రధానిని చేయాలి. మీరు శ్రీ నరేంద్ర మోదీని మూడోసారి ప్రధానమంత్రిని చేయాలనుకుంటే, బీజేపీ అభ్యర్థికి ఓటు వేయండి, ఎందుకంటే మీరు ఆయనకు ఇచ్చే ప్రతి ఓటు నేరుగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి వెళుతుంది. దేశంలో చాలా కాలంగా పెండింగ్లో ఉన్న సమస్యలను ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ పరిష్కరించారని కేంద్ర హోం, సహకార మంత్రి అన్నారు. అయోధ్యలో రామ మందిరం నిర్మించాలని కాంగ్రెస్ పార్టీ, బీఆర్ఎస్ పార్టీలు అస్సలు కోరుకోలేదు. రామ మందిర అంశాన్ని కాంగ్రెస్ దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉంచింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జీ కూడా శ్రీరామ మందిరం సమస్యపై కొనసాగుతున్న కేసును న్యాయపరంగా ఐదేళ్లలో గెలిచి భూమి పూజ కూడా చేశారు.
రామజన్మభూమిపై నిర్మించిన గొప్ప శ్రీరామ మందిరంలో రాంలాలా ప్రతిష్టాపన చేసి అయోధ్య నీ పవిత్ర పుణ్య క్షేత్రాన్ని లో , జై శ్రీరామ్ నినాదాలు తో మరుమ్రోగాయి. ఆర్టికల్ 370ని రద్దు చేయడం ద్వారా గౌరవనీయులైన ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ కాశ్మీర్ను భారతదేశంలో అంతర్భాగంగా చేశారని ఆయన అన్నారు. కాశ్మీర్ ఎప్పటికీ భారతదేశంలో భాగమే. బీఆర్ఎస్, కాంగ్రెస్ అవినీతిపై దాడి చేసిన షా.. తెలంగాణలో బీఆర్ఎస్ (గతంలో టీఆర్ఎస్), కాంగ్రెస్ కలిసి అవినీతికి పాల్పడ్డాయని అన్నారు. తెలంగాణలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన అతి తక్కువ కాలంలోనే తెలంగాణను ఢిల్లీ ఏటీఎంగా మార్చేసింది కాంగ్రెస్. బి ఆర్ ఎస్ కాంగ్రెస్ రెండూ కుమ్మక్కయ్యాయి, అందుకే కాళేశ్వరం కుంభకోణం అయినా, భూ కుంభకోణం అయినా బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అవినీతిపై తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం దర్యాప్తు చేయడం లేదు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని దేశానికి మూడోసారి ప్రధానమంత్రిని చేయండి, ప్రధాన మంత్రి మోదీ తెలంగాణను అవినీతి నుండి విముక్తి పొందుతుందని హామీ ఇచ్చారు.కాంగ్రెస్, బీఆర్ఎస్లు మత ప్రాతిపదికన రిజర్వేషన్లు ఇస్తున్నారని విమర్శించారు.తెలంగాణలో బీఆర్ఎస్, కాంగ్రెస్లు ముస్లిం రిజర్వేషన్లు ఇచ్చాయని, బీజేపీ ప్రభుత్వం ఏర్పడితే ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేసి ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తామని షా అన్నారు. మజ్లిస్కు భయపడి కాంగ్రెస్, బీఆర్ఎస్లు తెలంగాణ విమోచన దినోత్సవాన్ని జరుపుకోవడం లేదని, అయితే సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని జరుపుకోవాలని బీజేపీ సంకల్పించిందని షా అన్నారు. తెలంగాణలో మజ్లిస్కు బీజేపీ భయపడదన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని మరోసారి ప్రధానమంత్రిని చేయాలని తెలంగాణ ప్రజలు సంకల్పించారు అని కేంద్ర హోం, సహకార మంత్రి తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి తెలంగాణలో కమలం వికసించి ఢిల్లీకి పంపాలి. కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఏర్పడినప్పుడే తెలంగాణ సమగ్రాభివృద్ధి జరుగుతుందని అమిత్ షా తెలంగాణ ప్రజలకు హామీ ఇచ్చారు. మల్కాజిగిరి మరియు మెదక్ తో సహా దేశవ్యాప్తంగా కమలాన్ని భారీ మెజారిటీతో గెలిపించాలని, మరోసారి మోదీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని షా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# అమెరికా నివేదికకు విలువ లేదు

**● మానవ హక్కుల ఉల్లంఘన అంశంపై భారత్ సీరియస్
● మణిపూర్‌లో జాతుల మధ్య ఘర్షణలపై అగ్రరాజ్యం స్పందన
● నివేదిక పూర్తి పక్షపాతంగా ఇచ్చారని మండిపాటు**

డిల్లీ: ఈశాన్య రాష్ట్రం మణిపుర్‌లో జాతుల మధ్య ఘర్షణల అనంతరం గణనీయమైన మానవ హక్కుల ఉల్లంఘనలు చోటుచేసుకున్నాయని ఇటీవల అమెరికా ఓ నివేదిక విడుదల చేసింది. దీనిపై తాజాగా భారత విదేశాంగ శాఖ తీవ్రంగా స్పందించింది. అది పూర్తిగా పక్షపాతంగా ఇచ్చారని దుయ్యబట్టింది. దానికి ఎలాంటి విలువ లేదని స్పష్టంచేసింది. గురువారం నాటి మీడియా సమావేశంలో విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ ఈ అంశాన్ని ప్రస్తావించారు. ఆ నివేదిక పూర్తిగా పక్షపాతంతో కూడుకున్నది. భారత్ ()ను ఎంత తప్పుగా అర్థం చేసుకున్నారో దీంతో అర్థమవుతోంది. దీనికి మేం ఎలాంటి విలువ ఇవ్వడం లేదు. మీరు కూడా ఇవ్వొద్దు అని వ్యాఖ్యానించారు. 2023లో మానవ హక్కుల విధానాలపై అగ్రరాజ్య విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ ఇటీవల వార్షిక నివేదికను విడుదల చేసింది. ఇందులో మణిపుర్ అల్లర్ల అంశాన్ని ప్రస్తావించింది. ఆ సమయంలో తీవ్రమైన మానవ హక్కుల ఉల్లంఘనలు చోటుచేసుకున్నాయని పేర్కొంది. నాటి ఘటనలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సిగ్గుచేటని అభివర్ణించారని, చర్యలు చేపట్టాలని ఆదేశించినట్లు తెలిపింది. దీంతోపాటు, బ్రిటిష్ బ్రాడ్కాస్టింగ్ కార్పొరేషన్ (బీబీసీ)పై ఆదాయపు పన్ను దాడులు, గుజరాత్ న్యాయస్థానం రాహుల్గాంధీకి రెండేళ్ల జైలు శిక్ష విధించడాన్నీ నివేదికలో ప్రస్తావించింది. విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ ఈ నివేదికను విడుదల చేశారు. మానవ హక్కులు, భావ ప్రకటనా స్వేచ్ఛకు సంబంధించి కొన్ని సానుకూల అంశాలను సైతం ఇందులో పేర్కొన్నారు.




# ప్రధాని మోడీ స్పీచ్‌పై ఈసీ అసహనం

**● వివరణ ఇవ్వాలని బీజేపీకి నోటీసులు ● రాహుల్ గాంధీ ప్రసంగాలపైనా నోటీసులు**

బీజేపీతో పాటు కాంగ్రెస్కి ఎన్నికల సంఘం నోటీసులు ఇచ్చింది. ప్రధాని నరేంద్ర మోదీ, రాహుల్ గాంధీ ఎన్నికల నియమావళిని ఉల్లంఘించడం, విద్వేషపూరిత ప్రసంగం చేయడంపై అసహనం వ్యక్తం చేసింది. ఏప్రిల్ 29వ తేదీ ఉదయం 11 గంటల లోగా దీనిపై వివరణ ఇవ్వాలని రెండు పార్టీలకూ నోటీసులు పంపింది. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేకి నోటీసులిచ్చింది. ఈ నోటీసులు ఇచ్చే సమయంలో ఇద్దరు నేతల ప్రసంగాలపై అసహనం వ్యక్తం చేసింది. ఇవి తీవ్ర పరిణామాలకు దారి తీసే ప్రమాదముందని వెల్లడించింది. రాజకీయ పార్టీలు తమ అభ్యర్థులు ఎన్నికల నియమావళిని అనుసరిస్తున్నాయా లేదా అన్నది ఎప్పటికప్పుడు పరిశీలించుకోవాలి. అది పార్టీల బాధ్యత. ముఖ్యంగా స్టార్ క్యాంపెయినర్ల విషయంలో ఇంకా అప్రమత్తంగా ఉండాలి. ఆ స్థాయిలో ఉన్న వ్యక్తులు ఇలాంటి ప్రసంగాలు ఇవ్వడం వల్ల తీవ్ర పరిణామాలకు దారి తీసే ప్రమాదముందని ఎన్నికల సంఘం తెలిపింది. ఏప్రిల్ 21వ తేదీన రాజస్థాన్లోని బన్స్వారాలో ప్రధాని మోదీ ముస్లింలపై చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ తీవ్రంగా మండి పడింది.
కచ్చితంగా చర్యలు తీసుకోవాలని ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసింది. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే దేశ సంపదనంతా దోచుకుని ముస్లింలకు పంచి పెడుతుందని ఆయన అన్నారు. అయితే...మోదీ ఆ తరవాత కూడా అదే తరహా వ్యాఖ్యలను కొనసాగించారు. అటు బీజేపీ కూడా కాంగ్రెస్పై ఎదురు దాడికి దిగింది. దేశంలో పేదరికం పెరిగిపోయిందంటూ చేసిన ఆరోపణల్ని ఖండిస్తూ ఈసీకీ ఫిర్యాదు చేసింది. భాష, మతం పేరుతో దక్షిణ, ఉత్తరాది రాష్ట్రాలకు చిచ్చు పెట్టే కుట్ర చేస్తున్నారంటూ రాహుల్పై కంప్లెయింట్ ఇచ్చింది.




ప్రధాని మోదీ కామెంట్స్ ఇప్పటికే రాజకీయాల్లో సంచలనం సృష్టించాయి. ఆ తరవాత కాంగ్రెస్ నేత శ్యాం పిట్రోడా వారసత్వ పన్ను గురించి చేసిన వ్యాఖ్యలూ దుమారం రేపాయి. ఆ వ్యాఖ్యలతో తమకు సంబంధం లేదని కాంగ్రెస్ స్పష్టం చేసింది.

# స్వతంత్ర పాలస్తీనా స్థాపనకు అంగీకరిస్తే ఆయుధాలు వీడతాం

## హమాస్ ఉన్నతస్థాయి రాజకీయ ప్రతినిధి ప్రతిపాదన

గాజా ... ఇజ్రాయెల్– హమాస్ యుద్ధానికి దాదాపు ఏడు నెలలవుతోంది. ఇప్పటికీ అనేకమంది బందీలు ఉగ్ర చెరలోనే ఉన్నారు. మరోవైపు టెల్‌అవీవ్ భీకర దాడులు.. గాజాను మరుభూమిగా మారుస్తున్నాయి. ఇప్పటికే 34 వేల మందికి పైగా మృతి చెందారు. ఇరుపక్షాల మధ్య కాల్పుల విరమణ చర్చలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నచందంగా మారాయి. ఈ పరిణామాల నడుమ హమాస్ ఉన్నతస్థాయి రాజకీయ ప్రతినిధి ఖలీల్ అల్–హయ్యా కీలక ప్రతిపాదనలు చేశారు. 1967కు ముందునాటి సరిహద్దులతో కూడిన స్వతంత్ర పాలస్తీనా స్థాపనకు అంగీకరిస్తే.. ఇజ్రాయెల్తో ఐదేళ్లు, అంతకంటే ఎక్కువకాలం సంధికి సిద్ధంగా ఉన్నామన్నారు. అదేవిధంగా ఆయుధాలు వీడి.. గాజా, వెస్ట్ బ్యాంక్లో ఏకీకృత ప్రభుత్వ ఏర్పాటుకు పాలస్తీనా లిబరేషన్ ఆర్గనైజేషన్‌లో చేరాలనుకుంటున్నట్లు ఓ వార్తాసంస్థతో తెలిపారు.
హమాస్ను నిర్మూలించడంలో ఇజ్రాయెల్ విజయం సాధించలేదు. ఇప్పటివరకు కేవలం 20 శాతం మాత్రమే దెబ్బతీయగలిగింది. యుద్ధం ముగుస్తుందని మాకు హామీ ఇవ్వకపోతే.. బందీలను ఎందుకు విడుదల చేస్తాం? ఒకవేళ హమాస్ను అంతం చేయకపోతే పరిష్కారం ఏంటి? కాబట్టి.. ఇరుపక్షాలు ఏకాభిప్రాయానికి వెళ్లడమే ఉత్తమం అని అల్–హయ్యా వ్యాఖ్యానించారు. గాజాలో వినాశనానికి దారితీసినప్పటికీ.. అక్టోబరు 7 నాటి దాడుల విషయంలో పశ్చాత్తాపం లేదని చెప్పారు. పాలస్తీనా సమస్యను మరోసారి ప్రపంచం దృష్టికి తీసుకెళ్లడంలో తాము విజయం సాధించామన్నారు. శాశ్వత కాల్పుల విరమణ, ఇజ్రాయెల్ బలగాల పూర్తిస్థాయి ఉపసంహరణ డిమాండ్ల నుంచి వెనక్కి వెళ్లే ప్రసక్తే లేదన్నారు. మరోవైపు ద్విదేశ పరిష్కారానికి ( ) ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు నిరాకరిస్తున్నారు. హమాస్ను అంతం చేసేవరకు పోరాటం సాగిస్తామని పలుమార్లు స్పష్టంచేసిన విషయం తెలిసిందే.





# ప్రపంచ దేశాల విశ్వాసం భారత్ మీదే

న్యూఢిల్లీ: భారతదేశాన్ని 'గ్లోబల్ సౌత్' వాయిస్గా అభివర్ణించిన విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్, గ్లోబల్ సౌత్ దేశాలు తమ కారణాన్ని, ప్రపంచంలో తమ స్థానాలను చేపట్టడానికి భారతదేశాన్ని విశ్వసిస్తాయని అన్నారు. హైదరాబాద్లో విదేశాంగ విధానంపై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈఏఎం ఈ వ్యాఖ్య చేశారు. 'ఫారిన్ పాలసీ ది ఇండియా వే: ఫ్రం డిస్ట్రస్ట్ టు కాన్ఫిడెన్స్ అనే అంశంపై ఆయన మాట్లాడుతూ గత పదేళ్లలో ప్రపంచవ్యాప్తంగా భారత్ ప్రాముఖ్యతను ఎలా పెంచుకుందో వివరించారు. ఈ మేరకు విదేశాంగ మంత్రి జైశంకర్ మంగళవారం రాత్ర సోషల్ మీడియా ప్లాట్ఫామ్ లో ఓ వీడియోను పోస్ట్ చేశారు. రాబోయే 25 ఏళ్లకు దేశం ఎలాంటి సన్నాహాలు చేస్తుందో ఈ మనస్తత్వంతోనే మనం ప్రపంచం ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. అంతేకాకుండా, ప్రపంచ వేదికపై భారతదేశం యొక్క ప్రాముఖ్యతను ప్రశంసిస్తూ భారతదేశాన్ని చేరుకోవడానికి భారతదేశంతో కనెక్ట్ కావడానికి మరియు భారతదేశంతో కలిసి పనిచేయడానికి ప్రపంచం చాలా ఆసక్తిని కలిగి ఉందని ఇఎం తెలిపింది. జీ–20 శిఖరాగ్ర సదస్సును గుర్తు చేసిన ఆయన, తమ హయాంలో అనేక దేశాలు భారత్ తో అనుసంధానం కావాలని కోరుకున్నాయన్నారు. ప్రజలకు అనేక సందేహాలున్నాయని, అయినప్పటికీ జీ20 సదస్సులో వివిధ అంశాలపై భారత్ ఏకాభిప్రాయాన్ని సాధించగలిగిందని ఆయన అన్నారు. తుది నిర్మాణాన్ని మాత్రమే ప్రజలు చూస్తారని, కానీ తెరవెనుక చాలా పనులు జరుగుతాయని ఆయన అన్నారు. కోవిడ్ సమయంలో భారత పౌరులను తిరిగి తీసుకురావడానికి ప్రధాని మోదీ చేసిన ప్రయత్నాలను, ఉక్రెయిన్ మరియు సూడాన్లో సంఘర్షణను హైలైట్ చేస్తూ ప్రధాని 'హామీ' ప్రపంచవ్యాప్తంగా ఉందని విదేశాంగ మంత్రి జైశంకర్ పేర్కొన్నారు. ఇజ్రాయెల్ లో ఇటీవలి ప్రయత్నాలు కూడా తమ పౌరుల భద్రతను నిర్ధారించడంలో ప్రధాని హామీలో భాగం.

# నేడే రెండో దశ పోలింగ్

**● బరిలో దిగిన హేమాహేమీలు ● 72 స్థానాలలో అదృష్టం పరిశీలించుకోబోతున్న ప్రముఖులు**

ఢిల్లీ: లోక్సభ రెండో విడత ఎన్నికల పోలింగ్ ఏప్రిల్ 26న జరగనున్న వేళ.. ఈ విడతలో వివిధ పార్టీలకు చెందిన హేమాహేమీలు బరిలో దిగబోతున్నారు. రాహుల్ గాంధీ, శశి థరూర్, అరుణ్ గోవిల్లు వంటి అనేక మంది కాంగ్రెస్ నుంచి బరిలో ఉన్నారు. బీజేపీ నుంచి హేమమాలిని, ఓం బిర్లా, గజేంద్ర సింగ్ షెకావత్ హ్యాట్రిక్ పోటీలో ఉన్నారు. మార్చి 19న దేశంలోని 102 స్థానాలకు తొలి దశ ఎన్నికలు జరగ్గా.. 65.5 శాతం పోలింగ్ నమోదైంది. శుక్రవారం రెండో విడత లోక్సభ ఎన్నికల్లో కేరళలోని మొత్తం 20 స్థానాలకు, కర్ణాటకలోని14, రాజస్థాన్లో 13, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్లలో 8 స్థానాల చొప్పున, మధ్యప్రదేశ్లో 7, అస్సాం, బీహార్లో 5, ఛత్తీస్గఢ్, పశ్చిమ బెంగాల్లలో 3, త్రివుర, జమ్మూకశ్మీర్లలో ఒక్కో స్థానానికి పోలింగ్ జరగనుంది. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కేరళలోని వాయనాడ్ నుంచి సిట్టింగ్ ఎంపీగా మళ్లీ ఎన్నికల బరిలోకి దిగుతున్నారు. ఆయన సీపీఐకి చెందిన అన్నీ రాజా, బీజేపీకి చెందిన కే సురేంద్రన్తో పోటీ పడుతున్నారు. 2019 ఎన్నికలలో రాహుల్ సీపీఐకి చెందిన సునీర్పై 7 లక్షల ఓట్ల తేడాతో గెలుపొందారు. కాంగ్రెస్ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి శశిథరూర్ తిరువనంతపురం సీటును నాలుగోసారి నిలబెట్టుకోవాలని కష్టపడుతున్నారు. బీజేపీ నుంచి కేంద్ర మంత్రి రాజీవ్ చంద్రశేఖర్, సీపీఐ నుంచి పన్నయన్ రవీందర్ అదే సీటు నుంచి పోటీలో ఉన్నారు. 2014 నుంచి మథుర నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న హేమమాలిని బీజేపీ అభ్యర్థిగా కాంగ్రెస్ నేత ముఖేష్ ధన్గర్పై పోటీ చేస్తున్నారు. కోటా నుంచి రెండుసార్లు ఎంపీగా ఎన్నికైన ఓం బిర్లా కాంగ్రెస్ అభ్యర్థి ప్రహ్లాద్ గుంజాల్తో తలపడుతున్నారు. కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ జోధ్పూర్ స్థానం నుంచి మూడోసారి విజయం సాధించాలని చూస్తున్నారు. బెంగళూరు సౌత్ సిట్టింగ్ ఎంపీ, భారతీయ జనతా యువమోర్చా (బీజేవైఎం) జాతీయ అధ్యక్షుడు తేజస్వీ సూర్య, కాంగ్రెస్ అభ్యర్థి సౌమ్యారెడ్డితో తలపడనున్నారు. ఛత్తీస్గఢ్ మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ నేత భూపేష్ బఘేల్ గత 30 ఏళ్లుగా బీజేపీకి కంచుకోటగా ఉన్న రాజ్నంద్గావ్ నుంచి పోటీ చేస్తున్నారు. మధ్యప్రదేశ్లో బీజేపీ నేత వీరేంద్ర కుమార్ ఖాటిక్ తికమ్గఢ్లో బరిలో నిలిచారు. ఈ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ నుంచి పంకజ్ అహిర్వార్ను రంగంలోకి దిగారు. 2019లో ఖాటిక్ కాంగ్రెస్ అభ్యర్థి కిరణ్ అహిర్వార్పై 3.48 లక్షల ఓట్ల తేడాతో విజయం సాధించారు. 2014 తర్వాత ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ తిరిగి లోక్సభ ఎన్నికల బరిలోకి దిగడంతో కేరళలోని అలప్పుజ సీటులో పోటీ కాంగ్రెస్కు ప్రతిష్టాత్మక మారింది. 2019 ఎన్నికల్లో కేరళలో సీపీఐ(ఎం) నేతృత్వంలోని లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్ 19–1 తేడాతో ఘన విజయం సాధించింది. వేణుగోపాల్ 1996, 2001, 2006లో వరుసగా మూడుసార్లు అలప్పుజ అసెంబ్లీ స్థానాన్ని గెలుచుకున్నారు. 2009,2014లో అలప్పుజా నుంచి లోక్సభకు ఎన్నికయ్యారు. 2019లో పార్టీ ఆయనను ఏఐసీసీ ప్రధాన కార్యదర్శిగా నియమించడంతో ఎన్నికల్లో పోటీ చేయలదేదు. త్రిస్సూర్లో కాంగ్రెస్కు చెందిన కె మురళీధరన్, సీపీఎంకు చెందిన వీఎస్ సునీల్ కుమార్లపై నటుడు, రాజకీయవేత్త సురేష్ గోపి పోటీలో ఉన్నారు. పశ్చిమ బెంగాల్లోని బలూర్ఘాట్ నుంచి బీజేపీ ఎంపీగా ఉన్న సుకాంత మజుందార్ మళ్లీ తన అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. ఇలా వివిధ పార్టీలకు చెందిన హేమాహేమీలో రెండో విడత పోరులో తలపడనున్నారు.



# వరంగల్ లోక్ సభ స్థానం నుంచి నామినేషన్ దాఖలు చేసిన బాబు మోహన్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః మాజీ మంత్రి, ప్రముఖ సినీనటుడు బాబు మోహన్ వరంగల్ లోక్ సభ స్థానం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. ఈరోజు నామినేషన్ గడువు ముగుస్తోంది. ఈ నేపథ్యంలో మధ్యాహ్నం ఆయన వరంగల్ కేంద్రంలోని రిటర్నింగ్ ఆఫీసర్ కార్యాలయానికి వెళ్లి నామినేషన్ పత్రాలను సమర్పించారు. నామినేషన్ దాఖలు చేసే సమయంలో బాబూ మోహన్ కారును లోపలికి అనుమతించలేదు. నామినేషన్ అనంతరం బాబు మోహన్ మాట్లాడుతూ... తాను అనారోగ్యంతో బాధపడుతున్నానని చెప్పినప్పటికీ పోలీసులు వినిపించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తాను ఎమ్మెల్యేగా, మంత్రిగా పని చేశానని... కానీ ఎన్నడూ ఇలాంటి వింత నిబంధనలు చూడలేదన్నారు. ఆయన వీల్ చైర్‌లో వెళ్లి నామినేషన్ దాఖలు చేశారు.

# మోగిన నగారా

● వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉపఎన్నిక ● షెడ్యూలు విడుదల

తెలంగాణ బ్యూరో ప్రతినిధి, హైదరాబాద్ : రాష్ట్రంలో మరో ఎన్నికకు ముహూర్తం ఖరారైంది. వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ ఉపఎన్నికకు ఈసీ షెడ్యూలు ప్రకటించింది. మే 2న నోటిఫికేషన్ విడుదలతో నామినేషన్ల స్వీకరణ ప్రారంభమవుతుంది. మే 9 వరకు నామినేషన్ల ఘట్టం కొనసాగుతుంది. నామినేషన్ల ఉపసంహరణకు మే 13 వరకు గడువు ఉంటుంది. మే 27న ఉపఎన్నిక పోలింగ్ జరగనుంది. రాష్ట్రంలో మరో ఎన్నికకు ముహూర్తం ఖరారైంది. వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ ఉపఎన్నికకు ఈసీ షెడ్యూలు ప్రకటించింది. మే 2న నోటిఫికేషన్ విడుదలతో నామినేషన్ల స్వీకరణ ప్రారంభమవుతుంది. మే 9 వరకు నామినేషన్ల ఘట్టం కొనసాగుతుంది. నామినేషన్ల ఉపసంహరణకు మే 13 వరకు గడువు ఉంటుంది. మే 27న ఉదయం 8 నుంచి సాయంత్రం 4 వరకు పోలింగ్ ఉపఎన్నిక పోలింగ్ జరగనుంది. జూన్ 5న ఓట్లు లెక్కించి ఫలితాలు ప్రకటించనున్నట్లు కేంద్ర ఎన్నికల కమిషన్ వెల్లడించనుంది. పల్లా రాజేశ్వర్ రెడ్డి ఎమ్మెల్యేగా ఎన్నిక కావడంతో ఖాళీగా ఏర్పడిన స్థానంలో ఈ ఉపఎన్నిక జరగనుంది. ఈ స్థానానికి పల్లా రాజేశ్వర్‌రెడ్డి 2021 మార్చిలో ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. 2027 మార్చి వరకు పదవీకాలం ఉంది. ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో ఆయన జనగామ ఎమ్మెల్యేగా గెలుపొందారు. దీంతో ఎమ్మెల్సీ పదవికి గత డిసెంబరు 9న రాజీనామా చేశారు. ఖాళీ అయిన నాటి నుంచి ఆరు నెలల్లో ఉప ఎన్నిక నిర్వహించాలన్నది నిబంధన. దీంతో మే 27న పోలింగ్ తేదీని ఈసీ ప్రకటించింది. వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఉపఎన్నికలో తమ పార్టీ అభ్యర్థిగా తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ను బరిలో దింపుతున్నట్లు కాంగ్రెస్ ప్రకటించింది. ఈ మేరకు పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ పేరిట బుధవారం ప్రకటన విడుదల చేశారు. కాగా తీన్మార్ మల్లన్న కొన్నేళ్ల నుంచి సోషల్ మీడియా వేదికగా తన గళాన్ని ప్రజలకు వినిపిస్తున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని విమర్శించి అనేక సార్లు జైలుకు వెళ్లారు. 2021లో ఇండిపెండెంట్గా ఎమ్మెల్సీగా బరిలోకి దిగి రెండో స్థానంలో నిలిచారు. కొన్ని రోజుల క్రితం కరీంనగర్ పార్లమెంట్ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా తీన్మార్ మల్లన్న పేరు వినిపించింది. అయితే అక్కడ వెలిచాల రాజేందర్ రావును అధిష్ఠానం అభ్యర్థిగా ప్రకటించింది. దీంతో మలన్నను ఎమ్మెల్సీగా బరిలోకి దింపాలని నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు అధిష్టానం ప్రకటన చేసింది. పట్టభద్రుల నియోజకవర్గం పరిధిలో సిద్దిపేట, నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి, జనగామ, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జయశంకర్ భూపాలపల్లి, భద్రాద్రి, ఖమ్మం, ములుగు జిల్లాలు ఉన్నాయి. ఆయా జిల్లాల్లోని పట్టభద్రులు ఓటర్ల నమోదు చేసుకునే గడువు పూర్తవడంతో తాజాగా తుది జాబితాను ఎన్నికల సంఘం ప్రకటించింది. 4,61,806 మంది పట్టభద్రులు ఓటర్లుగా నమోదయ్యారు.

# బిజెపి తీరు హేయనీయం

● రాజ్యాంగంపై మోడీ సర్కార్ ఆఖరి యుద్ధం ● హక్కులు కావాలంటే కాంగ్రెస్‌ను గెలిపించండి
● బిజెపిపై ఛార్జి సీటు విడుదల కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి, హైదరాబాద్: భారత రాజ్యాంగంపై బీజేపీ ఆఖరి యుద్ధం ప్రకటించిందని, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్ల రద్దుకు ఆ పార్టీ కుట్ర చేస్తోందని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. రిజర్వేషన్ల రద్దు కోసం కమలం పార్టీకి 400 సీట్లు కావాలన్న ఆయన, ఓటు బలంతో రిజర్వేషన్ల రద్దుకు కంకణం కట్టుకుందని దుయ్యబట్టారు. రిజర్వేషన్లు ఉండాలా? వద్దా? అనే దానిపై రెఫరెండమే ఈ పార్లమెంట్ ఎన్నికలని, రిజర్వేషన్లు కావాలనుకుంటే కాంగ్రెస్ పార్టీకి మద్దతివ్వాలని కోరారు. హైదరాబాద్ గాంధీభవన్లో జరిగిన బీజేపీపై ఛార్జిషీట్ విడుదల కార్యక్రమంలో ఆయన గురువారం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పీసీసీ అధ్యక్షుడు, సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జీ దీపాదాస్ మున్షీ, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్రెడ్డి తదితరులు పాల్గొన్నారు. బీజేపీ నయవంచన పేరుతో, పదేళ్లలో బీజేపీ మోసం – వందేళ్ల విధ్వంసం ట్యాగ్లైన్తో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఛార్జిషీట్ విడుదల చేశారు. ఈ సందర్భంగా పదేళ్ల ఎన్డీఏ పాలన వైఫల్యంపై ఛార్జిషీట్ విడుదల చేశామన్న సీఎం రేవంత్ రెడ్డి, ఎన్నికల తర్వాత బీజేపీ కుట్రలపై ప్రజలకు వివరించాల్సి ఉందన్నారు. ఏటా 2 కోట్ల ఉద్యోగాలిస్తామని మోదీ మోసగించారని విమర్శించారు. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామన్న మోదీ సర్కార్, మూడు నల్ల చట్టాలను తెచ్చి అన్నదాతలను బానిసలుగా చేసేందుకు యత్నించిందని దుయ్యబట్టారు. కార్పొరేట్ కంపెనీలకు ఎన్డీఏ ప్రభుత్వం లొంగిపోయిందన్న సీఎం, చేనేత నుంచి కుటీర పరిశ్రమల వరకు జీఎస్టీ విధించి దోపిడీ చేశారని మండిపడ్డారు. దేశాన్ని రూ.168 లక్షల కోట్ల అప్పుల ఊబిలో ముంచారన్న ఆయన, గత ప్రధానులందరూ కలిసి రూ.54 లక్షల కోట్లు అప్పులు చేస్తే, పదేళ్లలో మోదీ ప్రభుత్వం రూ.113 లక్షల కోట్లు అప్పులు చేసిందని ఆరోపించారు. ఆర్ఎస్ఎస్ అజెండాను బీజేపీ అమలు చేసిందని సీఎం విమర్శించారు. రాజ్యాంగంపై బీజేపీ ఆఖరి యుద్ధం ప్రకటించిందని, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్ల రద్దుకు ఆ పార్టీ కుట్ర చేస్తోందని ఆరోపించారు.

రిజర్వేషన్ల రద్దు కోసం కమలం పార్టీకి 400 సీట్లు కావాలన్న సీఎం, ఓటు బలంతో రిజర్వేషన్ల రద్దుకు కంకణం కట్టుకుందన్నారు. కాంగ్రెస్పై విష ప్రచారం చేసి ఎలాగైనా గెలవాలని చూస్తున్నారని మండిపడ్డారు. ఈ క్రమంలోనే బీజేపీకి మద్దతిస్తే నూరు శాతం రిజర్వేషన్ల రద్దుకు దారి తీస్తుందని, రిజర్వేషన్లు కావాలనుకుంటే కాంగ్రెస్కు అండగా నిలబడాలని కోరారు. రిజర్వేషన్లు ఉండాలా? వద్దా? అనే దానిపై రెఫరెండమే ఈ పార్లమెంట్ ఎన్నికలని స్పష్టం చేశారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్ల రద్దుకు బీజేపీ కుట్ర చేస్తోంది. రిజర్వేషన్ల రద్దు కోసం బీజేపీకి 400 సీట్లు కావాలి. బీజేపీకి మద్దతిస్తే నూరు శాతం రిజర్వేషన్ల రద్దుకు దారి తీస్తుంది. రిజర్వేషన్లు కావాలనుకుంటే కాంగ్రెస్కు అండగా నిలబడాలి. రిజర్వేషన్లు వద్దనుకుంటే భారతీయ జనతా పార్టీకి ఓటు వేయాలి. రిజర్వేషన్లు ఉండాలా? వద్దా? అనే దానిపై వచ్చే ఎన్నికలు రెఫరెండం. పదేళ్లుగా మోదీ ప్రభుత్వం దేశ ప్రజలను మోసం చేస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విమర్శించారు. మోసపూరిత హామీలతో బీజేపీ అమాయక ప్రజలను మోసగిస్తోందన్న ఆయన, ఆ మోసపూరిత హామీలపైనే నేడు ఛార్జిషీట్ విడుదల చేశామని తెలిపారు. దేశంలో అల్లకల్లోలం సృష్టించి అధికారం చేపట్టేందుకు భారతీయ జనతా పార్టీ యత్నిస్తోందని ఆరోపించిన ఆయన, ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు రాహుల్ నేతృత్వంలో పోరాటం చేస్తున్నామని తెలిపారు. సంపదను కొన్ని కంపెనీలకు ధారాదత్తం చేసేందుకు మోదీ యత్నిస్తున్నారన్న భట్టి, దేశ సంపద ప్రజలకు చెందేలా చేసేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు.

# కారు కనుమరుగవ్వడం గ్యారంటీ




తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: మాజీ సీఎం కేసీఆర్ వల్లనే మేడిగడ్డ నాశమైందని, కృష్ణా జలాల పంపిణీలో రాష్ట్రానికి అన్యాయం జరిగిందని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్రావు పదేపదే అబద్ధాలు చెబుతూ ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ధ్వజమెత్తారు. జాతీయ డ్యాం సేఫ్టీ అథారిటీ మధ్యంతర నివేదిక ఆధారంగా కాళేశ్వరంపై ముందుకు వెళ్తామని మంత్రి ఉత్తమ్ అన్నారు. కొన్ని అంశాలపై మంత్రులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నేత జగ్గారెడ్డి పాల్గొన్నారు. కొద్ది రోజులుగా రాష్ట్ర ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేతలు చేస్తున్న విమర్శలను రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తిప్పికొట్టారు. గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన ప్రాజెక్టులు, కృష్ణా జలాల కేటాయింపులు, విద్యుదుత్పత్తి, కొనుగోళ్లు, సరఫరా, ధాన్యం కొనుగోళ్లు తదితర అంశాలపై మంత్రులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. మాజీ సీఎం కేసీఆర్ పదేపదే అబద్ధాలతో గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని మంత్రి ఉత్తమ్ మండిపడ్డారు. రాష్ట్రంలో విద్యుదుత్పత్తి 12వేల మెగావాట్లకు పెంచామని కేసీఆర్ చెప్పడంలో వాస్తవం లేదని ధ్వజమెత్తారు. ఏడు వేల మెగావాట్ల నుంచి 19 వేల మెగావాట్లు చేశామని అంటారు.

ఇది అంతా పచ్చి అబద్ధం. నేను ఆన్ రికార్డు చెబుతున్న కేసీఆర్ పదేళ్ల హయాంలో వాళ్లు మొదలుపెట్టి పూర్తి చేసింది భద్రాద్రి పవర్ ప్రాజెక్టు. దాన్ని కూడా అవుట్ డేటెడ్ టెక్నాలజీ తీసుకువచ్చి 30 ఏళ్ల పాటు తెలంగాణ ప్రజలపై, వినియోగదారులపై భారం మోపిపోయారు. ప్రపంచమంతా లేటెస్ట్ టెక్నాలజీని వాడుతుంటే మనం మాత్రం ఓల్డ్ టెక్నాలజీని వాడాం. కేసీఆర్ అధికారంలో ఉండగానే కూలిపోయిన మేడిగడ్డ బ్యారేజీకి ఇప్పుడు మరమ్మత్తు చేస్తామనడం హాస్యాస్పదమని మంత్రి ఉత్తమ్ కుమార్ విమర్శించారు. కమీషన్ల కోసం కేసీఆర్ కుటుంబం కక్కుర్తి వల్లే ఆనకట్టలో లోపాలు వచ్చాయని ఆరోపించారు. ప్రాజెక్టు కుంగిన తర్వాత గత ప్రభుత్వమే నీటిని వదిలేసి కాంగ్రెస్ సర్కార్పై నింద మోపడం ఏమిటని నిలదీశారు. కాళేశ్వరం మీద ఇప్పటికే రూ.95 వేల కోట్లు ఖర్చు చేశారని పూర్తయ్యే నాటికి రూ.1.50 లక్షల కోట్లు అవుతుందని వివరించారు. మేడిగడ్డ బ్యారేజీ 21వ తేదీ అక్టోబరు 2023న కూలిపోయింది. మరి నాడు ఎవరు ముఖ్యమంత్రి కేసీఆర్. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందే డిసెంబరు 7వ తేదీన. అక్టోబరు నుంచి డిసెంబరు వరకు కేసీఆర్ నోరు మెదపలేదు. మీ అసమర్థత, అవినీతి, కమీషన్ల కక్కుర్తి వల్లనే మేడిగడ్డ, కాళేశ్వరం కూలిపోయాయి. ఈ రాష్ట్రానికి పూర్తిగా గుదిబండగా మారింది. నీటి కేటాయింపుల్లో ఉమ్మడి రాష్ట్రంలో కంటే బీఆర్ఎస్ హయాంలోనే రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేశారని మంత్రి ఉత్తమ్ దుయ్యబట్టారు. కేసీఆర్ అసమర్థత వల్లే తెలంగాణకు 299 టీఎంసీలు, ఏపీకి 512 టీఎంసీ కేటాయింపు జరిగిందని విమర్శించారు. 70 శాతం పరివాహక ప్రాంతం ఉన్న తెలంగాణ 555 టీఎంసీలు రావాలని కృష్ణా ట్రిబ్యునల్ను ఆశ్రయించినట్లు తెలిపారు. కేసీఆర్, జగన్ దోస్తీతోనే నీటి దోపిడి జరిగిందని ఆరోపించారు.

గత ప్రభుత్వంలో కంటే ఎక్కువగా కొనుగోలు కేంద్రాలు పెట్టడంతో పాటు రాష్ట్రంలో ఇప్పటికే 9.43 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించినట్లు మంత్రి ఉత్తమ్ తెలిపారు. ప్రతి గింజనూ కొంటామని, రైతులు ఎవరూ అధైర్యపడొద్దని విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ హయాంలో నిర్లక్ష్యానికి గురైన డిండి, ఎస్ఎల్బీసీ టన్నెల్, ఉదయ సముద్రం, బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టులను పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీ చివరి దశలో ఉందని లోక్సభ ఎన్నికల అనంతరం కనుమరుగవటం ఖాయమని జోస్యం చెప్పారు.: ప్రగతి భవన్ ప్యాలెస్ నుంచి చిన్న ఇంట్లోకి వెళ్లడంతో కేసీఆర్కు మతిపోయినట్లు మాట్లాడుతున్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి విమర్శించారు. విద్యుత్ విషయంలో బీఆర్ఎస్ అధినేత పచ్చి అబద్ధాలు చెప్పారని ధ్వజమెత్తారు. మానేరు పనులు చేసిన కాంట్రాక్టుతో తనకు ఎలాంటి సంబంధం లేదని ఎన్నిసార్లు చెప్పినా పదేపదే మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ అంశంలో చట్టం తన పని తాను చేసుకుపోతుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. విచారణలో బయటపడుతున్న అంశాలు విస్మయాన్ని కలిగిస్తున్నాయని వెల్లడించారు.

# లోతుగా పరిశీలిస్తున్నాం

● సాక్ష్యాలు పరిశీలించాక ఎవర్ని విచారణకు పిలవాలో నిర్ణయిస్తాం ● కాళేశ్వరం కమిటీ ఛైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్




తెలంగాణ బ్యూరో ప్రతినిధి, హైదరాబాద్: కాళేశ్వరం ఆనకట్టలపై అన్ని అంశాలు, సాక్ష్యాలు పరిశీలించాకే విచారణకు ఎవరిని పిలవాలో నిర్ణయిస్తామని కాళేశ్వరంపై ప్రభుత్వం నియమించిన జ్యుడిషియల్ కమిటీ ఛైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్ వెల్లడించారు. సాంకేతికంగా అన్నిఅంశాలు పరిగణనలోకి తీసుకుని కాళేశ్వరం ఆనకట్టపై విచారణ సాగుతుందని ఆయన వివరించారు. సాంకేతికంగా అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొని సాక్ష్యాలు, వాస్తవాల ప్రాతిపదికన కాళేశ్వరం ఆనకట్టలపై విచారణ సాగుతుందని జస్టిస్ పీసీ ఘోష్ తెలిపారు మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లాడిన ఆయన మేడిగడ్డ సహా కాళేశ్వరం ఆనకట్టలపై ఇప్పటికే విచారణ ప్రారంభమైందని చెప్పారు. సాంకేతికంగా, అన్ని రకాలుగా అన్ని అంశాలు పరిశీలిస్తానని తెలిపారు. మేడిగడ్డ ఆనకట్ట లోపాలు, అంశాలపై బహిరంగ ప్రకటన ఇచ్చి ప్రజల నుంచి అభిప్రాయాలు స్వీకరిస్తామని వెల్లడించారు. ఎవరైనా అఫిడవిట్ దాఖలు చేసి అభిప్రాయాలు చెప్పవచ్చని, సాక్ష్యాలు సమర్పించవచ్చని జస్టిస్ పీసీ ఘోష్ తెలిపారు. ఇందుకోసం నెల రోజుల గడువు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.

ఆ తర్వాత సమన్లు జారీ చేసి ఆనకట్టల పనులతో సంబంధం ఉన్న వారిని విచారణకు పిలుస్తామని వివరించారు. మేడిగడ్డ ఆనకట్టపై అధ్యయనం చేసిన ఎన్డీఎస్ఏ కమిటీ నుంచి నివేదిక త్వరగా తెప్పించాలని రాష్ట్ర ప్రభుత్వానికి చెప్పినట్లు పీసీ ఘోష్ చెప్పారు. ఇంజినీర్లు, ఎన్డీఎస్ఏ కమిటీతో సమావేశమవుతామన్న ఆయన అవసరమైతే ఐఐటీ తదితర సాంకేతిక నిపుణుల సహాయం తీసుకుంటామని పేర్కొన్నారు. కాళేశ్వరంపై కంప్ట్రోలర్ అండ్ జనరల్(కాగ్) కాగ్ ఇచ్చిన నివేదికను చివర్లో పరిశీలిస్తానని అన్నారు. తదుపరి పర్యటనలో మేడిగడ్డ వెళ్లి ఆనకట్టను పరిశీలిస్తానని తెలిపారు. అన్ని అంశాలు, సాక్ష్యాలు వచ్చాక విచారణకు ఎవరిని పిలవాలో నిర్ణయిస్తానని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ను విచారణకు పిలుస్తారా అన్న మీడియా ప్రతినిధుల ప్రశ్నకు సమాధానంగా జస్టిస్ ఘోష్ చెప్పారు. తాను ముఖాలను చూసి విచారణ చేయబోనని వాస్తవాలు, సాక్ష్యాల ప్రాతిపదికన న్యాయపరిధిలో విచారణ కొనసాగుతుందని అన్నారు. వంద రోజుల్లోపు విచారణ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కోరిందన్న జస్టిస్ ఘోష్ ప్రజాప్రయోజనం దృష్ట్యా వీలైనంత త్వరగా తేల్చాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. జస్టిస్ పీసీ ఘోష్ను కలిసిన మంత్రి ఉత్తమ్ : మరోవైపు కాళేశ్వరం ఆనకట్టలపై న్యాయవిచారణకు ఏర్పాటు చేసిన కమిషన్ ఛైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్ను రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. కాళేశ్వరం విచారణ కమిషన్ ఛైర్మన్గా అంగీకరించినందుకు ఆయనకు ధన్యవాదాలు తెలియజేశారు.

# ఫోన్ టాపింగ్ కేసులో ట్విస్టుల పరంపర

● సైబర్ టెర్రరిజం కింద పలు సెక్షన్ల కింద కేసు నమోదు ● నిందితులకు బిగుస్తున్న ఉచ్చు ● మెమో దాఖలు చేసేందుకు సిద్ధమైన పోలీసులు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి, హైదరాబాద్ : తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక మలుపు చోటుచేసుకుంది. నిందితులపై దర్యాప్తు బృందం సైబర్ టెర్రరిజం సెక్షన్లు నమోదు చేసింది. ఈ కేసులో ఐటీ యాక్ట్ 66(ఎఫ్)ను ప్రయోగించనున్న పోలీసులు, ఈ మేరకు నాంపల్లి కోర్టులో మెమో దాఖలు చేయనున్నారు. సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసుకు సంబంధించి నిందితులపై దర్యాప్తు బృందం సైబర్ టెర్రరిజం సెక్షన్లు నమోదు చేసింది. కేసులో ఐటీ యాక్ట్ 66(ఎఫ్)ను ప్రయోగించనున్న పోలీసులు, ఈ మేరకు నాంపల్లి కోర్టులో మెమో దాఖలు చేసేందుకు సిద్ధమవుతున్నారు. బెయిల్ పిటిషన్ నేటికి వాయిదా : ఇదిలా ఉండగా ఈ కేసులో అరెస్టైన అదనపు ఎస్పీలు భుజంగరావు, తిరుపతన్న, ఎస్ఐబీ మాజీ డీఎస్పీ ప్రణీత్ రావుల బెయిల్ పిటిషన్పై బుధవారం నాంపల్లి కోర్టులో వాదనలు ముగిశాయి. ప్రత్యేక పీపీ వాదనలు వినిపిస్తూ కేసు విచారణ కీలక దశలో ఉండగా నిందితులకు బెయిల్ మంజూరు చేస్తే సాక్షులను ప్రభావితం చేస్తారని పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో బాధితులు ఒక్కొక్కరుగా ఫిర్యాదులు చేస్తున్నారని, పెద్ద సంఖ్యలో బాధితులుండే అవకాశం ఉందని కోర్టుకు తెలిపారు. నిందితుల తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ ఈ కేసులో ఇప్పటి వరకు అందరినీ పోలీసు కస్టడీలో విచారించారని, కావాల్సిన సమాచారం సేకరించారని న్యాయస్థానానికి తెలిపారు. పోలీసులు ఇప్పటి వరకు సేకరించామని చెబుతున్న హార్డ్ డిస్క్ శకలాలు, ఇతర ఆధారాలు కోర్టుకు ఎందుకు సమర్పించలేదన్నారు. సెక్షన్ 409 సహా ఐటీ యాక్ట్ ఎలా పెట్టారో చెప్పాలన్నారు. ఇరు పక్షాల వాదనలు విన్న నాంపల్లి కోర్టు తీర్పు నేటికి వాయిదా వేసింది. మరోవైపు ఇదే కేసులో నిందితుడు టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్ రావుకు నాంపల్లి కోర్టు బెయిల్ తిరస్కరించింది. తాను ఎల్ఎల్ఎం పరీక్షలు రాసేందుకు రాధాకిషన్ రావు ఎస్కార్ట్ బెయిల్ మంజూరు చేయాలని కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఎన్నికల హడావిడిలో ఉండటం వలన ఆయనకు భద్రతతో కూడిన బెయిల్ కల్పించలేమని పోలీసులు కోర్టుకు తెలిపారు. రెండేళ్ల ఎల్ఎల్ఎంలో పరీక్షలు తర్వాత రాసుకోవచ్చని పోలీసుల తరఫున ప్రత్యేక పీపీ వాదనలు వినిపించారు. పోలీసుల వాదనలతో ఏకీభవించిన న్యాయస్థానం, రాధాకిషన్ రావుకు మధ్యంతర బెయిల్ ఇవ్వడానికి నిరాకరించింది. ఇటీవలే తన తల్లి ఆనారోగ్యం రీత్యా రాధాకిషన్ రావుకు కొన్ని గంటల పాటు కోర్టు ఎస్కార్ట్తో కూడిన బెయిల్ మంజూరు చేసిన సంగతి తెలిసిందే.

## తెలంగాణ రాష్ట్రంలో ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థుల వివరాలు ఈ విధంగా ఉన్నాయి

అదిలాబాద్: ఆత్రం సుగుణ గోడెం నగేష్ ఆత్రం సక్కు, భువనగిరి: చామల కిరణ్ కుమార్ రెడ్డి బూర నర్సయ్య గౌడ్ క్యామ మల్లేష్, నల్గొండ: కుందూరు రఘువీర్ రెడ్డి కంచర్ల కృష్ణారెడ్డి శానంపూడి సైదిరెడ్డి, కరీంనగర్: వెలిచాల రాజేందర్ రావు బండి సంజయ్ కుమార్ వినోద్ కుమార్, పెద్దపల్లి: గడ్డం వంశీకృష్ణ గోమాస శ్రీనివాస్ కొప్పుల ఈశ్వర్, మెదక్: నీలం మధు ముదిరాజ్ ఏం రఘునందన్ రావు వెంకటరామిరెడ్డి, జహీరాబాద్: సురేష్ కుమార్ షెట్కార్ బివి పాటిల్ గాలి అనిల్ కుమార్, మహబూబ్ నగర్: వంశీచంద్ రెడ్డి డీకే అరుణ మన్నే శ్రీనివాస్ రెడ్డి, నాగర్ కర్నూల్: మల్లు రవి పోతుగంటి భరత్ ప్రసాద్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్.

మల్కాజ్ గిరి: పట్నం సునీత మహేందర్ రెడ్డి ఈటల రాజేందర్ రాగిడి లక్ష్మారెడ్డి. చేవెళ్ల: రంజిత్ రెడ్డి కొండా విశ్వేశ్వర్ రెడ్డి కాసాని జ్ఞానేశ్వర్, నిజామాబాద్: జీవన్ రెడ్డి ధర్మపురి అరవింద్ బాజిరెడ్డి గోవర్ధన్ వరంగల్: కడియం కావ్య ఆరూరి రమేష్ మారపల్లి సుధీర్ కుమార్ మహబూబాబాద్: బలరాం నాయక్ సీతారాం నాయక్ మాలోత్ కవిత ఖమ్మం: రామ సహాయం రాఘవరెడ్డి తాండ్ర వినోద్ రావు నామా నాగేశ్వరరావు, సికింద్రాబాద్: దానం నాగేందర్ గంగాపురం కిషన్ రెడ్డి టీ పద్మారావు గౌడ్, హైదరాబాద్: వలయుల్లా సమీర్ కొంపెల్ల మాధవి లత గడ్డం శ్రీనివాస్ యాదవ్ అసదుద్దీన్ ఓవైసీ (ఎంఐఎం).

# దానం నాగేందర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం

● కేడర్‌ను పటిష్ఠం చేస్తాం
● ఇంటింటి ప్రచారం నిర్వహిస్తాం
● పిసిసి సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి సంపత్ కుమార్ గౌడ్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: హైదరాబాద్: సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్ ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని ఆ నియోజకవర్గ సేవాదళ్ ఇంచార్జ్ డి సంపత్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. కేదార్ను కేడర్ ను సమన్వయపరిచి, ఇంటింటి ప్రచారం నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈనెల 24న దానం నాగేందర్ నామినేషన్ సికింద్రాబాద్ లోక్సభ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయనున్న ఖైరతాబాద్ ఎమ్మెల్యే మాజీ మంత్రి దానం నాగేందర్ నామినేషన్ దాఖలు చేయనున్న సందర్భంగా సంపత్ కుమార్ మీడియాతో మాట్లాడారు. విస్తృత ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ లో పునరుత్తేజాన్ని కల్పించి విజయవంతమవుతామని ఆయన స్పష్టం చేశారు. సికింద్రాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఖైరతాబాద్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి దానం నాగేందర్ విజయానికి కృషి చేస్తామని ఎంపీ నియోజకవర్గ కాంగ్రెస్ సేవాదళ్ ఇన్చార్జిగా నియమితులైన సంపత్ కుమార్ గౌడ్ అన్నారు. టిపిసిసి సేవాదళ్ చైర్మన్ మిద్దెల జితేందర్ ఆదేశాలు జారీ చేశ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పార్లమెంటరీ నియోజకవర్గంలో మరియు మండల, మున్సిపల్, నియోజకవర్గ, బూత్ స్థాయిలలో కూడా పార్టీ క్యాడర్ ను సమాయత్త పరుస్తామని, ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి విజయం సాధించే విధంగా కసరత్తు చేయడం తమ కర్తవ్యం అని స్పష్టం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ మరియు పార్టీ ఇచ్చిన ఆదేశాల నేపథ్యంలో ఎప్పటికప్పుడు ప్రజలతో మమేకమై పార్టీ క్యాడర్ ను, శ్రేణులను ఆ దిశగా సమాయత్తం చేయడమే తమ లక్ష్యం అని స్పష్టం చేశారు. సికింద్రాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గంలో ఖచ్చితంగా కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందన్న విశ్వాసాన్ని సంపత్ కుమార్ గౌడ్ వ్యక్తం చేశారు. పార్టీ నాయకత్వం విశ్వాసాన్ని వమ్ము చేయనని, తనకు అప్పగించిన బాధ్యతలను విజయవంతంగా నిర్వహిస్తామని చెప్పారు.

పార్టీ శ్రేణుల మధ్య సమన్వయాన్ని పకడ్బందీగా నిర్వహించడం ఆ దిశగా సమాయత్తం చేయడం, కాంగ్రెస్ పాజిటివ్ ప్రభంజనాన్ని ఓట్ల రూపంలో మార్చుకోవడం తమ కర్తవమని కూడా తెలిపారు. అదేవిధంగా పార్టీ పథకాలను, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక స్కీములను ఈ సందర్భంగా ప్రజలతో మమేకమై వారికి వివరించడం జరుగుతుందని చెప్పారు. ఇతర పార్టీల మాటలను నమ్మవద్దని ఆయన ప్రజలకు బహిరంగంగా విజ్ఞప్తి చేశారు.

## కోదాడ సమీపంలో
# ఘోర రోడ్డుప్రమాదం

● ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు దుర్మరణం ● అందులో నాలుగేళ్ల చిన్నారి లాస్య ● ఇద్దరు మహిళలు - ముగ్గురు పురుషులు
● గోవిందాపురం ఎల్ గ్రామంలో విషాదఛాయలు



బోనకల్, సూర్య (మేజర్ న్యూస్): విజయవాడ లోని గుణదల మేరీ మాత చర్చి లో తన మనమరాలు మొక్కు తీర్చుకోవటానికి ఓ కుటుంబం కారులో హైదరాబాదు నుంచి విజయవాడకు బయలుదేరారు. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు పురుషులు, ముగ్గురు స్త్రీలు, నలుగురు చిన్నారులు కలిసి తన యజమాని కారు నెంబర్ టిఎస్ 09 ఎఫ్ఎఫ్ 7540 లో బయలుదేరారు. వీరి కారు కోదాడ సమీపంలోనే దుర్గాపురం స్టేజి దగ్గర ఆగి ఉన్న లారీని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఓ చిన్నారి ముగ్గురు పురుషులు, ఇద్దరు మహిళలు అక్కడికక్కడే మృతి చెందారు. మరో మహిళ, ముగ్గురు చిన్నారులు ప్రమాదం నుంచి బయటపడ్డారు. మృతులలో గోవిందాపురం ఎల్ గ్రామానికి చెందినవారు నలుగురు కాగా, కోదాడ మండలం చిమిర్యాలకు చెందిన మరో ఇద్దరు ఉన్నారు. బంధువులు తెలిపిన వివరాల ప్రకారం... మండల పరిధిలోని గోవిందాపురం ఎల్ గ్రామానికి చెందిన నల్లమల రామచంద్రావు, అతని భార్య మాణిక్యం, తనయుడు కృష్ణంరాజు, కోడలు స్వర్ణ కుమారి పదేళ్ల క్రితం జీవనోపాధి కోసం హైదరాబాదు వెళ్లారు. హైదరాబాదులో రామచంద్రావు వాచ్ మెన్ గా మాణిక్యం ఇళ్లల్లో పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. కుమారుడు కృష్ణంరాజు, కోడలు స్వర్ణకుమారి కూడా ఇళ్లల్లో పనులు చేసుకొని జీవిస్తున్నారు. అత్త,మామ హైదరాబాదులో ఉండటంతో కోదాడ మండలం చిమిర్యాలకు చెందిన అల్లుడు జిల్లా శ్రీకాంత్ కుమార్తె నాగమణి కుటుంబం బ్రతుకుతెరువు కోసం హైదరాబాదు వెళ్లారు. అల్లుడు శ్రీకాంత్ ప్రైవేటు వ్యక్తుల వద్ద కారు డ్రైవర్ గా పనిచేస్తున్నారు. నాగమణి కూడా ఇళ్లల్లో ఇంటి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు.

కృష్ణంరాజుకు కౌశిక్, కార్తీక్ అను ఇద్దరు కుమారులు ఉన్నారు. అల్లుడు జిల్లా శ్రీకాంత్ కు రెండేళ్ల లావణ్య, నాలుగేళ్ల లాస్య ఉన్నారు. వీరందరూ హైదరాబాదులోనే జీవనం కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో వీరందరూ మనవరాలు లావణ్యకు చెవులకు పోగులు కుట్టించేందుకు హైదరాబాదు నుండి విజయవాడలోని గుణదలకు బయలుదేరారు. గురువారం ఐదున్నర గంటల సమయంలో కోదాడ సమీపంలోనే దుర్గాపురం స్టేజి వద్ద ఆగి ఉన్న లారీ నెంబర్ టీఎస్ 05 యు సి 1389 ని కారు అతివేగంగా వచ్చి ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో రామచంద్రావు (45), మాణిక్యం (40), కృష్ణంరాజు (25), స్వర్ణకుమారి (23) శ్రీకాంత్ (30) చిన్నారి లాస్య (4) అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. శ్రీకాంత్ భార్య నాగమణి, చిన్న కుమార్తె లావణ్య, కృష్ణంరాజు కుమారులు కౌశిక్, కార్తీక్ గాయాల పాలయ్యారు. నాగమణి కి మాత్రం తీవ్ర గాయాలయ్యాయి. తొలుత వీరిని కోదాడలోనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. నాగమణి పరిస్థితి అక్కడ విషమంగా ఉండటంతో ఖమ్మంలోనే కిమ్స్ ఆస్పత్రికి బంధువులు తరలించారు. కౌశిక్, కార్తీక్ కోదాడ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య చికిత్స పొందుతున్నారు. లావణ్య కు స్వల్ప గాయాలు మాత్రమే కావటంతో ప్రాథమిక చికిత్స అనంతరం బంధువులు ఇంటికి తీసుకెళ్లారు. కౌశిక్, కార్తీక్, లావణ్య కు ఎటువంటి ప్రాణాపాయం లేదని వైద్యులు తెలిపారు. మృతదేహాలను కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదానికి కారణం కారు అతివేగం, డ్రైవర్ నిద్రమత్తే కారణమని కోదాడ టౌన్ సిఐ రాము తెలిపారు.

# బిజెపిపైనే ఛార్జ్ షీట్ పెట్టే దమ్ముందా

● మోడీ ప్రధాని అయ్యాక 11వ స్థానంలో ఉన్న భారత్ 5వ స్థానంలోకి వచ్చింది
● బిజెపికి 12 సీట్లు రావడం ఖాయం ● రేవంత్ రెడ్డిపైనే ప్రజలు చార్జిషీట్ తెరుస్తారు ● ఈటల రాజేందర్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఛార్జిషీట్ రిలీజ్ చేయాల్సింది మీరు కాదు మీ మీద తెలంగాణ ప్రజలు చార్జ్ షీట్ రిలీజ్ చెయ్యాలని మల్కాజ్గిరి బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ అన్నారు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన గురువారం పలు ప్రాంతాల్లో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మోదీమీద, బీజేపీ మీద ఎందుకీ ఛార్జిషీట్ ఎందుకని ప్రశ్నించారు. 370 ఆర్టికల్ రద్దు చేసి ప్రాణాలు కాపాడి, జమ్మూ కాశ్మీర్ కు శాంతి నెలకొల్పినందుకా చార్జీ షీట్. భారత ప్రజల విశ్వాసం మేరకు రామమందిరం నిర్మించి ఇచ్చినందుకా చార్జ్ షీట్. పేదవారికి సొంత ఇంటి కల నెరవేరుస్తూ 4 కోట్ల ఇల్లు కట్టినందుకా చార్జ్ షీట్. మీరు చార్జ్ షీట్ పెట్టాల్సింది కేసీఆర్ మీద పెట్టు బిడ్డ. మా మీద ఏమని పెడతావు అని ప్రశ్నించారు. భారతదేశం సగర్వంగా నిలబడినందుకా ఎందుకు ఛార్జిషీట్ ? మోదీకి అమెరికా రెడ్ కార్పెట్ వేసినందుకా చార్జిషీట్ ? ఉక్రెయిన్, రష్యా యుద్ధం ఆపి మనపిల్లలను తీసుకొని వచ్చినందుకా ఛార్జెషీట్ ? మీపాలనా కాలంలో దేశం ప్రపంచ బ్యాంక్ ముందు చేయిచాచి నిలబడింది.

మోదీ వచ్చాక ప్రపంచ ఆర్థిక స్థానంలో 11 వ స్థానం నుండి 5 వ స్థానానికి వచ్చింది అందుకా ఛార్జిషీట్ ? గ్రామాలాల్లో లైట్లు, సిమెంట్ రోడ్లు, కడుతున్న గ్రామపంచాయితీ బిల్డింగ్స్, పెరుగుతున్న చెట్లకు డబ్బులు ఇచ్చింది కేంద్రం. చివరికి సిబ్బందికి జీతాలు కూడా కేంద్రమే ఇస్తున్నందుకా ఛార్జిషీట్ ? తురుంఖాన్ అని చెప్పిన కేసీఆర్ నే లక్ష రూపాయల రుణమాఫీ చెయ్యలేదు నిరుద్యోగ భృతి ఇవ్వలేక పోయారు. అవే చేయలేనప్పుడు రేవంత్ రెడ్డి లక్ష కోట్ల విలువైన హామీలు ఎలా నెరవేరుస్తారు. తెలంగాణ ఆర్థిక పరిస్థితిమీద సోయిలేకుండా హామీలు ఇచ్చారా ? సీఎం అవుతా అని అనుకోలేదు అందుకే అన్ని హామీలు ఇచ్చారు. మనలను గోల్ మాల్ చేసిన రేవంత్ ను ఇప్పుడు గోల్మాల్ చెయ్యాలి. వరంగల్ గడ్డ మీద ఎగిరేది కాషాయ జెండా. 12 సీట్లుబీజేపీ గెలుస్తుందని, 40 సీట్లున్న రాహుల్ ప్రధాని అయ్యేదిలేదు. 543 సీట్లలో 280 రావాలి కాంగ్రెస్ దేశవ్యాప్తంగా 280 సీట్లలోనే పోటీ నే చేయడం లేదు మరి ఎలా ప్రధాని అవుతారు. ఈ రాష్ట్రంలో మళ్ళీ ఏ ఎన్నిక జరిగినా గెలిచేది బీజేపీ. రాబోయే కాలంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిది బీజేపీనే.

# ముగిసిన నామినేషన్ల పర్వం

## రికార్డు స్థాయిలో దాఖలైన నామినేషన్‌లు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి, హైదరాబాద్: రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల గడువు ముగిసింది. మొత్తం 17 లోక్సభ స్థానాలకు గానూ దాదావు 700 మంది వరకు నామినేషన్లు దాఖలు చేశారు. లోక్సభ ఎన్నికల సమరంలో ఓ కీలక ఘట్టం ముగిసింది. నేటితో నామినేషన్ల గడువు పూర్తయింది. ఎంతో కీలకమైన ఈ ఘట్టానికి ఈ నెల 18న నోటిఫికేషన్ వెలువడగా, అదే రోజు నుంచి నామినేషన్లు ప్రారంభమయ్యాయి.

మొత్తం 17 స్థానాల్లో బుధవారం వరకు 603 మంది పోటీలో నిలవగా, చివరి రోజైన నేడు పెద్దఎత్తున నామినేషన్లు దాఖలయ్యాయి. నామినేషన్ల దాఖలుకు గడువు ముగియడంతో రేపటి నుంచి పరిశీలన జరగనుంది. 29న ఉపసంహరణ గడువుగా నిర్ణయించారు. మరోవైపు కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నికకూ నామినేషన్ల గడువు ముగిసింది. 17 ఎంపీ స్థానాలు, ఒక ఎమ్మెల్యే స్థానానికి మే 13న ఎన్నికలు జరగనుండగా, జూన్ 4న ఫలితాలు వెల్లడి కానున్నాయి.

# తెలంగాణ గడ్డ మీద హోరా హోరీ








## నువ్వా నేనా అని పోటీ పడుతున్న మూడు పార్టీలు

## గెలుపెవ్వరిదోనని సర్వత్రా ఉత్కంఠ

తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న పార్లమెంట్ సార్వత్రిక ఎన్నికల్లో త్రిముఖ పోరు నెలకొంది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధానంగా కాంగ్రెస్ బిఆర్ఎస్ ల మధ్య ప్రధాన పోటీగా ఉండగా బిజెపి మూడవ స్థానానికి పరిమితమైంది. అయితే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత భారత రాష్ట్ర సమితి మూడవ స్థానానికి పరిమితమయ్య అవకాశాలు కనిపిస్తున్నాయి. అనూహ్యంగా భారతీయ జనతా పార్టీ పుంజుకున్నట్లు కనిపిస్తోంది. అయినప్పటికీ కాంగ్రెస్ బిజెపిల మధ్య పోరు హెూరాహెూరీగా ఉన్నప్పటికీ కొన్ని ప్రాంతాల్లో రెండవ స్థానంలో బిఆర్ఎస్ ఉండే అవకాశాలు కనిపిస్తున్నాయి. మొత్తానికి ఎంపీ ఎన్నికల్లో మూడు ప్రధాన పార్టీలు పోటీపడే అవకాశాలు కనిపిస్తున్నాయి. గత ఎన్నికలను పోలిస్తే ఈ ఎంపీ ఎన్నికల్లో రెండు జాతీయ పార్టీలు ప్రధానంగా స్కోర్ చేస్తూ భారత రాష్ట్ర సమితి అధికారాన్ని కోల్పోయిన నిరాశ ఒకవైపు, మేడిగడ్డ పిల్లర్ కుంగి కాలేశ్వరం ప్రాజెక్టు పై జరుగుతున్న ఆరోపణలు కొనసాగుతున్నాయి. మాజీ సీఎం కేసీఆర్ కుమార్తె కల్వకుంట్ల కవిత ఢిల్లీ లిక్కర్ కేసులో అరెస్టై బీహార్ జైల్లో ఉండడంతో ఆ పార్టీ శ్రేణులు దిగమింగాలేకపతున్నారు. ఫలితంగా ఎంపీ ఎన్నికల్లో బిఆర్ఎస్ మూడో స్థానంలో ఉండే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో వచ్చే నెలలో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో ఏ పార్టీ ఎన్ని సీట్లు గెలుచుకుంటుందో తెలియాలంటే వేచి చూడాల్సిందే మరి.

### అదిలాబాద్



ఆత్రం సుగుణ
కాంగ్రెస్

గోడెం నగేష్
బిజెపి

ఆత్రం సక్కు
బిఆర్ఎస్

### భువనగిరి



చామల కిరణ్ కుమార్ రెడ్డి
కాంగ్రెస్

బూర నర్సయ్య గౌడ్
బిజెపి

క్యామ మల్లేష్
బిఆర్ఎస్

### నల్గొండ



కుందూరు రఘువీర్ రెడ్డి
కాంగ్రెస్

కంచర్ల కృష్ణారెడ్డి
బిజెపి

శానంపూడి సైదిరెడ్డి
బిఆర్ఎస్

### కరీంనగర్



వెలిచాల రాజేందర్ రావు
కాంగ్రెస్

బండి సంజయ్ కుమార్
బిజెపి

వినోద్ కుమార్
బిఆర్ఎస్

### పెద్దపల్లి



గడ్డం వంశీకృష్ణ
కాంగ్రెస్

గోమాస శ్రీనివాస్
బిజెపి

కొప్పుల ఈశ్వర్
బిఆర్ఎస్

### మెదక్:



నీలం మధు ముదిరాజ్
కాంగ్రెస్

ఏం రఘునందన్ రావు
బిజెపి

వెంకటరామిరెడ్డి
బిఆర్ఎస్

### జహీరాబాద్



సురేష్ కుమార్ షెట్కార్
కాంగ్రెస్

బివి పాటిల్
బిజెపి

గాలి అనిల్ కుమార్
బిఆర్ఎస్

### మహబూబ్ నగర్



వంశీచంద్ రెడ్డి
కాంగ్రెస్

డీకే అరుణ
బిజెపి

మన్నే శ్రీనివాస్ రెడ్డి
బిఆర్ఎస్

### నిజామాబాద్:



జీవన్ రెడ్డి
కాంగ్రెస్

ధర్మపురి అరవింద్
బిజెపి

బాజిరెడ్డి గోవర్ధన్
బిఆర్ఎస్

### నాగర్ కర్నూల్:



మల్లు రవి
కాంగ్రెస్

పోతుగంటి భరత్ ప్రసాద్
బిజెపి

ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్
బిఆర్ఎస్

### చేవెళ్ల:



రంజిత్ రెడ్డి
కాంగ్రెస్

కొండా విశ్వేశ్వర్ రెడ్డి
బిజెపి

కాసాని జ్ఞానేశ్వర్
బిఆర్ఎస్

### ఖమ్మం:




రామ సహాయం రాఘవరెడ్డి
కాంగ్రెస్

తాండ్ర వినోద్ రావు
బిజెపి

నామా నాగేశ్వరరావు
బిఆర్ఎస్

### మల్కాజ్ గిరి:



పట్నం సునీత మహేందర్ రెడ్డి
కాంగ్రెస్

ఈటల రాజేందర్
బిజెపి

రాగిడి లక్ష్మారెడ్డి
బిఆర్ఎస్

### సికింద్రాబాద్:



దానం నాగేందర్
కాంగ్రెస్

గంగాపురం కిషన్ రెడ్డి
బిజెపి

టీ పద్మారావు గౌడ్
బిఆర్ఎస్

### వరంగల్:



కడియం కావ్య
కాంగ్రెస్

ఆరూరి రమేష్
బిజెపి

మారపల్లి సుధీర్ కుమార్
బిఆర్ఎస్

### హైదరాబాద్



వలయుల్లా సమీర్
కాంగ్రెస్

కొంపెల్ల మాధవి లత
బిజెపి

గడ్డం శ్రీనివాస్ యాదవ్
బిఆర్ఎస్

అసదుద్దీన్ ఓవైసీ
(ఎంఐఎం)



### మహబూబాబాద్



బలరాం నాయక్
కాంగ్రెస్

సీతారాం నాయక్
బిజెపి

మాలోత్ కవిత
బిఆర్ఎస్




## టీ20 బ్రాండ్ అంబాసిడర్‌గా పరుగుల చిరుత ఉసెన్ బోల్ట్

టీ20 ప్రపంచకప్ 2024 ప్రచారకర్తగా జమైకన్ పరుగుల చిరుత, 8 టైమ్ ఒంపిక్ గోల్డ్ మెడలిస్ట్ ఉసెన్ బోల్ట్ను అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్(ఐసీసీ) నియమించింది. అమెరికా, వెస్టిండీస్ల వేదికగా జూన్ 1 నుంచి 29 వరకు టీ20 ప్రపంచకప్ 2024 జరగనున్న విషయం తెలిసిందే. ఇక ప్రపంచవ్యాప్తంగా టీ20 ప్రపంచకప్ 2024కు ఆదరణ తీసుకొచ్చేందుకు వరల్డ్ బెస్ట్ స్ప్రింటర్ అయిన ఉసెన్ బోల్ట్ను ఐసీసీ ప్రచార కర్తగా ఎంచుకుంది. స్ప్రింటర్గా ఉసెన్ బోల్ట్ సంచలన రికార్డులు నమోదు చేశాడు. 2016 రియో ఒలింపిక్స్లో మూడు విభాగాల్లో గోల్డ్ మెడల్స్ సాధించి.. ట్రిపుల్ ట్రిపుల్ రికార్డు నమోదు చేశాడు.

2008 బీజింగ్ ఒలింపిక్స్తో కెరీర్ ప్రారంభించిన ఉసెన్ బోల్ట్.. 100 మీటర్లు, 200 మీటర్లు, 4100 మీటర్ల రిలే విభాగాల్లో బంగారు పతకాలు సాధించాడు. 9.58 సెకన్లలోనే 100 మీటర్లు, 19.19 సెకన్లలోనే 200 మీటర్లు, 36.84 సెకన్లలోనే 4100 మీటర్ల రేసును పూర్తి చేసి ఛాంపియన్గా నిలిచాడు. టీ20 ప్రపంచకప్ జూన్ 1 నుంచి 18 వరకు గ్రూప్ స్టేజ్ మ్యాచ్లు జరగనున్నాయి. నాలుగు గ్రూప్లో టాప్-2లో నిలిచిన జట్లు సూపర్-8కు అర్హత సాధిస్తాయి. జూన్ 19 నుంచి 24 వరకు సూపర్ 8 మ్యాచ్లు జరుగుతాయి.

టాప్-4లో నిలిచిన జట్లు జూన్ 26(గయానా), 27(ట్రినిడాడ్) తేదిల్లో సెమీఫైనల్ మ్యాచ్లు ఆడుతాయి. జూన్ 29న బార్బోడస్ వేదికగా ఫైనల్ మ్యాచ్ జరగనుంది. భారత్ తమ తొలి మ్యాచ్ను జూన్ 5న ఐర్లాండ్తో న్యూయార్క్ వేదికగా ఆడనుంది. జూన్ 9న దాయాదీ పాకిస్థాన్తోనే న్యూయార్క్ వేదికగా భారత్ అమీతుమీ తేల్చుకోనుంది. మరో వారం రోజుల్లో భారత ప్రపంచకప్ జట్టును ప్రకటించే అవకాశం ఉంది.



# ఆర్‌సిబికి గుడ్ న్యూస్

### ప్లే ఆఫ్‌కు ఇలా ఈజీగా చేరొచ్చు

ఐపీఎల్లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు పవర్ఫుల్ టీమ్. కానీ ఒక్కసారి కూడా కప్ అందుకోలేదు. గత 16 సీజన్లలో ఎనిమిది సార్లు ప్లేఆఫ్స్కు చేరింది. దానిలో మూడు సార్లు ఫైనల్కు దూసుకెళ్లింది. మిగిలిన సీజన్లలో గ్రూప్ దశకే పరిమితమైంది. ప్రస్తుత 17వ సీజన్లో టైటిల్ను అందుకోవాలని కసిగా బరిలోకి దిగింది. కానీ పాయింట్ల పట్టికలో అట్టడుగన నిలిచింది. ఎనిమిది మ్యాచ్లో కేవలం ఒకే ఒక్క విజయం సాధించింది. మిగిలిన్నింట్లో ఓటమిపాలైంది. పాయింట్ల పరంగానే కాకుండా నెట్ రన్ రేట్లోనూ ఆర్సీబీది బ్యాంక్ బెంచే. ఈ స్థితిలో ఉన్న బెంగళూరు ప్లేఆఫ్స్కు చేరుతుందా అంటే ఎవరైనా అసాధ్యమే అని అంటారు. కానీ ఆ జట్టుకు నెట్రన్రేటుతో సంబంధం లేకుండా తదుపరి దశకు వెళ్లే అవకాశాలు ఉన్నాయి. అంతేగాక మూడో స్థానంతోనూ గ్రూప్ స్టేజ్ను ముగించివచ్చు. టైటిల్ కలను ఈ సీజన్లోనే నెరవేర్చుకునే ఛాన్స్లు ఉన్నాయి.

ఈ సీజన్లో గ్రూప్ స్టేజ్లో ఆర్సీబీ ఇంకా ఆరు మ్యాచ్లు ఆడాలి. వాటన్నింట్లో గెలిస్తే 14 పాయింట్లు సాధిస్తుంది. అలా సాధిస్తే నెట్రన్ రేటుతో సంబంధం లేకుండా ప్లేఆఫ్స్కు వెళ్లొచ్చు. అయితే అప్పుడు టాప్-2 లేదా టాప్-3 జట్లపై ఆర్సీబీ ఆధారపడాల్సి ఉంటుంది. రాజస్థాన్ రాయల్స్, కోల్కతా నైట్ రైడర్స్, సన్రైజర్స్ హైదరాబాద్ తమ మిగిలిన మ్యాచ్లో విజయాలు సాధిస్తే ఆర్సీబీకి ఎంతో కలిసొస్తుంది. రాజస్థాన్ ఇంకా ఆరు మ్యాచ్లు ఆడాలి. వాటిలో ఆర్ఆర్ నాలుగింట్లో గెలవాలి. అలాగే కేకేఆర్, ఎస్ఆర్హెచ్ తమ మిగిలిన ఏడు మ్యాచ్లో అయిదింట్లో విజయం సాధించాలి. అప్పుడు ఆర్ఆర్ 22 పాయింట్లు, కోల్కతా, హైదరాబాద్ చెరో 20 పాయింట్లతో టాప్-3లో ఉంటాయి. అలాంటి స్థితిలో ఆర్సీబీ 14 పాయింట్లు సాధిస్తే.. మిగిలిన జట్లు 12 పాయింట్లు కంటే ఎక్కువ సాధించలేవు. ఎందుకంటే ఈ నాలుగు జట్లు గెలిస్తే.. మిగిలిన జట్లు ఓడిపోవాల్సిందే కదా. ఆర్సీబీ మూడో స్థానానికి కూడా వెళ్లే అవకాశాలు ఉన్నాయి.

అలా జరగాలంటే కేకేఆర్, సన్రైజర్స్ ఫామ్ కోల్పోవాలి. మిగిలిన ఏడు మ్యాచ్లో ఈ రెండు జట్లు కేవలం ఒక్క విజయమే సాధించాలి. మరోవైపు లక్నో సూపర్ జెయింట్స్ తమ ఆరు మ్యాచ్లో అయిదు గెలవాలి. అప్పుడు రాజస్థాన్తో లక్నో టాప్-2కి వెళ్తుంది. ఆర్సీబీ 14 పాయింట్లు సాధిస్తే.. మిగిలిన జట్లు అన్నీ 12 పాయింట్లతో ముగిస్తాయి. ఆర్సీబీ 12 పాయింట్లతో కూడా ప్లేఆఫ్స్కు వెళ్లొచ్చు. కానీ అది మిగిలిన జట్ల ఫలితాలపై ఆధారపడి ఉంటుంది. కాబట్టి ఆర్సీబీ అభిమానులు 'ఈ సాలా కప్ నమదే' అనే నినాదాన్ని ఇంకా కొనసాగించవచ్చు.

# సన్ రైజర్స్ టార్గెట్ 207 రన్స్

### 56 పరుగులకే 4 వికెట్లు డౌన్





సొంతగడ్డ హైదరాబాదులో ఇవాళ సన్ రైజర్స్ జట్టు రాయల్ చాలెంజర్స్ బెంగళూరుతో తలపడుతోంది. ఈ మ్యాచ్ లో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఆర్సీబీ నిర్ణీత 20 ఓవ్లలో 7 వికెట్లకు 206 పరుగులు చేసింది. విరాట్ కోహ్లీ 51, కెప్టెన్ డుప్లెసిస్ 25, రజత్ పాటిదార్ 50, కామెరాన్ గ్రీన్ 37 పరుగులు చేశారు. సన్ రైజర్స్ హైదరాబాద్ బౌలర్లలో జయదేవ్ ఉనద్కట్ 3, టి.నటరాజన్ 2, కెప్టెన్ కమిన్స్ 1, మార్కండే 1 వికెట్ తీశారు. అనంతరం 207 పరుగుల విజయలక్ష్యంతో బరిలో దిగిన సన్ రైజర్స్ కు ఆదిలోనే ఎదురుదెబ్బ తగిలింది. సూపర్ ఫామ్ లో ఉన్న ఓపెనర్ ట్రావిస్ హెడ్ తొలి ఓవర్లోనే వెనుదిరిగాడు.

కేవలం 1 పరుగు చేసిన హెడ్... పార్ట్ టైమ్ స్పిన్నర్ విల్ జాక్స్ బౌలింగ్ లో షాట్ కొట్టే ప్రయత్నంలో అవుటయ్యాడు. మరో ఓపెనర్ అభిషేక్ శర్మ దూకుడుగా ఆడుతూ 13 బంతుల్లో 31 పరుగులు చేశాడు. అభిషేక్ 3 ఫోర్లు, 2 సిక్సులు కొట్టాడు. పేసర్ యశ్ దయాళ్ బౌలింగ్ లో భారీ షాట్ కు ప్రయత్నించి పెవిలియన్ చేరాడు. ఆ తర్వాత కాసేపటికే ఐడెన్ మార్ క్రమ్ (7) కూడా వెనుదిరగడంతో సన్ రైజర్స్ మూడో వికెట్ కోల్పోయింది. క్లాసెన్ వచ్చీ రావడంతోనే ఓ సిక్స్ బాదాడు. మరో సిక్స్ కొట్టే యత్నంలో అవుటయ్యాడు. ప్రస్తుతం సన్ రైజర్స్ స్కోరు 5 ఓవర్లలో 4 వికెట్లకు 56 పరుగులు.

# సన్‌రైజర్స్‌ను చూస్తే భయమేస్తోంది- వసీమ్ అక్రమ్



సన్రైజర్స్ హైదరాబాద్ విధ్వంసానికి టీ20 క్రికెట్ రూపురేఖలు మారిపోతున్నాయి. బ్యాటర్ల ఊచకోతను చూసి అభిమానులతో పాటు మాజీ క్రికెటర్లు ప్రత్యర్థి బౌలర్లపై జాలి చూపిస్తున్నారు. ఈ సీజన్లో తెలుగు టీమ్ బ్యాటర్లు ఆకాశమే హద్దుగా చెలరేగుతున్న విషయం తెలిసిందే. ఆర్సీబీ 11 ఏళ్ల 262 స్కోరు రికార్డును రోజుల వ్యవధిలోనే సన్రైజర్స్ ఏకంగా మూడు సార్లు బ్రేక్ చేసింది. ఈ రికార్డును చూస్తేనే విధ్వంసం తెలిసిపోతుంది. టాప్ స్కోరర్ జట్టుగా పేరు ఉన్న ఆర్సీబీపైనే 287 పరుగుల రికార్డు స్కోరు చేసింది. బలమైన ముంబై ఇండియన్స్ను (277 రన్స్) ఎస్ఆర్హెచ్ వదిలిపెట్టలేదు. గత మ్యాచ్లో ఢిల్లీ క్యాపిటల్స్పై (266 పరుగులు) విరుచుకుపడింది. ఇవాళ సొంతమైదానంలో ఉప్పల్ వేదికగా ఆర్సీబీతో తెలుగు టీమ్ తలపడనుంది. ఈ రోజు ఎలాంటి ప్రపంచ రికార్డులను నమోదు చేస్తుందనే ఉత్కంఠ అందరిలో మొదలైంది. అయితే పాకిస్థాన్ దిగ్గజ బౌలర్ వసీమ్ అక్రమ్ సన్రైజర్స్ హైదరాబాద్ను కొనియాడుతూ కీలక వ్యాఖ్యలు చేశాడు. బ్యాటింగ్ చట్టవిరుద్ధమని, సన్రైజర్స్ జట్టుకు తాను బౌలింగ్ చేయనందుకు చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నాడు. ప్రస్తుత ప్రపంచ లీగుల్లో ఎస్ఆర్హెచ్ను మించిన భీకర బ్యాటింగ్ లైనప్ ఏ జట్టుకూ లేదని వసీమ్ అక్రమ్ తెలిపాడు. అయిదు ఓవర్లలో 100 పరుగులు చేస్తోంది. ఇది చట్ట విరుద్ధం. ప్రత్యర్థి ఫుల్ టాస్ బంతుల్ని వేస్తున్నా ఇది అసాధ్యమే. ఈ ఫార్మాట్లో బౌలర్లను చూస్తే బాధేస్తోంది. కానీ విధ్వంసం జరుగుతోంది. బౌలర్లు కాస్త భిన్నంగా ఆలోచించాలి. ఏది ఏమైనప్పటికీ 5 ఓవరల్లో 100 పరుగులు చేయడమనేది అవాస్తవంగా అనిపిస్తోంది. "ఆస్ట్రేలియన్ల ఆటను మనం ఇష్టపడుతుంటాం. ఫాస్ట్ బౌలర్ కమిన్స్ జట్టును నడిపించడంతో ఇలా జరుతుందని చెప్పలేం. షాహిన్ అఫ్రిది కూడా జట్టుకు సారథిగా ఉన్నాడు. కానీ ఇక్కడ ఎస్ఆర్హెచ్ జట్టులో ట్రావిస్ హెడ్తో పాటు ప్రమాదకర బ్యాటర్లు ఉన్నారు. ప్రపంచ లీగ్ క్రికెట్లో సన్రైజర్స్ను మించి భయపెట్టే టీమ్ లేదు. ఇక టీ20 క్రికెట్లో హెన్రిచ్ క్లాసెన్ నా ఫేవరేట్ ప్లేయర్. అతడు ఏ బంతినైనా సిక్సర్గా మలచగలడు. అబ్దుల్ సమద్ గ్రేట్ ఫినిషర్. అందుకే టాప్లో ఉంటుంది. కమిన్స్ జట్టును శాంతంగా నడిపిస్తున్నాడు.

# హెచ్‌ఆర్‌ఎస్‌కు భయపడి సంచలన నిర్ణయం: ధోనీ మైండ్ గేమ్?

గత సీజన్లో సన్రైజర్స్ హైదరాబాద్తో మ్యాచ్ అంటే ప్రత్యర్థి జట్లు ప్రత్యేకంగా ప్రణాళికలేమి రచించలేదు. నెట్ రన్ రేటు ఎంతమేర సంపాదించుకోవచ్చనే ఆలోచనలతోనే బరిలోకి దిగేవారు. కానీ ఐపీఎల్-2024లో అంటే ప్రతర్థి వెన్నులో వణుకు వుడుతోంది. విజయం గురించి ఆలోచించకుండా పరువు పోకుంటే చాలు అనే రీతిలో ఇతర జట్లు భావించే పరిస్థితి తలెత్తింది. ఎస్ఆర్హెచ్ ఇన్నింగ్స్లో ప్రత్యర్థి బౌలర్ ఓవర్కు 12 పరుగులు ఇస్తే, అతడు కట్టుదిట్టంగా బౌలింగ్ చేశాడనే మెచ్చుకునే పరిస్థితి వచ్చింది. హైదరాబాద్ బ్యాటింగ్లో ఓవర్కు కనీసం పది పరుగులు రావడం కామన్గా మారింది. అంతలా మన తెలుగు టీమ్ చెలరేగుతోంది. ఆర్సీబీ 11 ఏళ్ల 262 స్కోరు రికార్డును రోజుల వ్యవధిలోనే సన్రైజర్స్ ఏకంగా మూడు సార్లు బ్రేక్ చేసింది. టాప్ స్కోరర్ జట్టుగా పేరు ఉన్న ఆర్సీబీపైనే 287 పరుగుల రికార్డు స్కోరు చేసింది. బలమైన ముంబై ఇండియన్స్ను (277 రన్స్) కూడా ఎస్ఆర్హెచ్ వదిలిపెట్టలేదు. గత మ్యాచ్లో ఢిల్లీ క్యాపిటల్స్పై (266 పరుగులు) విరుచుకుపడింది. దీంతో హైదరాబాద్ జట్టుతో ఆదివారం చెపాక్ వేదికగా జరగనున్న మ్యాచ్కు చెన్నై సూపర్ కింగ్స్ ఇప్పుడే ప్రణాళికలు రచించడం మొదలుపెట్టింది. రికార్డులు సమర్పించుకోకుండా బ్యాటర్లను కంట్రోల్ చేయాలని చూస్తోంది.



పరుగులు కట్టడి చేస్తూనే ఆదిలోనే సన్రైజర్స్ వికెట్లు తీయాలని ప్లాన్ చేస్తోంది. దాని కోసం తుదిజట్టులో భారీ మార్పులు చేయాలనుకుంటుంది. విదేశీ స్టార్ ఆటగాళ్లు ముస్తాఫిజుర్, డారిల్ మిచెల్ను పక్కనపెట్టాలని భావిస్తోంది. పవర్ప్లేలో ముస్తాఫిజుర్ మెరుగైన ప్రదర్శన చేస్తున్నప్పటికీ డెత్ ఓవర్లలో తేలిపోతున్నాడు. మరోవైపు మిచెల్ ఇంకా ఫామ్ను అందుకోలేకపోతున్నాడు.

దీంతో వారిద్దరిని తప్పించాలని సీఎస్కే భావిస్తోంది. గత సీజన్లో ధోనీ వ్యూహాలను అమలు చేయాలని చెన్నై నయా కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. వికెట్ టేకర్ తీక్షణ పరుగులు సమర్పించుకున్నప్పటికీ గత సీజన్లో ధోనీ అతన్ని జట్టులో నుంచి తప్పించలేదు. తీక్షణను మాత్రమే కాదు, ఆటగాళ్లను నమ్మి తుదిజట్టును మహీ అలానే కొనసాగించాడు. కానీ రుతురాజ్ జట్టులో క్రమం తప్పకుండా మార్పులు చేస్తున్నాడు. ఇది బెడిసికొట్టింది. దీంతో ధోనీ తరహాలోనే తీక్షణను జట్టులో కొనసాగించాలని రుతురాజ్ ప్లాన్ చేస్తున్నాడు. పవర్ప్లే బాధ్యతలను తీక్షణ, దీపక్ చాహర్కు అప్పగించాలని, డెత్ ఓవర్లలో పతిరనా, తుషార్ దేశ్పాండేలను ఉపయోగించుకోవాలని సీఎస్కే ప్రణాళికలు రచిస్తోంది. అలాగే హైదరాబాద్ బౌలర్లు జయదేవ్ ఉనద్కత్, నటరాజన్ ఎడమ చేతి వాటం పేసర్లు కావడంతో మొయిన్ అలీని తుదిజట్టులో ఉంచాలని భావిస్తోంది. లెఫ్ట్ హ్యాండెడ్ బ్యాటర్ అలీ లెఫ్ట్ ఆర్మ్ ఫాస్ట్ బౌలర్లను దీటుగా ఎదుర్కోగలడు.



### చాహల్‌ను వదులుకోవడం

# బెంగళూరు చేసిన ప్రధాన తప్పు

భారత్లో దక్షిణాఫ్రికా దిగ్గజ క్రికెటర్ ఏబీ డివిలియర్స్కు ఎంతో ఆదరణ ఉంది. ఐపీఎల్తో మన క్రికెట్ ప్రేక్షకులకు డివిలియర్స్ ఎంతో దగ్గరయ్యాడు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కోసం అతను పోరాడిన తీరు అందర్నీ ఆకట్టుకుంది. ఆర్సీబీ విజయాల కోసం విరాట్ కోహ్లితో కలిసి మిస్టర్ 360 ఎన్నో అద్భుత పోరాటాలు చేశాడు. కళ్లుచెదిరే క్యాచ్లు, స్టేడియం అవతల పడేలా భారీ సిక్సర్లతో అలరించాడు. అయితే 2021 సీజన్ ముగిసిన అనంతరం ఆర్సీబీకి డివిలియర్స్ అనూహ్యంగా గుడ్బై చెప్పాడు. జట్టుకు దూరమైనప్పటికీ ఆర్సీబీపై ప్రేమను కొనసాగిస్తున్నాడు. బెంగళూరు టీమ్ మేనేజ్మెంట్ పిలిస్తే జట్టుతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నానని ఇప్పటికీ పలుసార్లు చెప్పాడు. అయితే స్పిన్నర్ యుజువేంద్ర చాహల్ను ఆర్సీబీ విడిచిపెట్టినప్పుడు గుండె బద్దలైనట్లుగా అనిపించిందని డివిలియర్స్ పేర్కొన్నాడు. చాహల్ను వదులుకోవడం బెంగళూరు చేసిన ప్రధాన తప్పు అని మిస్టర్ 360 పరోక్షంగా వెల్లడించాడు. ఇటీవల ముంబై ఇండియన్స్-రాజస్థాన్ రాయల్స్ జరిగిన మ్యాచ్లో చాహల్ 200 వికెట్ల మార్కును అందుకున్న నేపథ్యంలో డివిలియర్స్ మాట్లాడాడు. ఐపీఎల్ చరిత్రలో 200 వికెట్లు సాధించిన తొలి బౌలర్ చాహల్ చరిత్ర సృష్టించాడు.

గత సీజన్లలో కోహ్లి, డివిలియర్స్, చాహల్ కలిసి ఆర్సీబీకి చిరస్మరణీయ విజయాలు అందించిన విషయం తెలిసిందే. అయితే ఈ వికెట్ టేకర్ను ఆర్సీబీ వదిలిపెట్టడంతో రాజస్థాన్ రాయల్స్ 2022 వేలంలో రూ.6.50 కోట్లకు సొంతం చేసుకుంది. "ఐపీఎల్లో చాహల్ బంతితో డబుల్ సెంచరీ చేశాడు. లీగ్లో 200 వికెట్లను సాధించిన తొలి ప్లేయర్గా నిలిచాడు. అంతేగాక 152 ఇన్నింగ్స్లోనే అతను ఈ ఘనత అందుకోవడం ఆసక్తికర విషయం. ఆర్సీబీ చాహల్ను విడిచిపెట్టినప్పుడు గుండె బద్దలైనట్లుగా అనిపించింది. ఈ విషయాన్ని గతంలో కూడా చెప్పాను. ఆర్సీబీలో చాహల్ కీలక భాగస్వామి, ఉత్తమ బౌలర్ కూడా. ఆర్సీబీని వదిలి చాహల్ వెళ్లడం క్రేజీగా అనిపించింది" "200 వికెట్లు సాధించడం అంత ఈజీ కాదు. ఐపీఎల్ ఆల్ టైమ్ సక్సెస్ఫుల్ బౌలర్ చాహల్. కానీ అతను ఆర్సీబీలో లేడు. ఇప్పుడు రాజస్థాన్ రాయల్స్ జట్టుకు బలంగా మారాడు. రాజస్థాన్ తరఫున అద్భుతంగా ఆడుతున్నాడు. వాళ్ల విజయాల్లో కీలక పాతర పోషిస్తున్నాడు" అని డివిలియర్స్ పేర్కొన్నాడు.

# అతని వల్లే టైటిల్ చేజారింది



ఐపీఎల్ -2009 ఫైనల్లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఓటమికి గల కారణాలను అనిల్ కుంబ్లే వివరించాడు. ఆ రెండో సీజన్లో ఆర్సీబీకి కుంబ్లే సారథిగా బాధ్యతలు నిర్వహించిన సంగతి తెలిసిందే. కెప్టెన్గానే కాకుండా స్పిన్నర్గానూ కుంబ్లే సత్తాచాటాడు. డెక్కన్ ఛార్జర్స్తో జరిగిన ఫైనల్లో నాలుగు ఓవర్లలో 16 పరుగులే ఇచ్చి నాలుగు కీలక వికెట్లు పడగొట్టాడు. కుంబ్లే ధాటికి తొలుత బ్యాటింగ్ చేసిన డెక్కన్ ఛార్జర్స్ నిర్ణీత 20 ఓవర్లలో ఆరు వికెట్లకు 143 పరుగులు చేసింది. గిబ్స్ (53) టాప్ స్కోరర్. అనంతరం ఛేదనలో ఆర్సీబీ 20 ఓవర్లలో తొమ్మిది వికెట్లు కోల్పోయి 137 పరుగులే చేసి ఆరు పరుగుల తేడాతో ఓటమిపాలైంది. అయితే ఛేజింగ్ ఆఖర్లో తనకి స్ట్రైకింగ్ ఇవ్వమని రాబిన్ ఉతప్పని వేడుకున్నాని కుంబ్లే తెలిపాడు. ఆఖరి వరకు క్రీజులో నిలబడిని ఉతప్ప 15 బంతుల్లో అజేయంగా 17 పరుగులు చేశాడు. "2009 ఫైనల్ విషయాలు ఇంకా గుర్తున్నాయి. మేం ఎన్నో అవకాశాలు చేజార్చుకున్నాం. వైడ్స్, నోబాల్స్ వేశాం. ప్రవీణ్ కుమార్ అయిదు వైడ్లు వేశాడు. అయినప్పటికీ 143 పరుగుల స్కోరును మేం ఛేదించవచ్చు. అయితే రాబిన్ ఉతప్పతో ఇప్పటికీ 'ఉతప్ప నువ్వు సిక్సర్ సాధించాల్సింది' అని అంటుంటాను. కనీసం నాకు స్ట్రైకింగ్ ఇవ్వాల్సిందని చెబుతుంటాను" ఆ సమయంలో స్కూప్ షాట్ ఆడొద్దని ఉతప్పను వేడుకున్నాను. ఆఖరి ఓవర్ ఆర్పీ సింగ్ బౌలింగ్ చేశాడు. ఎదుర్కొన్న తొలి బంతిని ఉతప్ప స్కూప్కు ప్రయత్నించాడు. 'ఉతప్ప.. నువ్వు స్కూప్ ఆడేలా ఆర్పీ అవకాశం ఇవ్వడు. స్లాగ్ షాట్ ఆడేలా ట్రై చేయి' అని చెప్పాను. మూడో బంతికి కూడా ఉతప్ప అలానే చేశాడు. ఇక చాలు అని చెప్పాను. నాకు అయినా స్ట్రైకింగ్ ఇవ్వమని అన్నాను. నేనైనా స్లాగ్ చేస్తే ఏదైనా జరగొచ్చని భావించాను. కప్పు చేజార్చుకున్నాం" అని కుంబ్లే పేర్కొన్నాడు.

# టీ20 వరల్డ్ కప్‌లో ధోనీ రీ ఎంట్రి

### బీసీసీఐ మాస్టర్ ప్లాన్?



ఐపీఎల్ అనంతరం భారత ఆటగాళ్లు మహా సమరంలో తలపడనున్నారు. అమెరికా-వెస్టిండీస్ సంయుక్తంగా ఆతిథ్యం ఇస్తున్న టీ20 వరల్డ్ కప్ లక్ష్యంగా బరిలోకి దిగనున్నారు. జూన్ 2న మొదలుకానున్న ఈ మెగాటోర్నీ అదే నెల 29న ముగుస్తోంది. వన్డే ప్రపంచకప్ తృఆటిలో చేజార్చుకున్న టీమిండియా ఈ సారి కప్పు సాధించాలనే కసితో రగిలిపోతుంది. భారత్ విశ్వవిజేతగా నిలవాలని బీసీసీఐ తీవ్రంగా కృషి చేస్తోంది. పటిష్టమైన జట్టును ఎంపిక చేయాలని సెలక్టర్లకు కీలక సూచనలు చేసింది. అంతేగాక భారత మాజీ క్రికెటర్లు అభిప్రాయాలను స్వాగతిస్తోంది. వాళ్ల ఆలోచనలు పరిగణనలోకి తీసుకుంటూ చర్యలు చేపడుతోంది. అయితే వరల్డ్ కప్ ముందు బీసీసీఐ ఓ కీలక నిర్ణయాన్ని తీసుకోనుందని తెలుస్తోంది. మహేంద్ర సింగ్ ధోనీని తిరిగి టీమిండియాతో చేర్చాలని బీసీసీఐ భావిస్తున్నట్లు సమాచారం.

అయితే ఆటగాడిగా కాకుండా మెంటార్గా ధోనీకి బాధ్యతలు అందివ్వాలని చూస్తోంది. సూపర్ ఫామ్లో ఉన్న ధోనీ టీమిండియా డ్రెస్సింగ్ రూమ్లో ఉంటే భారత జట్టుకు అదనపు బలం చేకూరుతుందని భావిస్తోంది. దుబాయ్ వేదికగా జరిగిన 2021 టీ20 వరల్డ్ కప్లో టీమిండియాకు ధోనీ మెంటార్గా బాధ్యతలు నిర్వర్తించాడు. కానీ ఆ మెగాటోర్నీలో భారత్ సత్తాచాటలేకపోయింది. సెమీఫైనల్స్కు కూడా అర్హత సాధించలేకపోయింది. గ్రూప్ దశలోనే నిష్క్రమించింది. ఈ నేపథ్యంలో ధోనీ తిరిగి మెంటార్ బాధ్యతలు ఒప్పుకుంటాడా అనేది అసలు ప్రశ్న. మరోవైపు ధోనీని టీమిండియాతో చేర్చాలని బీసీసీఐ తీవ్రంగా ప్రయత్నించడానికి ప్రపంచకప్తో పాటు మరో కారణం ఉందని ప్రచారం జోరుగా సాగుతోంది. కోచ్గా రాహుల్ ద్రవిడ్ బాధ్యతలు ముగిసిన అనంతరం ధోనీకి అప్పగించాలని చూస్తోందని తెలుస్తోంది. దానికి ధోనీ ఒప్పుకోకపోతే మెంటార్గా జట్టుతో కొనసాగించి భవిష్యత్లో కోచ్ బాధ్యతలు అందివ్వాలని బీసీసీఐ ప్లాన్ చేస్తోందని సమాచారం. ద్రవిడ్ అనంతరం వీవీఎస్ లక్ష్మణ్ను కోచ్గా ఎంపిక చేసి ధోనీని ఓ పదవితో జట్టుతో కొనసాగించడమే బీసీసీఐ ప్రణాళిక అని వార్తలు వస్తున్నాయి.

# సూర్య సినిమా

## రత్నం సెన్సార్ పూర్తి



యాక్షన్ హీరో విశాల్, మాస్ డైరెక్టర్ హరి కాంబోలో హ్యాట్రిక్ కొట్టేందుకు రత్నం రాబోతోంది. ఇది వరకే ఈ ఇద్దరి కాంబోలో భరణి, పూజా వంటి యాక్షన్ మూవీస్ వచ్చి ప్రేక్షకుల్ని ఆకట్టుకున్నాయి. ఇక ఇప్పుడు మూడో సారి రత్నంతో ఈ కాంబో ఆడియెన్స్ ముందుకు రాబోతోంది. జీ స్టూడియోస్, స్టోన్ బెంచ్ ఫిల్మ్స్ సంయుక్తంగా నిర్మించిన చిత్రం రత్నం. కార్తికేయన్ సంతానం ఈ సినిమాకి నిర్మాతగా వ్యవహరించారు. రత్నం మూవీని శ్రీ సిరి సాయి సినిమాస్ బ్యానర్ మీద తెలుగులో సీహెచ్ సతీష్ కుమార్, కే రాజ్ కుమార్ సంయుక్తంగా రిలీజ్ చేస్తున్నారు. రత్నం సినిమా తెలుగు, తమిళ్ లో ఏప్రిల్ 26న గ్రాండ్గా రిలీజ్ కానుంది.
ఇప్పటి వరకు రిలీజ్ చేసిన పాటలు, టీజర్, ట్రైలర్ అన్నీ కూడా అందరినీ ఆకట్టుకున్నాయి. రీసెంట్గా రిలీజ్ చేసిన ఎటువైపో ఎటువైపో.. అనే పాట శ్రోతలను మెప్పించింది. దేవీ శ్రీ ప్రసాద్ విశాల్ కాంబోలో రత్నం మొదటి సినిమా కావడంతో మ్యూజిక్ లవర్స్ దృూష్టి రత్నం మీద పడంది. ఇప్పటికే దేవీ శ్రీ ప్రసాద్ అందించిన పాటలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఇక ఇప్పుడు ఈ మూవీ సెన్సార్ కార్యక్రమాలు పూర్తయ్యాయి. సినిమా రేపే (ఏప్రిల్ 26) విడుదల కానుంది. ఈ మేరకు సెన్సార్ సభ్యులు సినిమాను వీక్షించి యూ/ఏ సర్టిఫికెట్ను అందించారు. ఈ మూవీలో యాక్షన్తో పాటు చక్కని సందేశం ఉందని, కుటుంబ సమేతంగా చూడదగ్గ చిత్రమని కొనియాడారు. ఈ చిత్రం ఏప్రిల్ 26న తెలుగు, తమిళ భాషల్లో గ్రాండ్గా విడుదల కానుంది.

## కుబేర కీలక లెన్తీ షెడ్యూల్ ముంబైలో ప్రారంభం

గత నెలలో ఫస్టుక్ విడుదలైన తర్వాత 'కుబేర'పై ఎక్సయిట్మెంట్ రెట్టింపైంది. నేషనల్ అవార్డ్ విన్నింగ్ యాక్టర్ ధనుష్ ఫస్ట్ లుక్లో ఊహించని అవతార్లో కనిపించారు. కింగ్ నాగార్జున అక్కినేని క్లాస్ అవతార్లో కనిపిస్తున్న బ్యాంకాక్ షెడ్యూల్ నుండి స్నీక్ పీక్ మరొక పెద్ద సర్ ప్రైజ్ ఇచ్చింది. వర్కింగ్ స్టిల్స్లో నాగ్ లుక్ రివీల్ కానప్పటికీ, అతనిని స్టైలిష్ లుక్లో చూసి అభిమానులు ఫిదా అయ్యారు. రెండు బ్యాక్ టు బ్యాక్ హిట్లను అందించిన నేషనల్ అవార్డ్ విన్నింగ్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల ప్రతిష్టాత్మకంగా 'కుబేర' చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ధనుష్, నాగార్జునలను లీడ్ పాత్రలకు ఎంపిక చేయడం ఈ చిత్రానికి మొదటి విజయం. అమిగోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్తో కలిసి శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్పి (ఏషియన్ గ్రూప్) బ్యానర్పై శ్రీ నారాయణ్ దాస్ కె నారంగ్ ఆశీస్సులతో సునీల్ నారంగ్, పుస్కుర్ రామ్ మోహన్ రావు నిర్మిస్తున్న ఈ క్రేజీ పాన్ ఇండియా చిత్రంలో ధనుష్ సరసన రష్మిక మందన్న కథానాయిక. సోనాలి నారంగ్ ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. సినిమా చుట్టూ ఉన్న బజ్ని దృష్టిలో ఉంచుకుని, శేఖర్ కమ్ముల అండ్ టీమ్ చాలా జాగ్రత్తతో రూపొందిస్తున్నారు. ఈ సినిమా తాజా షూటింగ్ షెడ్యూల్ ప్రస్తుతం ముంబైలో జరుగుతోంది. మాగ్నమ్ ఓపస్ కోసం ఈ మ్యాసీవ్ షెడ్యూల్ 12 రోజుల పాటు నగరంలోని వివిధ ప్రదేశాలలో షూట్ చేస్తున్నారు. ఇది కీలకమైన, లెన్తీ షెడ్యూల్. ఈ షెడ్యూల్ లో ధనుష్, రష్మిక మందన్న, ఇతరులతో కూడిన కొన్ని ముఖ్యమైన టాకీ పార్ట్స్, కొన్ని యాక్షన్ ఎపిసోడ్స్తో పాటు చిత్రీకరిస్తున్నారు. విజువల్స్ చాలా అద్భుతమైన ఉండబోతున్నాయి. టీమ్ విడుదల చేసిన వర్కింగ్ స్టిల్లో ధనుష్ వాటర్ పైప్లైన్ పైన నిలబడి ఉన్నట్లు ప్రజెంట్ చేస్తోంది. ఈ



ఏడాది వస్తున్న పాన్ ఇండియా చిత్రాలలో హై బడ్జెట్తో రూపొందిన సినిమాల్లో కుబేర ఒకటి.

## స్ట్రీమింగ్కి రెడీగా ఫ్యామిలీ స్టార్

విజయ్ దేవరకొండ హీరోగా నటించిన ఫ్యామిలీ ఎంటర్ టైనర్ ఫ్యామిలీ స్టార్ డిజిటల్ ప్రీమియర్ కు రెడీ అయ్యింది. రేపటి నుంచి ఈ సినిమా అమోజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ అవుతోంది. ఈ అర్థరాత్రి నుంచే ఈ సినిమా తెలుగు, తమిళ భాషల్లో అందుబాటులోకి రానుంది. ఈ నెల 5వ తేదీన రిలీజైన ఫ్యామిలీ స్టార్ సినిమా క్లీన్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్గా సకుటుంబ ప్రేక్షకుల్ని ఆకట్టుకుంది. విజయ్దేవరకొండ, మృణాల్ పర్ ఫార్మెన్స్ కు మంచి పేరు వచ్చింది. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ ప్రొడక్షన్ వ్యాల్యూస్, పరశురామ్ పెట్ల చూపించిన ఫ్యామిలీ ఎమోషన్స్ ఈ సినిమాకు ఆకర్షణగా నిలిచాయి. ఫ్యామిలీ స్టార్ సినిమాను ఓటీటీలో చూసేందుకు ఫ్యామిలీ ఆడియెన్స్ వెయిట్ చేస్తున్నారు. ఫ్యామిలీ స్టార్ సినిమాను ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ లో స్టార్ ప్రొడ్యూసర్స్ దిల్ రాజు, శిరీష్ నిర్మించారు. హోల్ సమ్ ఎంటర్ టైనర్గా సక్సెస్ ఫుల్ డైరెక్టర్ పరశురామ్ పెట్ల రూపొందించారు. ఫ్యామిలీ స్టార్ చిత్రానికి క్రియేటివ్ ప్రొడ్యూసర్గా వాసు వర్మ వ్యవహరించారు.




## ఏం చేస్తున్నావ్
### పర్ఫెక్ట్ సమ్మర్ ఎంటర్టైనర్

ఈ మధ్య ఓటిటిలో రిలీజ్ అయిన సినిమాలలో గనుక కంటెంట్ ఉంటె ప్రేక్షకుల నుండి చాలా మంచి ఆదరణ పొందుతున్నాయి. కాని అలాంటి కంటెంట్ ఉన్న సినిమాలే చాలా అరుదుగా వస్తున్నాయి. అలాంటి అరుదైన సినిమాలలో ఏం చేస్తున్నావ్ ఒకటి. చాలా సైలెంట్ గా ఈటివి విన్ లో రిలీజ్ అయిన ఈ సినిమా ప్రేక్షకుల నుండి విశేష ఆదరణ పొందింది. ఇటీవలే స్టార్ట్ చేసినా కూడా మంచి మంచి హిట్స్ ను వారి ఖాతాలో వేసుకుంది ఈటివి విన్. ఇంతక ముందు 90, వలరి, తులసి వనం లాంటి బ్యాక్ టు బ్యాక్ బ్లాక్ బస్టర్స్ అందుకున్న ఈటీవి విన్ ఇప్పుడు ఈ ఏం చేస్తున్నావ్ తో మరో హిట్ అందుకుంది.



నవీన్ కురువ, కిరణ్ కురువ నిర్మాతలుగా ఏం చేస్తున్నావ్ ఎన్ వి ఆర్ ప్రొడక్షన్స్, సిద్స్ క్రియేటివ్ బ్యానర్ పై నిర్మించారు. ఈ సినిమాకి రచన దర్శకత్వం భారత్ మిత్ర అందించారు. ఎన్నో సక్సెస్ఫుల్ లవ్ స్టోరీస్ కి మ్యూజిక్ అందించిన గోపి సుందర్ ఈ చిత్రానికి మ్యూజిక్ ఇచ్చారు. ఈ ఏం చేస్తున్నావ్ సినిమాకు ప్రేక్షకుల నుండి విశేష ఆధరణ వచ్చింది. హీరో రాజ్ పెర్ఫార్మన్స్ కి మంచి ప్రసంశలు వచ్చాయి. యూత్ కి నచ్చే ఎన్నో ఎలెమెంట్స్ ఈ సినిమాలో ఉన్నాయి. కొన్ని డైలాగ్స్ ని చాలా మంది స్టూడెంట్స్ అండ్ చదువు పూర్తి చేసుకుని ఉద్యోగం కోసం చూస్తున్న యూత్ అందరూ రిలేట్ అయ్యేలా, కామెడీ కూడా బాగా వర్క్ అవుట్ చేస్తూ తీసారు. డైరెక్టర్ భారత్ మిత్ర మాట్లాడుతూ: మా ప్రొడ్యూసర్ నవీన్ వల్లనే ఈ సినిమా చేశాను, తను ఒక చిన్న ఊరులో బట్టలు కొట్టు పెట్టుకుని ఏడు సంవత్సరాలు దాచుకున్న డబ్బులతో ఈ సినిమా చేశారు. తరవాత బడ్జెట్ పెరిగింది, అప్పుడు హేమంత్ టీంలోకి వచ్చారు.అందరికి చాలా బాగా రీచ్ అయింది సినిమా, మీమర్స్ ద్వారా సినిమా ప్రేక్షకులలోకి వెళ్ళింది.

## సహ్యా మైథలాజికల్ ఫస్ట్ లుక్

సుధా క్రియేషన్స్ బ్యానర్ పై మౌనిక రెడ్డి ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న చిత్రం సహ్యా. జుకంటి, భాస్కర్ రెడ్డిగారి నిర్మాతలుగా వ్యవహరిస్తున్న ఈ సినిమాతో యాస రాకేష్ రెడ్డి దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈ సినిమా ఫస్ట్ లుక్ ను హీరో అర్జున్ విడుదల చేశారు. ఈ సందర్భంగా అర్జున్ మాట్లాడుతూ... కొత్త కాన్సెప్ట్ తో రాబోతున్న సహ్యా సినిమా పోస్టర్, టైటిల్ అద్భుతంగా ఉన్నాయి, మంచి కాన్సెప్ట్ తో వస్తోన్న ఫీమేల్ లీడ్ సినిమాలు బాగా సక్సెస్ అవుతు న్నాయి, అదే విధంగా ఈ సహ్యా సినిమా విజయం సాధించాలని కోరుకుంటున్న అన్నారు. సహ్యా సినిమా టీజర్, ట్రైలర్ ను త్వరలో విడుదల చేయబోతున్నట్లు చిత్ర దర్శకుడు యాస రాకేష్ రెడ్డి తెలిపారు. ఈ సినిమాలో మెయిన్ లీడ్ లో నటించిన మౌనిక రెడ్డి భీమ్లా నాయక్ సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకుంది, అలాగే బలగం, రాజాకర్ సినిమాల్లో మంచి ప్రాముఖ్యత ఉన్న పాత్రల్లో నటించిన సంజయ్ కృష్ణ సహ్యా సినిమాలో మరొక లీడ్ గా నటించారు. రవీందర్ రెడ్డి, సుమన్, భాను, నీలేష్, ప్రశాంత్ తదితరులు ఈ మూవీలో ముఖ్య పాత్రలలో నటిస్తున్నారు.



## గోపీచంద్ యాక్షన్ ఎంటర్ టైనర్ భీమా

గోపీచంద్ హీరోగా నటించిన యాక్షన్ ఎంటర్ టైనర్ భీమా డిస్నీ ప్లస్ హాట్ స్టార్ లో స్ట్రీమింగ్ అవుతోంది. ఈ సందర్భంగా హీరో గోపీచంద్ రిలీజ్ చేసిన వీడియోలో ప్రేక్షకుల్ని భీమా చూడాల్సిందిగా కోరారు. 'మ్యాజిక్ ఆఫ్ భీమా మీ స్క్రీన్స్ మీదకు వచ్చేసింది. డిస్నీ ప్లస్ హాట్ స్టార్ లో ఎక్స్ క్లూజివ్ గా స్ట్రీమింగ్ అవుతోంది. మీరంతా తప్పక చూడండి' అని గోపీచంద్ అన్నారు. మాస్ యాక్షన్ సినిమాలను ఇష్టపడేవారు భీమా సినిమాను డిస్నీ ప్లస్ హాట్ స్టార్ లో ఎక్కువగా చూస్తున్నారు. ఈ సినిమాను శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్ లో నిర్మాత కెకె రాధా మోహన్ నిర్మించారు. దర్శకుడు ఎ హర్ష రూపొందించారు. భీమా చిత్రంలో ప్రియ భవానీ శంకర్, మాళవిక శర్మ హీరోయిన్స్ గా నటించారు. పవర్ ఫుల్ పోలీస్ కథతో తెరకెక్కిన ఈ సినిమా గత నెల 8వ తేదీన థియేటర్స్ లోకి వచ్చింది. మాస్ ఎంటర్ టైనర్గా ప్రేక్షకుల్ని ఆకట్టుకుంది. ముఖ్యంగా బి, సి సెంటర్స్ ఆడియెన్స్ భీమా సినిమాను బాగా రిసీవ్ చేసుకున్నారు. ఇప్పుడు డిస్నీ ప్లస్ హాట్ స్టార్ లోనూ ఈ సినిమాకు మంచి రెస్పాన్స్ వస్తోంది.



## ది ఢిల్లీ ఫైల్స్ వచ్చే ఏడాది విడుదల

విజయవంతమైన చిత్రం 'ది కాశ్మీర్ ఫైల్స్' తో బాలీవుడ్లోకి ప్రవేశించిన టాలీవుడ్ ప్రముఖ ప్రొడక్షన్ హౌస్ అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్, దర్శకుడు వివేక్ రంజన్ అగ్నిహోత్రితో కలిసి మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్ 'ది ఢిల్లీ ఫైల్స్' కోసం జతకట్టనుంది. తాజాగా దర్శకుడు, నిర్మాత ఒక అప్డేట్తో ముందుకు వచ్చారు. ది ఢిల్లీ ఫైల్స్ ఈ సంవత్సరం సెట్స్పైకి వెళ్తుందని, వచ్చే ఏడాది విడుదలౌతుందని వివేక్ అగ్నిహోత్రి ధృూవీకరించారు. షెడ్యూల్ ప్రకారం ద ఢిల్లీ ఫైల్స్ ఈ సంవత్సరం ప్రారంభమౌతుంది. వచ్చే ఏడాది విడుదల. బిగ్ స్టార్లు లేరు. బిగ్ కంటెంట్ మాత్రమే అని వివేక్ అగ్నిహోత్రి పేర్కొన్నారు. దర్శకుడి స్టేట్మెంట్ పై అభిషేక్ అగర్వాల్ కూడా చిత్రం టైటిల్ను ట్యాగ్ చేయడం ద్వారా కన్ఫర్మ్ చేశారు. తేజ్ నారాయణ్ అగర్వాల్ సమర్పణలో అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్, ఐ యామ్ బుద్ధ ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఈ చిత్రానికి అభిషేక్ అగర్వాల్, అర్చన అగర్వాల్, వివేక్ రంజన్ అగ్నిహోత్రి పల్లవి జోషి నిర్మాతలు.





రుహాని శర్మ

## కామెడీ, డ్రామా, ఫ్యామిలీ ఎమోషన్స్.. అన్నీ ఎలిమెంట్స్ ఆ ఒక్కటీ అడక్కు

కామెడీ కింగ్ అల్లరి నరేష్ ఔట్ అండ్ ఔట్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ 'ఆ ఒక్కటీ అడక్కు' తో రాబోతున్నారు. మల్లి అంకం దర్శకుడిగా పరిచయమవుతున్న ఈ చిత్రాన్ని చిలక ప్రొడక్షన్స్ బ్యానర్పై రాజీవ్ చిలక నిర్మిస్తున్నారు. ఫరియా అబ్దుల్లా హీరోయిన్ గా నటిస్తున్నారు. అల్లరి నరేష్ చాలా కాలం తర్వాత చేస్తున్న కామెడీ ఎంటర్ టైనర్ కావడంతో ఈ సినిమాపై ప్రత్యేక ఆసక్తి నెలకొంది. ఈ సినిమా టీజర్, ట్రైలర్ హ్యాజ్ బజ్ క్రియేట్ చేశాయి. మే 3న ఈ సినిమా గ్రాండ్గా విడుదల కానున్న నేపథ్యంలో నిర్మాత రాజీవ్ చిలక విలేక రులు సమావేశంలో చిత్ర విశేషాలని పంచుకున్నారు. సినిమాలు నిర్మించాలనే దీర్ఘకాలిక ప్రణాళికతో పరిశ్రమలోకి వచ్చాను. మంచి కథ కోసం చూస్తున్న వుడు దర్శకుడు మల్లి ఈ కథ చెప్పారు. పెళ్లి అనేది అందరూ రిలేట్ చేసుకునే అంశం. ఈ కథలో కామెడీ, ఎంటర్ టైన్మెంట్, ఎమోషన్స్, ఫ్యామిలీ ఇలా అన్ని ఎలిమెంట్స్ వున్నాయి. ఈ జోనర్ సినిమా మా మొదటి సినిమాగా సెట్ అవుతుందని భావించాం. యానిమేషన్ రంగం చాలా కష్టంతో కూడుకున్నది. ముందు కంపెనీని సుస్థిరం చేసే దిశగా పని చేశాం. మా దగ్గర దాదావు ఎనిమిది వందల మంది ఉద్యోగులు పని చేస్తారు. వారందరికీ జీతాలు ఇవ్వడం మామూలు విషయం కాదు. అయితే సినిమాలు చేయాలని ఎప్పటినుంచో వుంది. దాదావు ఆరు యానిమేషన్ చిత్రాలు చేశాం. కంపెనీ స్థిరపడిన తర్వాత సినిమాల్లోకి రావాలని భావించాం. ఈ క్రమంలో కొంత సమయం పట్టింది. ఇకపై వరుసగా సినిమాలని నిర్మిస్తాం. నా పూర్తి పేరు రాజీవ్ చిలకలపూడి. 2018లో పేరుని రాజీవ్ చిలక అని కుదించాను. ఆ పేరు బాగా కలిసొచ్చింది. ఛోటా భీమ్ పెద్ద హిట్ అయ్యింది. బ్యానర్ కి ఏం పేరు పెట్టాలనే ప్రశ్న వచ్చినప్పుడు చాలా పేర్లు సూచనలుగా వచ్చాయి. అయితే చిలక పేరు పాజిటివ్గా వుందని అదే పేరుతో చిలక ప్రొడ క్షన్స్ని ప్రారంభించడం జరిగింది. ఫస్ట్ అల్లరి నరేష్ గారినే అనుకు న్నాం. ఈ కథ విన్నాక మొదట మైండ్ లోకి వచ్చిన రాజేంద్రప్రసాద్ గారు. యంగ్గా వుంటే ఆయన పర్ఫెక్ట్. ఇప్పుడైతే ఈ కథ నరేష్ గారికే యాప్ట్. నరేష్ గారికి ఈ కథ చాలా నచ్చింది. మేము కథ చెప్పినవుడు ఆయన రెండు సినిమాలతో బిజీగా వున్నారు. ఆయన కోసం వెయిట్ చేసి తీశాం. ఇది అందరూ రిలేట్ అయ్యే సబ్జెక్ట్. రిలేట్ చేసుకునే ప్రాబ్లం. పెళ్లి అనేది నేటి రోజుల్లో తన ఒక్కడికే సమస్య, తనకే పెళ్లి కావడం లేదనే ధోరణితో చాలా మంది మానసికంగా క్రుంగుబాటుకి గురౌతున్నారు. ఈ రోజుల్లో సెటిల్ అవ్వడం కంటే పెళ్లి అవ్వడం పెద్ద టాస్క్ గా మారింది. ఒకప్పుడు బంధవులు, చుట్టాలు చుట్టుపక్కల ఉంటూ వాళ్ళే పెళ్లి సంబధాలు చూసే వారు. కానీ ఇప్పుడు రోజులు మారిపోయాయి. ఒకొక్కరూ ఒకొక్క రాష్ట్రంలో, దేశంలో వుంటు న్నారు. పెళ్లి కోసం వెబ్ సైట్స్ పై ఆధారపడుతున్నారు. మ్యాట్రీమోనీ సైట్స్ ద్వారానే లక్షల్లో పెళ్ళిళ్ళు జరుగుతున్నాయి. పైగా ఇందులో ఒకరిగురించి ఒకరికి తెలీయదు కూడా. జీవితానికి సంబధించిన పెద్ద నిర్ణయాన్ని ఇలా తీసుకుంటున్న పరిస్థితి వుంది. ఇది నేడు యువత ఎదుర్కొంటున్న సమస్య. అందరూ కనెక్ట్ అయ్యే సబ్జెక్ట్. ఈ కథ చాలా వినోదాత్మకంగా చెప్పాం. కామెడీ, డ్రామా, హ్యూమర్ , సాంగ్స్ ఇలా అన్నీ ఎలిమెంట్స్ అద్భుతంగా వచ్చాయి. మంచి ఫ్యామిలీ సినిమాలు తీయాలని వుంది. అలాగే ఫాంటసీ, హిస్టారికల్, కామెడీ జోనర్స్ చేయాలని వుంది.






PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044